ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారం, ఆగస్టు 21, 2009

తొమ్మిదవ సమావేశము, సంపుటము VI నంబరు 2

విరోధినామ సంవత్సర బాద్రపద శు.1

**FRIDAY, THE 21ST AUGUST, 2009**

**NINTH SESSION, VOLUME VI, NO.2**

**30 SRAVAN, 1931 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ వి. భూపాల్‌రెడ్డి<br>శ్రీ వాసిరెడ్డి వరద రామారావు<br>డా. రాయపాటి శ్రీనివాస్<br>డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **సంయుక్త కార్యదర్శులు** | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **మార్షల్** | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
**శుక్రవారం, ఆగస్టు 21, 2009**

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము ః
   విషయము : వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు ః

3. ప్రకటన ః
   విషయము : నేరుగా అనుబంధ ప్రశ్నలు చేపట్టడం గురించి.

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు (కొనసాగింపు) ః

5. సభాకార్యక్రమము ః
   విషయము: స్టాడింగ్ కమిటీ ఏర్పాటు గురించి.

6. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు (కొనసాగింపు) ః

7. స్వల్పవ్యవధి ప్రశ్నలు ః

8. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు ః

9. ప్రత్యేక ప్రస్తావన ః

10. లఘుచర్చ ః
    విషయం : రాష్ట్రంలోని కరువు పరిస్థితిపై చర్చ (కొనసాగింపు).

*****

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

**2009, ఆగస్టు21వ తేది, శుక్రవారము**

**తొమ్మిదవ సమావేశపు పద్నాల్గవరోజు**

**(సభ ఉదయం గం.10.00 లకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌరవ ఛైర్మన్ ఉన్నారు.)**

### సభాకార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

(సభ సమావేశం కాగానే ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాలలో లేచి నిలుచుని తమ తమ ఎడ్జర్నమెంట్ మోషన్లను చర్చకు చేపట్టవలసిందిగా కోరారు)

MR. CHAIRMAN: Today, I have received two adjournment motions, which I have disallowed.

(INTERRUPTIONS)

The adjournment motion given notice of by Sri Dadi Veerabhadra Rao Garu and others regarding usage of unparliamentary words in connection with the debate on drought in the House has been disallowed.

The adjournment motion given notice of by Sri Puvvada Nageshwara Rao Garu and others regarding the proposed change of Kolleru Lake from $5^{th}$ contour to $3^{rd}$ contour by the Government has also been disallowed.

(Interruptions from Sri Puvvada Nageshwara Rao)

I will post your matter relating to Kolleru as short notice question. Now, please take your seat.

**(తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం)**

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : సర్, నిన్న జరిగిన సంఘటన ...

MR. CHAIRMAN: Kindly don't go into the yesterday's incident. The Ruling given by me on yesterday is final and binding on the entire House. You cannot revive it also. If you want to say anything further, you can say it outside the House but not in the House.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, నేను ఛైర్మన్ గారి రూలింగ్‌ను క్వశ్చన్ చేయడం లేదు. We will honour your Ruling.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

సర్, నాకు మైకు ఇవ్వండి.

MR. CHAIRMAN: I am not giving mike to anybody.

(తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, మీ రూలింగ్‌ను మేము ఆనర్ చేస్తున్నాము.

MR. CHAIRMAN: Today, the Leader of the House is present here. We can have discussion during the tea break. There is no problem. Please don't go into the issue at all. I request all Members of the House to kindly save the time.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, సభ్యులకు రక్షణ లేని పరిస్థితులు వుంటే చాలా కష్టం . మేము ఏమైనా మాట్లాడితే (*) అనిపించుకోడానికి ఇక్కడకు రాలేదు.

మిస్టర్ చైర్మన్ : మీరే కాదు, ఎవరూ రాలేదు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి తిరిగి అంతరాయం)

శ్రీ జి. తిప్పేస్వామి (అసెంబ్లి) : సర్, సుప్రీం కోర్టు జడ్జిమెంట్ కూడా వుంది. కోర్టు తీర్పును వారు ధిక్కరించి మాట్లాడారు.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, సోనియా గాంధీ గారిని గురించి ఎవరూ వ్యతిరేకంగా మాట్లాడడం జరగలేదు. పైగా ఆమెను పొగడడం జరిగింది.

ఉ. 10.10

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: వీరభద్రరావుగారూ ఈ ఇష్యూ గురించి మీకు బాగా తెలుసు. ఎంతవరకూ సమంజసమో, ఎంతవరకూ సమంజసం కాదో – people have told me and the Members have also told me on this matter in my chambers. But I do not want to disclose it on the Floor of the House. Kindly bear with me. Why are you dragging the matter, which is not desired by anyone here?

(గౌరవ తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి మైక్ కావాలని అడగసాగారు)

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, మాకు రక్షణలేని పరిస్థితి ఉంది. సభ్యులు నా మీదకు వచ్చారు. తమరు చూశారు.

(అంతరాయం)

మీదకు వచ్చారు. ఇక ప్రజాస్వామ్యం ఏమి ఉంది?

---

(*) Expunged as ordered by the Chair.

MR. CHAIRMAN: I am not giving mike to any one. మీరు ఏమైనా ఉంటే, ఆఫ్టర్ మై ......

(శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ మా సబ్మిషన్ వినండిఅని అనసాగారు)

నాకు తెలుసుకదా. Nothing will go on record. I had already given my Ruling on this matter and I will not allow any discussion on this subject. I am prepared to sit with the Leader of the House and the Leader of Opposition during the tea break.

(INTERRUPTIONS FROM SRI Y.V.B. RAJENDRA PRASAD)

I will not give mike to you also.

(శ్రీ ఎస్. ఇంద్రసేన్‌రెడ్డిః రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని అన్నారు. దాని మీద చర్య తీసుకోండి) ...

(అంతరాయం)

MR. CHAIRMAN: Please take your seat. I am not allowing anybody to speak on this subject. I am telling Press and Media also that nothing will go on record.

(అంతరాయం)

Please take your seats. సభా సమయం ఎలా ఉపయోగించుకోవాలో, ఎలా పాడు చేసుకోవాలో అది కూడా మనకు తెలుసు.

శ్రీ కె. రోశయ్య (ఆర్థికశాఖమంత్రి) ః నిన్న నేను లేనప్పటికీ కూడా మిత్రులు ప్రస్తావన చేసింది విన్నాను. ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పు అనేదానికి పోదలచుకోలేదు. తమరు రూలింగ్ ఇచ్చారు. మ్యాటర్ అయిపోయింది. పెద్దలు దాడి వీరభద్రరావుగారు రూలింగ్‌ని గౌరవిస్తూ, వారికి ఉన్న భావన, బాధ వ్యక్తం చేయడానికి ప్రయత్నం చేశారు. లెజిస్లేచర్ కౌన్సిల్ ఏర్పడిన నాటి నుండి ప్రజలలో ఒక భావన ఉంది. ఈ సభలో ప్రజాసమస్యలు చర్చించబడతాయి. వ్యక్తిగత వాదోపవాదాలు కాకుండా ఉందనే మంచి పేరు ఉంది. నా ప్రార్థన అందరికి వారికి కాదు, సభలో ఉన్న ప్రతి ఒక్కరికి ఆ గౌరవాన్ని కాపాడుకుందాము. జరిగిందే, జరిగింది, దానిలో తప్పొప్పులకు వెళితే దానికి అంతం లేదు. ఛైర్మన్‌గారు ఇచ్చింది, “Therefore, I am expunging the allegations and counter allegations made by the Members from both the sides from the records.“ దీని తరువాత నా మనవి ఏమంటే, let us put an end to it. మళ్లీ మనం ఛైర్మన్‌గారి రూలింగ్‌ని ఇగ్నోర్ చేసి చర్చల్లోకి వెళితే వారికి ఉండే బాధ నేను అర్థం చేసుకోగలను. అలాగే ఇవతల ఎందుకు మాట్లాడారనేది దానికి ఎక్స్‌ప్లనేషన్ అదీ, ఇదీ కాదు. ఎక్కడ ప్రారంభం అయింది, ఎండ్ అయిందనేది కాదు. నా దృష్టిలో ఛైర్మన్ రూలింగ్‌తో పూర్తయింది తప్ప, ఒక మెంబర్ నా మాటతో క్లోజ్ అయిందని నా మాటతో క్లోజ్ అయిందని అనుకోవడానికి వీలు లేదు. Let us all respect the Ruling of the Chairman and let us protect the dignity of this House. This is my very humble and sincere appeal to every Member of this House. ఏదైనా వారు అన్నట్లుగా ‘టీ విరామం’ సమ యంలో ఒకరిద్దరు పెద్దలను కూర్చొబెట్టుకొని జరిగిన దాని క్రింద జరగబోయే రోజులలో మన స్థాయికి తగ్గ

కుండా ఎలా అనేది మాట్లాడుకోవడం తప్పు లేదు. ఛైర్మన్ రూలింగ్‌కి లోబడి మాట్లాడుకోవాలి. ఈ విష యంలో ఇంతటితో దయచేసి ఫుల్‌స్టాప్ పెట్టి ఇక ఎజెండాను ప్రారంభిద్దాము.

MR. CHAIRMAN: Now, I will take up the question hour.

(శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ మైక్ ఇవ్వండని మాట్లాడసాగారు )

I am not allowing any discussion on the subject. మీరు కూర్చోండి. వీరభద్రరావుగారు, వారు మనం మాట్లాడదామన్నారు కదా, you have got faith in the Leader of the House and I have got faith in him. Let us abide by what he said.

( అంతరాయం )

(Addressing Sri Y.V.B. Rajendra Prasad) మీ లీడర్ నిలబడితే నువ్వు నిలబడతావు? Please take your seat first. You have created this problem.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, తమ రూలింగ్‌కి బద్ధులై ఉన్నాము. ముందుగానే చెప్పాము. సదరు సభ్యుల తాలుకు మాటలు మైక్ లేదు కాబట్టి రికార్డ్స్‌లో రాలేదు. అది మేము మెన్షన్ చేయడం జరిగింది. ఆయన పేరును తమ రూలింగ్‌లో మెన్షన్ చేయడం జరగలేదు. దానికి మేము ఏమీ కాదని అనడం లేదు. మా సబ్మిషన్ ఏమంటే, సంప్రదాయాలు కూడా ఉన్నాయి. రెండిటిని ఎక్స్‌పంజ్ చేసిన తరువాత సభ్యుల చేత క్షమాపణ చెప్పించే ఆనవాయితీ ఉంది. అక్కడ అనరాని మాటలు అన్నప్పుడు, ఏదైనా డిబేట్ అవుతున్న ప్పుడు, వారి నాయకులనో, మా నాయకులనో ఎవరో అంటారు. దాని మీద కౌంటర్ జరుగుతుంది, ఎప్పుడూ జరుగుతున్నదే. అంత మాత్రాన (*) అనే పరిస్థితి రాకూడదు.

MR. CHAIRMAN: I am not allowing. You are repeating what was expunged from the records. అనరానటువంటి మాట.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు: అనరాని మాటలు సభ్యులను కించపరచే మాటలను సభ్యులను రెచ్చగొట్టి హెచ్చరించే మాటలు అనడం జరిగింది. ఛైర్మన్‌గారిని కూడా ఖాతరు చేయకుండా నేరుగా, డైరెక్ట్‌గా సభ్యుల మీద కలబడి నేను వద్దని చెబుతున్నా, నా సీటు వరకూ వచ్చారంటే....

(అంతరాయం)

అందరికి తమరంటే గౌరవం ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : కొంచెం ఓపిక ఉంటే ఇక్కడే సెటిల్ అయ్యేది. ఎవరికీ ఓపిక లేదు.

(*) Expunged as ordered by the Chair.

శ్రీ దాడి వీరభద్రరావుః అదే సార్, మీదకు వచ్చే పరిస్థితి ఎన్నడూ రాలేదు. నా మీద వరకూ వచ్చే పరిస్థితి ఏనాడూ రాలేదు. నిన్న అంతవరకూ రావడం జరిగింది. ఒక గౌరవసభ్యులు ప్రక్కన ఉన్న వారు అడ్డు కున్నారు కాబట్టి వారు నా మీదకు రావడం జరగలేదు. భవిష్యత్తులో ఇటువంటిది జరగ దనేది ఏమిటి? వారూ, మేము అనవచ్చు. రాజకీయ విషయాలు అవసరం లేదు. వ్యక్తిగత దూషణలు చేయడం, ఈ విధంగా సభ్యులను అవమానపరచే దూషణలు చేయడం మంచి సాంప్రదాయం కాదు. ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తే రిపీట్ అవుతుంది. మా దగ్గర కావచ్చు, వారి దగ్గర కావచ్చు, మరొకరు కావచ్చు. ఏమన్నాసరే, మరేం ఫరవాలేదు, కాకపోతే రికార్డ్సులోంచి తొలగిస్తారు, అంతకన్నా ఏమీ చేయరు, మనం అపాలజీ చెప్పవల సిన అవసరం లేదనే భావం వస్తే, ధైర్యం వస్తే మళ్లీ రిపీట్ అయ్యే అవకాశం వస్తుంది. తమరి ద్వారా రిక్వెస్ట్ చే సేదేమంటే, గౌరవసభ్యులు జరిగిన దానికి పాశ్చాత్తాపాన్ని వెలిబుచ్చి భవిష్యత్తులో ఇటువంటిది జరగకుండా ఉండడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎటువంటి చర్యలు తీసుకుంటారో చెప్పండి.

శ్రీ కె. రోశయ్యః మళ్లీ వెనుకకు వద్దు. మమూలుగా ఒక రికార్డ్ కానటువంటిది, టెక్నికల్‌గా చూస్తే, నేను ఆ టెక్నికాలిటీస్‌లోకి వెళ్లడం లేదు. తమరు విన్నారు. నలుగురు పెద్దలు విన్నారు. ఆ రకమైన సంభా షణ, రిపీట్ కారాదు. రాకూడదనే కోరుకుంటున్నాను. ఒక పాయింట్, మనం ఏదైనా ఈ సభలో డిస్‌కస్ చేస్తున్నా రిలవెంట్‌గా ఉన్న సందర్భంలో మాట్లాడవచ్చు. మాట్లాడేటప్పుడు కూడా డిఫరెంట్ వేస్ ఉన్నాయి. అలా మాట్లాడే సందర్భంలో కొంచెం ఎదుటివారికి ఆమె నాయకత్వం బలపరచే వారికి కష్టం కలిగితే ఇటువంటి ప్రొవకేషన్స్ వస్తున్నాయి. నేను ఏమనుకున్నానంటే, జరిగింది జరిగింది, దానికి నేను సర్టిఫికేట్ ఇచ్చి బాగుంది, సంతోషమని వారికి, వీరికి ఎవరికి ఇవ్వడం లేదు. అందరం రెస్ట్రిక్ట్‌గా ఉందాము. సభ హుందాను కాపాడ దాము. కౌన్సిల్ ప్రతిష్టని దిగజార్చకుండా మనందరం ప్రయత్నం చేద్దాము. ప్రతిఒక్కరూ కూడా నేను మీరు అందరము కూడా – let us maintain restraint. దీనినివదలిపెట్టి let us go to the agenda. మళ్లీ మొద టకి వస్తుంది. ఎక్కడన్నారు, ఎందుకన్నారనే చర్చ పొడిగించి, సమయం వృధా చేసి మన గౌరవాన్ని తగ్గించుకో వద్దు. ఇప్పుడయినా సబ్జక్ట్‌లోకి వెళితే బాగా ఉంటుంది.

మిస్టర్ ఛైర్మన్ః భవిష్యత్తు లో ఇలాంటివి జరగకుండా తగినటువంటి జాగ్రత్తలు తీసుకొనబడును.

ఉ. 10.20

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, భవిష్యత్‌లో ఇవి జరగవని గ్యారంటీ ఏమిటని గౌరవ సభ్యులు అడిగిన దానికి, లోయర్ హౌస్‌లో స్పీకర్ గారు రూలింగ్ ఇస్తే ఆ రూలింగ్‌ను అతిక్రమించిన సందర్భాలను చూస్తున్నాం. చట్టబద్దమైన నిబంధనలు ప్రకారం అటుప్రక్క, ఇటుప్రక్క అనే తేడా లేకుండా నిబంధనలను అత్రిక్రమించిన వారి పట్ల ఏ రకమైన చర్య తీసుకుకోవాలో వాటి ఆధారంగా చైర్మన్ గారు చర్య తీసుకోవడం జరుగుతోంది.

(శ్రీ పువ్వాడ నాగేశ్వర రావుగారి నుండి అంతరాయం)

MR. CHAIRMAN: Puvvada Nageswara Rao Garu kindly bear with me today. తగిన జాగ్రత్తలు తీసుకొనబడును. మీరందరూ కూడా సభా సమయాన్ని సద్వినియోగం చేసుకోండి. ఇలాంటి సంఘటనలు భవిష్యత్‌లో జరగకుండా I shall take special care also. Please bear with me.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, థాంక్యు సార్. మేము కూడా ప్రజల సమస్యల మీద మాట్లాడలనే అభిప్రాయంతో ఉన్నాం.

MR. CHAIRMAN: Veerabhadra Rao Garu, you know the problem better than me.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, వ్యక్తిగతంగా వెళ్లకుండా మెజారిటీ చేసే పరిస్థితులు రాకుండా రక్షణ చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: Kindly understand the issue. Please take your seat.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, చైర్మన్ గారు హామీ ఇచ్చారు కాబట్టి ఈ సమస్యను ఇంతటితో ముగిస్తున్నాను.

MR. CHAIRMAN: Very good. I shall talk to them and I will take more care also.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు పాలడగు వెంకట్రావు గారు సభకు క్షమాపణ చెప్పలేదు కాబట్టి ఇది వారి విజ్ఞతకే వదలివేస్తున్నాం.

MR. CHAIRMAN: Certainly, I will discuss and formulate the guidelines. We will have more interaction with all of you.

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు</u>

<u>రాష్ట్ర వినియోగదారుల సంక్షేమ నిధి</u>

ప్రశ్న నం. 121 (2395)

శ్రీ కె.ఆర్. ఆమోస్ (అసెంబ్లి) :

గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాలశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) 2007-2008 సంవత్సరంలో వినియోగదారుల సంస్థలకు వినియోగదారు సంక్షేమ నిధి నుండి ఏదైనా ఆర్థిక సహాయాన్ని సమకూర్చారా;

ఆ) అయితే వాటి వివరాలు ఏమిటి;

ఇ) ఆ నిధులను ఏ ప్రయోజనం కోసం వినియోగించారు?

ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీ జె. కృష్ణారావు):

అ) అవునండీ.

ఆ) 2007-08 సంవత్సరంలో 21 వినియోగదారుల సంఘాలకు రూ.14,50,000/-ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

ఇ) గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గ్రామీణ ప్రాంతాలలో వినియోగదారుల హక్కుల గురించి వినియోగదారు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి ప్రజలకు తెలియచెప్పడానికి ప్రస్తుతం ఉన్న వినియోగ దారుల స్వచ్ఛంధ సేవాసంస్థలు / ఇనిస్టిట్యూషన్లు / ఏజెన్సీలకు ఆర్థిక సహాయాన్ని అందించడానికి వీలుగా రాష్ట్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసింది.

శ్రీ కె.ఆర్.ఆమోస్ : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ఈ పనుల కొరకు ఒక్కొక్క డిఐసీకి రూ.5 లక్షల చొప్పున రిలీజ్ చేయాలని మొత్తాన్ని పంపిస్తే రూ.2 లక్షలు మాత్రమే విడుదల చేసినట్లు సమాచారం ఉంది. ఈ ఉద్దేశం కోసం కేంద్రప్రభుత్వం నుండి వచ్చిన సొమ్ము ఎంత? ఈ మొత్తాన్ని మనం జిల్లాలకు ఎందుకు రిలీజ్ చేయలేకపోయామో మంత్రి గారిని క్లారిఫై చేయవలసిందిగా కోరుచున్నాను. డిఐసీలు వినియోగదారులను ఎడ్యుకేట్ చేయడమే కాకుండా ఒక ఇనిస్టిట్యూషన్ లాగా పనిచేయడం ద్వారా ఫ్రీ లీగల్-ఎయిడ్ ప్రొవిజన్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందనేది నా అభిప్రాయం. రాష్ట్ర ప్రభుత్వం దీనికి మాచింగ్ గ్రాంట్‌గా ఏమైనా ఇవ్వగలుగుతుందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వ నిధుల మీదనే ఆధారపడి మనకు ఇష్టం వచ్చినట్లు డిస్ట్రిబ్యూట్ చేస్తే ఏ విధంగా వినియోగదారులలో అవగాహన కలుగుతుందో తెలియడం లేదు. మనకు కావలసింది వినియోగదారులకు అవగాహనను కలుగచేయడం, వినియోగదారుల తరపు నుండి కేసులను ఫైల్ చేయడానికి అవకాశం కల్పించడం, అంతే కాని సమావేశాలు పెట్టి వదలివేస్తే వినియోగాదారుల ఇబ్బందులు వాటంతట అవే పరిష్కారం కావు కాబట్టి దీని మీద ఆలోచించి మరల సమీక్ష చేస్తే బాగుంటుందని మంత్రి గారికి మీ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ జె. క్రిష్ణారావు : అధ్యక్షా, ఇంతకు ముందు ఇచ్చిన నిధులకు యుటిలైజేషన్ సర్టిఫికేట్ రానందున మిగిలిన రూ.1లక్ష విడుదల చేయలేదని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అలాగే, కేంద్ర ప్రభుత్వం నుండి రూ.25 లక్షలు వచ్చాయి. మిగతా డబ్బును రాష్ట్రప్రభుత్వం మాచింగ్ గ్రాంట్ కింద సమకూరుస్తోంది. వినియోగదారుల సంక్షేమ నిధికి సంబంధించిన చట్టం వచ్చి చాలా సంవత్సరాలు అయినా గత ప్రభుత్వాలు అమలులోకి తీసుకురాలేదు. వినియోగదారుల సంక్షేమానికి సంబంధించి గత సంవత్సరం రాష్ట్రం మొత్తం మీద 254 అప్లికేషన్లు వస్తే వీటిల్లో 61 అప్లికేషన్లను జిల్లా సంయుక్త కలెక్టర్లు సిఫారసు చేయగా వాటిలో బోర్డు ఆఫ్ ట్రస్టీస్ 40 అప్లికేషన్లను వ్యతిరేకించి 21 అప్లికేషన్లను శాంక్షన్ చేయడం జరిగింది. ప్రాపర్ ఇంప్లిమెంటేషన్ కొరకు 2008-09 వ సంవత్సరానికి వినియోగదారుల సంక్షేమానికి సంబంధించి కూడా మొత్తం 98 అప్లికేషన్లు వస్తే ఇప్పటివరకు జిల్లాల నుండి 31 అప్లికేషన్లు సిఫారసు చేస్తున్నట్లు సమాచారం వచ్చింది. వీటికి డబ్బును రిలీజ్ చేయించే కార్యక్రమాన్ని చేపడుతున్నాం. We are taking every step for creating awareness among the consumers and protecting the rights of the consumers. We are involving even schools and other non-governmental organizations to educate the consumers. And we are taking every step for protecting the rights of the consumers. అలాగే, కన్స్యూమర్ అవేర్ ఫండ్‌కు సంబంధించి కూడా కేంద్ర ప్రభుత్వం నుండి రూ.1.50 కోట్లు వస్తే జిల్లాల వారీగా వాటిని పంచడం జరిగింది. వీటిని ఇంకా బలోపేతం చేయడం కొరకు వినియోగదారులల్లో అవగాహననుపెంచడానికి, వినియోగదారుల హక్కులను కాపాడటానికి స్కూల్సు ద్వారా కాని, ఇతర సోషల్

ఆర్గనైజేషన్స్ ద్వారా కాని పలు కార్యక్రమాలను చేపట్టడానికి ప్రయత్నం చేస్తున్నామని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## నిమ్స్ స్థాయిని పెంచుట

ప్రశ్న నం. 122 (2520)

సర్వశ్రీ డా. కె. నాగేశ్వర్ (మహబుబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు), విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) ఎం.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) ;

గౌరవనీయులైన వైద్య విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) అనేక మంది వైద్యులు నిమ్స్ సేవలను విడిచి వెళుతున్నందున రోగులకు అందించే సేవలపై ప్రతికూల ప్రభావం పడుతున్న విషయం వాస్తవమేనా;

ఆ) కొత్త ఢిల్లీలోని అఖిల భారత వైద్య విజ్ఞా సంస్థతరహాలో నిమ్స్ స్థాయిని పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఇ) స్థాయిని పెంచినట్లయితే అదనంగా ఎన్ని బ్రాంచిలను ప్రారంభించాలని ప్రతిపాదించారు; పడకల సంఖ్య ఏ మేరకు పెరగవచ్చు;

ఈ) స్థాయిని పెంచిన తర్వాత ఎంత మంది వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది అవసరమవుతారు? అవసరాలను తీర్చడానికి తీసుకుంటున్న చర్య లేమిటి?

వైద్య విద్యా శాఖ మంత్రి (శ్రీ పి. సుదర్శన్ రెడ్డి)ః

అ) లేదండీ.
గత సంవత్సరంలో సుమారు 14 మంది వైద్యులు నిమ్స్ సంస్థను విడిచి వెళ్లారు. అదే సమయంలో రోగులకు మెరుగైన సేవలు అందించడం కోసం సుమారు 24 మంది స్పెషలైజ్డ్ డాక్టర్లను రిక్రూటు చేసుకోవడమయింది.

ఆ) అవునండీ. లక్ష్యాలను సాధించడం కోసం సంస్థ స్థాయిని పెంచడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. పంజాగుట్ట నిమ్స్ క్యాంపస్‌లో (i) స్పెషాలిటీ అసుపత్రి (ii) ప్రమాద (ట్రౌమా) అండ్ అత్యవసర అసుపత్రులను త్వరితగతిన అభివృద్ధి పరచడానికి సివిల్ పనులు జరుగుతున్నాయి.

ఇ) నిమ్స్‌లో ప్రస్తుతం ఉన్న బ్రాంచీలు అంటే స్పెషాలిటీలు, సబ్–స్పెషాలిటీలు, మద్దతు శాఖలలో సుమారు 30 బ్రాంచీలను ఆరంభించి 500 పడకల స్థాయికి పెంచాలని ప్రతిపాదించడమయింది. బీబీనగర్‌లో 700 పడకలను పెంపుదల చేసే అవకాశం ఉంది.

ఈ) సుమారు 230 స్పెషలిస్టు డాక్టర్లు, 370 సీనియరు రెసిడెంట్లు, పారామెడికల్, నర్సింగు, మినిస్టీరియల్ వంటి 1900 మద్దతు సిబ్బంది, నైపుణ్యం గల, నైపుణ్యం లేని 1070 మంది వర్కర్లు

కావాల్సి ఉంటుంది. సామాగ్రిని సేకరించడానికి సిబ్బందిని రిక్రూటు చేయడానికి ప్రణాళికను రూపొందించడం కోసం కృషి చేయడం జరుగుతున్నది.

ఉ.10.30

ప్రకటన

నేరుగా అనుబంధ ప్రశ్నలను చేపట్టడం గురించి

MR. CHAIRMAN: The answers are placed on the Table of the House. In order to save the time of the House, we can straightaway take up the supplementaries.

సక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు (కొనసాగింపు)

ప్రశ్న నెం. 122 (2520) (కొనసాగింపు)

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, నిమ్స్‌లో ఈ రోజు ఉన్న పరిస్థితులు చాలా ఆందోళన కలిగిస్తున్నాయి. అక్కడ విపరీతమైన రష్ ఉంటోంది. ఎక్విప్‌మెంట్‌యొక్క క్వాలిటీ ప్రాబ్లెమా, లేక సిబ్బంది నాణ్యత ప్రాబ్లెమా అనేది అర్థం కావడం లేదు. ఇటీవల ఒక పేషెంట్‌కు 2 D echo టెస్ట్ చేస్తే మొదటి రోజు absolutely normal అని వచ్చింది, డాక్టర్ చూసి క్లినికల్‌గా నార్మల్ కాదు, టెస్ట్‌లో తప్పున్నది, మళ్లీ చేయించమంటే మరుసటి రోజు మళ్లీ చేయించారు. ఆ రిపోర్టును చూసి ఆ డాక్టర్ " the problem is mild to moderate" అన్నారు. అంతే అంత వేరియేషన్ 2 D echo టెస్ట్‌లో ఉంటే మందులు ఆ బేసిస్ మీద ఇస్తే ఆ పేషెంట్‌కు ఎంత ప్రమాదమో ఆలోచించాలి. మరో పేషెంట్ ను నేను ప్రత్యక్షంగా చూసిన అనుభవంతో చెబుతున్నాను. సిటి స్కాన్ ఒక పార్టుకు తియ్యమంటే మరోపార్టుకు తీశారు. ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని ఉదాహరణగా చెబుతున్నాను. ఇక్కడే ఉన్న సభ్యులకు వ్యక్తిగతంగా తెలుసు – వారికి ఎక్స్‌రే తీయమంటే మా దగ్గర సరిగా రాదు బయట తీయించుకోమన్నారు. ఇలాంటి పరిస్థితిలలో దీనిని అఖిలభారత స్థాయికి ఎలా తీసుకువెడతారు?

రెండవది వైద్య సిబ్బందికి, పారా మెడికల్ సిబ్బందికి ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ స్థాయిలో వేతనాలు ఇస్తామని ప్రభుత్వం అంగీకరించింది, దీనిని అమలు చేశారా, లేకపోతే ఎప్పటిలోగా చేస్తారు?

మూడవది కాంట్రాక్ట్ ద్వారా చాలామంది చాలీచాలని జీతంతో ఏళ్లతరబడి పనిచేస్తున్నారు. దీనివల్ల సపోర్టు సర్వీసులు trouble అవుతున్నాయి.

చివరిగా రెండు రోజులక్రిందట నేను నిమ్స్‌కి వెడితే వర్షాల కారణంగా విపరీతంగా దుర్వాసన వస్తోంది. ఎక్కడపడితే అక్కడ లీకేజెస్ ఉన్నాయి. ఇంత ప్రతిష్ఠాత్మకంగా ఉన్న హాస్పిటల్ నుండి నిపుణులు

వెళ్లిపోతున్నారు. వారు ఎందుకు వెళ్లిపోతున్నారో కారణాలు ఆలోచించారా, దానికి కారణాలు ఏమిటి, నివారిస్తారా అని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నారు.

శ్రీ బోదకుంటి వెంకటేశ్వర్లు (అసెంబ్లి) : సార్, నేను కూడా కాలు ఫ్రాక్చర్ అయిందని నిమ్స్‌కు వెళ్లాను.

మిస్టర్ ఛైర్మన్ : వెళ్లని వాళ్లు ఎవరో చెప్పండి.

(సభలో నవ్వులు)

శ్రీ బోదకుంటి వెంకటేశ్వర్లు : ఎక్స్‌రే తీయించుకోమని వ్రాశారు. కానీ, ఇక్కడ సరిగ్గా రాదు వేరే చోట తీయించుకోమని అన్నారు. కాబట్టి నిమ్స్‌లో మంచి ఎక్స్‌రే సెంటర్ పెట్టించవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే ఎమర్జెన్సీ విభాగాలైనటువంటి గైనిక్, పీడియాట్రిక్‌కి సంబంధించిన రిఫరల్ శాఖలు నిమ్స్‌లో లేని మాట వాస్తవమేనా? ఇప్పుడు విస్తరిస్తామంటున్నదానిలో వీటిని చేర్చబోతున్నారా లేదా? రెండవది ఫెర్టిలిటీ సెంటరును గైనిక్ విభాగంలో భాగంగా ఒక యూనిట్‌ను ప్రారంభించబోతున్నారా లేదా? All India Institute of Medical Sciences స్థాయిలో దీనిని అభివృద్ధి చేసే ప్రతిపాదన ఉందా అంటే అవునని చెప్పారు చాలా సంతోషం. అయితే అక్కడి వైద్యులతో సమానంగా జీతాలు కావాలని నిమ్స్ వైద్యులు కొద్ది నెలల క్రితం ఆందోళన చేసిన మాట వాస్తవమేనా? ఆ ఆందోళన తరువాత వారికి ఆ జీతాలు చెల్లిస్తున్నారా? దీనిమీద ప్రభుత్వ వైఖరిని తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. మరొకటేమిటంటే – బిపిఎల్ కార్డు హోల్డర్లందరికీ నిమ్స్‌లో ఉచిత వైద్యం అందడంలేదనే ఆరోపణలు వస్తున్నాయి, కొంతమందిని మాత్రమే అడ్మిట్ చేసుకొని మిగతావాళ్లదగ్గర ఫీజులు కట్టించుకుంటున్నారన్నది వాస్తవమేనా? ఈ విషయంలో ప్రభుత్వం తీసుకునే చర్యలేమిటని మంత్రిగారిని అడుగుతున్నాను.

డా. కె. రాజ్యలక్ష్మి (నామినేటెడ్) : అధ్యక్షా, గౌరవ సభ్యులందరు నిమ్స్ రోగులకు సేవ చేసేందుకే ఉన్నట్లుగా మాట్లాడారు. అయితే, ఇది పోస్టుగ్రాడ్యుయేషన్ టీచింగ్ ఇనిస్టిట్యూషన్. దీనిని ఇప్పటికే అల్ ఇండియా స్థాయికి పెంచడం, వైద్యులకు తత్సంబంధమైన జీతాలు ఇవ్వడం జరుగుతోంది. మన హాస్పిటల్స్‌లో వసతుల లేవు అని కొన్ని కోర్సులను రన్ చేస్తున్నారు. ఇవన్నీ ఎక్కువగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లోనే రన్ చేస్తున్నారు. కానీ మనకు ఇంత ఎక్విప్‌మెంట్ ఉండి, కూడా ఉపయోగించుకోలేకపోతున్నాము. ఎమ్‌డి, రేడియాలజీ కొరకు ప్రైవేట్ మెడికల్ కాలేజీకి వెడితే ఒక కోటీ ఇరవై లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. ప్రైవేటు మెడికల్ కాలేజీలో ఎమ్ఎస్ ఆర్థోపెడిక్ సీటుకోసం ఒక కోటి రూపాయలు ఖర్చుఅవుతున్నది. ఇది నిజం. మనకు కావలసిన ఎక్విప్‌మెంట్ ఉన్నప్పుడు వీటిని మనమే రన్ చెయ్యవచ్చు. ఇక్కడనుండి చాలామంది ప్రొఫెసర్లు వెళ్లిపోతున్నారు. ఆల్ ఇండియా మెడికల్ కాలేజీ స్కేల్స్ ఇస్తూ, వాళ్లకు రిటైర్‌మెంట్ ఏజ్ 62 ఏళ్లు చేసినాకూడా వాళ్లు వెళ్లిపోతున్నారంటే దీనికి కారణాలు మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. గవర్నమెంట్ కాలేజీలలో మెడికల్ ఎడ్యుకేషన్‌ను సెపరేట్ చేసినా కూడా క్యాడర్‌ను సెపరేట్ చెయ్యలేదు, రిటైర్‌మెంట్ ఏజ్ 58 పెట్టి వారికి యు.జిసి. స్కేల్స్

ఇచ్చాము. ఇందులో కొంతమందికి మామూలు స్కేల్స్ ఇవ్వడం జరుగుతోంది. అదే ఆదిలాబాదుకు వెడితే లక్ష రూపాయల జీతమిస్తున్నాము. అంటే మన అవసరాల బట్టి మనం ఇస్తున్నాము. కానీ జనరల్‌గా మెడికల్ ఎడ్యుకేషన్‌ను సెపరేట్ చేసినప్పుడు మిగతావారికి కూడా రిటైర్‌మెంట్ వయసును పెంచవలసి ఉంటుంది. నిమ్స్‌కి చాలామంది రోగులు వస్తున్నారు. సర్వీసుకు ఎంతమంది కావాలి, ఎడ్యుకేషన్‌కు ఎంతమంది కావాలనేది ఆలోచించుకోవాలి. మేము 150మందిని తీసుకున్నామన్నారు. కానీ సర్వీసు పెరుగుతున్నప్పుడు ఎక్కువమందిని తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. కాబట్టి దీనిని ఏ రేషియోలో తీసుకున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. పారామెడికల్ కోర్సులు చేస్తున్నవారికి తగ్గట్లుగా సెపరేట్ స్టాఫ్ లేరు. ఇందాక సభ్యులు నాగేశ్వర్ గారు చెప్పినట్లుగా లాబరేటరీలు బాగాలేవని అన్నారు. బేసిక్ స్పెషాలిటీస్‌లో రీసెర్చ్ ప్రాజెక్ట్స్ ఉన్నట్లైతే ఎంతమంది పిహెచ్‌డిలు తయారయ్యేవారో చెప్పమనండి.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు ల్యాబ్ రిపోర్టులు తప్పుగా వచ్చాయని అన్నారు. తప్పనిసరిగా సంబంధిత కార్డియాలజిస్ట్ తో మాట్లాడి అటువంటి తప్పులు ఇకముందు జరుగకుండా చూస్తాము. ఆ విషయమై తరువాత నాగేశ్వర్‌గారికి చెప్పడం జరుగుతుంది.

డా. కె. నాగేశ్వర్ : నేను ఈ విషయాన్ని నిమ్స్‌లో ల్యాబ్ క్వాలిటీ పడిపోతోందని ఉదాహరణగా చెప్పాను తప్ప ఇదేదో నా వ్యక్తిగత సమస్యగా నేనడగలేదు. అలా గనక జరిగితే సభాసమయాన్ని వృథా చెయ్యను డైరెక్ట్‌గా నిమ్స్ డైరెక్టర్‌ను అడుగుతాను.

శ్రీ పి. సుదర్శన్‌రెడ్డి : అధ్యక్షా, వాస్తవానికి, నిమ్స్‌లో కొన్ని రెక్టిఫై చెయ్యవలసినవి ఉన్నాయి. వాటిని తప్పనిసరిగా చేస్తాము. అలాగే కొందరు డాక్టర్లు నిర్లక్ష్యం చేస్తున్నారని చెబుతున్నారు అటువంటి వారిపై తగు చర్యలు తీసుకుంటాము, ఎక్విప్‌మెంట్స్ బాగా పనిచేసేవిధంగా చర్యలు తీసుకుంటాము. స్కేల్స్ గురించి గౌరవ సభ్యులు అడిగారు. సిక్త్స్ పే కమీషన్ అమలు చేస్తున్న కారణంగా వైద్యులకు నిమ్స్‌లో పే రివిజన్ స్కేల్స్‌ను పెంచడం జరిగింది. డాక్టర్ల శాలరీల గురించి ఎక్కడా ప్రాబ్లెమ్ లేదు.

ఉ. 10.40

శ్రీమతి రాజ్యలక్ష్మిగారు అడిన ప్రశ్నకు 65 సంవత్సరాలు పైబడ్డవాళ్ళను తీసుకోవాలన్నారు. తప్పనిసరిగా ప్రొఫెసర్లని వయస్సుకు సంబంధం లేకుండా, వాళ్లు చెప్పే ఓపిక వుంటే, మీరు కనుక ఎవరిపేర్లన్న సజెస్ట్ చేస్తే, మా అవసరాలని బట్టి అటువంటివారిని తప్పనిసరిగా తీసుకుంటాము.

డా. కె. రాజ్యలక్ష్మి :- నేను అడిగింది అది కాదు.

శ్రీ పి.సుదర్శన్ రెడ్డి :- మేము గతంలో కూడా చెప్పడం జరిగింది. నిమ్స్‌లో ఉన్న 30 స్పెషలైజేషన్ కోర్సులను strengthen చేస్తున్నాము. ఇక్కడ బాగా లేదు, అక్కడ బాగా లేదని, సభ్యులంటున్నారు, అటువంటివన్నీ సరి చేయించడానికే ప్రయత్నం చేస్తున్నాము. క్రొత్త కోర్సులు ఏమీ పెట్టే ఆలోచన లేదు. సెంట్రల్ గవర్నమెంట్ ప్రైమినిస్టర్ ఫండ్ నుంచి వచ్చిన నిధులతో నిమ్స్ ఆసుపత్రిలో ఆధునికీకరణ చేస్తూ, 500 బెడ్స్‌కి పెంచడం జరిగింది. సూపర్ స్పెషాలిటీ విభాగంలో 300ల బెడ్లను, ఎమర్జెన్సీ సర్వీస్ విభాగంలో

200 బెడ్లను క్రొత్తగా ప్రారంభించాము, కన్‌స్ట్రక్షన్ జరుగుతోంది, అదికూడా ఒక సంవత్సరం, 10 నెలలో పూర్తి అవుతుంది. స్పెషలైజేషన్‌కి అవకాశం ఉంది, తప్పనిసరిగా అవి కూడా ప్రారంభిస్తాము.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ :- అధ్యక్షా, మంత్రిగారు నేను అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేదు. మిగతావారందరూ అడగవచ్చు. నేను అడిగిన ప్రశ్నలను ఆయన విమర్శించడానికి నేను చేసిన పాపమేమిటో చెప్పమనండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లి) :- అధ్యక్షా, ప్రశ్నలకు తగిన సమాధానం రావడంలేదు. అనేకమంది వైద్యులు నిమ్స్ ఆసుపత్రిలో సేవలను విడిచి వెడుతున్నందున రోగులకు అందించే సేవలపై ప్రతికూల ప్రభావం పడుతున్నదనే విషయం వాస్తవమేనా అంటే, లేదండీ అని సమాధానం ఉంది. మీరు రికార్డులను పరిశీలించండి, గత సమావేశాలలో చర్చలు జరిగినప్పుడు 14 మంది డాక్టర్లు వేరే ప్రాంతాలకు వెళ్లిపోయారు, కొంత ఇబ్బంది జరిగిన మాట వాస్తవమని మంత్రిగారి ద్వారా వ్రాత పూర్వక సమాధానం వచ్చింది. అంటే ప్రతికూల ప్రభావం లేదు, వారి స్థానంలో వేరేవారిని రిక్రూట్ చేసుకున్నామన్న విషయం చెప్పాలి కదా. ఆ విషయం కూడా చెప్పలేదు. ప్రస్తుతం 'డి' ప్రశ్నకు సంబంధించిన సమాధానంలో 1,070 మంది వర్కర్లు కావలసి ఉంటుంది, సామగ్రిని సేకరించడానికి, సిబ్బందిని రిక్రూట్ చేసుకోవడానికి, ప్రణాళికలను రూపొందించడం కోసం కృషి జరుగుతున్నదని ఉన్నది. కానీ, నిమ్స్‌లోనేమో రోగులు అవస్థలు పడుతున్నారు. ఎప్పటివరకు అమలు జరుగుతున్నదనేది ప్రశ్న. దానికి సూటి సమాధానం రాలేదు. నేను ఇంకొక విషయం కూడా చెప్పాను అధ్యక్షా, నా భార్య కాలు ఫ్రాక్చర్ అయితే బ్యాండేజ్ లేదని, రెండు రోజులు ఆసుపత్రిలో ఉంచుకుని, నా దగ్గర రూ.600 తీసుకుని, బ్యాండేజి కట్టారు. దానికి ఏమి యాక్షన్ తీసుకున్నారు.

(అంతరాయం)

MR. CHAIRMAN: I told you to put single supplementary. But you have listed six supplementaries. It is impossible for the Hon'ble Minister to give reply to it. Now, please take your seat.

శ్రీ చేరుపల్లి సీతారాములు :- అధ్యక్షా, డాక్టర్ల మధ్యన సమన్వయం లేకపోవడం వలన రోగులకు ఏమైనా ఇబ్బంది కలుగుతున్నదా? సమన్వయం చేయడానికి ఏమైనా చర్యలు తీసుకున్నారా?

(అంతరాయం)

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్) :- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో నిమ్స్ ఒక ప్రెస్టేజియస్ ఇన్‌స్టిట్యూషన్. మాజీ ఎం.ఎల్.ఏ కొండారెడ్డి గారు, మార్కాపురం నుంచి వచ్చారు, నిన్న ఆయన హాస్పటల్‌లో ఉంటే, నేను వెళ్ళడం జరిగింది. ఆయనకి ఎలర్జీ వచ్చి దగ్గరలో ఉన్న 3 హాస్పిటల్స్‌కి తిరిగారు, ఒక నాలుగు గంటలలోనే ఆయన గొంతు కూడా పోయింది... ఆ ఆసుపత్రులలో నయం కాకపోతే చివరగా నిమ్స్ హాస్పటల్‌కి వచ్చారు. అసలు చనిపోవలసిన మనిషి , ఇప్పుడు నార్మల్ స్టేజ్‌కి వచ్చి మాట్లాడుతున్నాడు. ఆయన చెపుతున్నారు, ఈ నిమ్స్ ఆసుపత్రికి రాకపోతే నేను చనిపోయేవాడిని అన్నారు. చాలామంది మన

దగ్గరున్నవారు కూడా నిమ్స్ ఆసుపత్రికి వెడుతున్నారు. చిన్న చిన్న పొరపాట్లు ఎక్కడైనా జరగవచ్చు. ఫేమస్ యాక్టర్ శ్రీదేవిగారి తల్లికి కుడి కన్ను ప్రాబ్లమయితే అమెరికా వెడితే, నయం కాలేదు...

(అంతరాయం)

శ్రీ బి. చెంగల్ రాయుడు (అసెంబ్లి) :- అధ్యక్షా, నిమ్స్ ఆసుపత్రిలో ఉన్నటువంటి మెడికల్ షాపుల్లో అమ్మే మందుల ఖరీదు బయట మెడికల్ షాపులలో కన్నా చాలా ఎక్కువగా అమ్ముతున్నారు. నిమ్స్ మెడికల్ షాపులో నేను ప్రశ్నిస్తే అక్కడ కోటిన్నర డబ్బులు కడుతున్నాము, అంతకన్నా పెచ్చు లేకపోతే ఎలా అన్నారు? ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి :- అధ్యక్షా, సభ్యులు 1,070 మంది వర్కర్స్ అని చెపుతున్నారు. హాస్పిటల్ వర్క్ కంప్లీట్ అయిన తరువాత ఈ మెంబర్స్‌ని తీసుకుంటాము. అందులో 1,070 మందిని అప్పుడు తీసుకుంటాము. ముందుగా డాక్టర్లని తీసుకున్న తరువాత వర్కర్లని తీసుకోవడం జరుగుతుంది. నిమ్స్ ఆసుపత్రితో స్పెషలైజేషన్ లేదంటున్నారు, తప్పనిసరిగా అక్కడ డాక్టర్లు ఉన్నారు. కొంతమంది స్పెషలైజేషన్ డాక్టర్లు వెళ్లారో, వారి స్థానంలో చాలా మందిని తీసుకోవడం జరిగింది. డాక్టర్లకు సమన్వయం లేదంటున్నారు. నాకు తెలిసినంతవరకూ అక్కడ అలా లేదనుకుంటాను.

ఉ. 10.50

ఒకవేళ అటువంటిది ఏదైనా ఉన్నా, అక్కడ హాస్పిటల్ సూపరింటెండెంట్ ఉన్నారు. చిన్న చిన్న సమస్యల్ని వారు వెంటనే పరిష్కారం చేస్తున్నారు. డాక్టర్లందరూ సమన్వయంతో పనిచేస్తున్నారు. ఆ విధమైన సమన్వయం ఉండబట్టే రోజుకి 1000 నుండి 1200 మంది పేషెంట్లకు హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ ఇచ్చి పంపించగల్గుతున్నారు. తర్వాత డ్రైనేజ్ పొంగిపొర్లుతున్నదని గౌ.సభ్యులు చెప్పారు. అయితే డ్రైనేజ్ పొంగటం కాదు, హాస్పిటల్‌పైన స్లాబ్ కన్‌స్ట్రక్షన్ జరుగుతోంది, మొన్నటి వర్షానికి దానిపైన నిల్వ ఉన్న నీళ్లు కిందకు పడ్డాయి. అది డ్రెయినేజ్ వాటర్ కాదు. అయితే హాస్పిటల్ ఓల్డ్ అయిపోయింది కాబట్టి, అక్కడక్కడ చిన్న చిన్న రిపేర్స్ చేయవలసి ఉంటుంది. అయితే రోగుల చికిత్స విషయంలో ఎక్కడైనా సమస్యలు ఎదురయినట్లయితే, వాటిని మా దృష్టికి తీసుకుని వస్తే తప్పకుండా సరిదిద్దుకుని నిమ్స్ హాస్పిటల్ ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటాము.

నిమ్స్ హాస్పిటల్‌లోని మెడికల్ షాపు వాళ్లు ఎక్కువ ధరలకు మందులు అమ్ముతున్నారని గౌ.సభ్యులు చెప్పారు. సాధారణంగా ఆక్షన్ ద్వారా షాపుల కేటాయింపు జరుగుతుంది. ఆక్షన్ పెట్టడం వల్ల నిమ్స్‌కు కూడా కొంత ఆదాయం వస్తుంది. ఆక్షన్ ద్వారా షాపును పొందడం వల్ల బహుశా వాళ్లు ఎక్కువ రేటుకు అమ్ముతున్నారెమో ! ఈ విషయమై ముఖ్యమంత్రితోనూ, సంబంధిత అధికారులతో మాట్లాడి తప్పకుండా ఈ సమస్యను పరిష్కరిస్తాము.

<u>సభా కార్యక్రమము</u>

<u>స్టాండింగ్ కమిటీల ఏర్పాటు గురించి.</u>

మిస్టర్ ఛైర్మన్ : లీడర్ ఆఫ్ ది హౌజ్ సభలోనే ఉన్నారు, కాబట్టి, I want to mention. The Leader of Opposition made a mention. Further, there was a suggestion from all of you. దాడి వీరభద్రరావుగారు మొన్న మాట్లాడుతూ ఇక్కడ డిస్కషన్స్ బాగానే జరుగుతున్నాయి, కాని వాటి యొక్క ఫలితాలు ఆచరణలోకి రావాలంటే పార్లమెంటులో మాదిరిగా స్టాండింగ్ కమిటీలు ఏర్పాటు చేసినట్లయితే, అందులో ఇంకా బాగా యూజుఫుల్ డిస్కషన్స్ జరిగి, ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని సలహా ఇచ్చారు. అయితే ఏమిటంటే, ఇక్కడ there are no standing committees like in Parliament or in some other Legislative Assemblies. స్టాండింగు కమిటీల్లో డిస్కస్ చేసి రిపోర్టులను గవర్నమెంట్‌కు ఇస్తే బాగుంటుందని అన్నారు. That will solve our problem and save our time also.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మనకు రెండు సభలున్నాయి. అక్కడ స్పీకర్‌గారితో కూడా మాట్లాడాలి. అలాగే మిగిలిన వారందరితో సంప్రదించిన తరువాతనే నిర్ణయం తీసుకోగల్గుతాము. ఇక్కడిక్కడే స్టాడింగు కమిటీల ఏర్పాటు చేయడం సాధ్యం కాదు. రెండూ కలిపి చేయాలి. కమిటీల పద్ధతి ఒకప్పుడు ఉండేది. అది పార్లమెంటులో ఇప్పటికీ కొనసాగుతోంది. మన దగ్గర కూడా కొంత కాలం ఉంది. మరి ఎందుకో నాకు తెలియదు దాన్ని డిస్‌కంటిన్యూ చేశారు. మళ్లీ దాన్ని రివైవ్ చేయాలంటే, స్పీకర్‌గారితోనూ, ముఖ్యమంత్రితోనూ, మిగిలిన పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : సార్, నేను అడిగిన ముఖ్యమైన సప్లిమెంటర్సీకు ఆరోగ్యశాఖ మంత్రి నుండి సమాధానం రాలేదు. స్టాడింగు కమిటీ వచ్చే లోపల, నిమ్స్ హాస్పిటల్‌లో గైనిక్ డిపార్టుమెంట్‌ను ఏర్పాటు చేస్తారా అని అడిగితే, దానికి సమాధానం రాలేదు. పెడతాం అంటే పెడతామని చెప్పండి లేదంటే లేదని చెప్పండి. లేకపోతే మా ప్రశ్నలకు తర్వాత సమాధానం చెపుతాం అని అయినా చెప్పండి. మా ప్రశ్నలకు ఈ రకంగా సమాధానం చెప్పడానికి మంత్రిగారు తిరస్కరించారని నేను భావిస్తున్నాను. కాబట్టి దానికి నిరశనగా మేము వాకౌట్ చేస్తున్నాం.

(శ్రీ ఎం.వి.ఎస్.శర్మ సభ నుండి వాకౌట్ చేయబోతుండగా, శ్రీ దాడి వీరభద్రరావు వారించారు)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇక్కడ రెండు ఇష్యూలున్నాయి. ఒకటి, ఇక్కడ కూడా స్టాడింగు కమిటీలను ప్రవేశపెడితే బాగుంటుందని మీరు గవర్నమెంట్‌కు సూచించారు. అందుకు మీకు ధన్యవాదాలు. గతంలో ఎన్టీ రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు Consultative Committees డిపార్టుమెంటుల వారీగా ఏర్పాటు చేశారు. వాటిల్లో చాలా ఉపయోగకరమైన చర్చలు జరిగేవి. ఆ తర్వాత పార్లమెంటులో కూడా పెట్టడం జరిగింది. దాని వల్ల మంచి ఫలితాలు వచ్చాయి. కాబట్టి ఇప్పుడు తిరిగి వాటిని ఏర్పాటు చేయమని మీరు గవర్నమెంటుకు సూచించారు. దాన్ని ప్రభుత్వం పాటించవలసిందిగా కోరుతున్నాను.

రెండవది, సభలో ప్రశ్నలను ఏ ఉద్దేశ్యం కొరకు వేస్తున్నామో, ఏమి ఆశించి ప్రశ్నలు వేస్తున్నామో, అది నెరవేరేందుకు గాను, ఆ ప్రశ్నలు వేసిన signatories అందరూ ఉప ప్రశ్నలు వేసిన తర్వాత మంత్రిగారి చేత సమాధానం చెప్పించండి. ఆ తర్వాత మిగిలిన వారికి అవకాశం ఇస్తే, signatories ను satisify చేసినట్లవుతుంది. లేకపోతే ఆ గ్యాప్ అట్లాగే ఉండిపోతుంది. సప్లిమెంటర్సీ యొక్క ప్రాధాన్యత పెరుగుతోంది కాని, signatories కి సంతృప్తికరమైన సమాధానం రావడం లేదు.

MR. CHAIRMAN: That is why I seek the cooperation of the entire House. If the Hon'ble Members extend their cooperation then I can implement your suggestion. నాకు మీరు ఇచ్చిన సలహా ఆచరణలో చేసి చూపించాలి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమధానాలు (కొనసాగింపు)

ప్రశ్న నెం. 122 (2520) (కొనసాగింపు)

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం: సార్, నేను వాస్తవానికి ఈ ప్రశ్నకు signatory ని. నేను నిమ్స్ డైరక్టరు రాజిరెడ్డితో మాట్లాడి మొత్తం ఇన్‌ఫర్మేషన్ gather చేసుకుని వచ్చాను. కాని ఇప్పుడు ఇక్కడ ఉన్న పరిస్థితిని చూసి నేను మాట్లాడటం మానేశాను.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, శర్మగారి సప్లిమెంటరీలకు సమాధానం చెప్పించండి. ఎందుకంటే వారు వాకౌట్ చేయబోతుంటే నేనే ఆపాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : సార్, గవర్నమెంట్ ఇప్పుడు సమాధానం చెప్పలేకపోతే, తర్వాత చెపుతామంటే సంతోషిస్తాను. నేను అడిగిన మూడు ప్రశ్నలకు ఇప్పుడే సమాధానం చెప్పమని నేను అడగటం లేదు. తర్వాత చెప్పినా సరిపోతుంది.

ఒకటి, అత్యవసర సర్వీసులైన గైనిక్, పీడియాట్రిక్స్ విభాగాల ఏర్పాటును నిమ్స్ హాస్పిటల్ విస్తీర్ణ పథకంలో ఉందా లేదా? రెండవది, బి.పి.ఎల్. కార్డులు ఉన్న వారందరికీ ఉచితంగా చికిత్స చేయడం లేదనే ఆరోపణలున్నాయి. అవి వాస్తవమేనా? వాస్తవం కాకపోతే, వారికి ఉచిత వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారా లేదా?

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, వారు అడిగిన కొత్త విభాగాల ఏర్పాటు నిమ్స్ హాస్పిటల్ విస్తీర్ణ పథకంలో లేవు. ఉన్న విభాగాలనే strengthen చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

## గొర్రెల పెంపకం కోసం ప్రోత్సాహకాలు

ప్రశ్న నంబరు 123 (2693)
శ్రీ డి. రాజేశ్వరరావు (నామినేటెడ్);

గౌ. పశు సంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ;

(అ) రాష్ట్రంలో గొర్రెల పెంపకందారులకు ఏమైన భూమిని ఇస్తున్నారా;

(ఆ) అయితే, ఆ విధి విధానాలేమిటి;

(ఇ) ఈ పేద గొర్రెల పెంపకందారులకు ఏవైనా ప్రోత్సహకాలను ఇచ్చారా;

(ఈ) గొర్రెను కోల్పోయిన రైతులకు ప్రభుత్వం రూ. 1.00 లక్షను ప్రకటించిన విషయం వాస్తవమేనా;

(ఉ) అయితే, ఆ వివరాలేమిటి?

పశు సంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి (శ్రీ కె. పార్థసారథి) :

(అ) అవునండీ.

(ఆ) మార్గదర్శక సూత్రాల ప్రకారం, లభ్యతకు లోబడి, ప్రభుత్వ బంజరు భూముల కేటాయింపు కోసం ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల నుండి అందిన దరఖాస్తులను ప్రాసెస్ చేసి ఖరారు చేయడానికి జిల్లా కలెక్టర్లకు అధికారం ఇవ్వడమయింది.

(ఇ) అవునండీ.

(ఈ) 2006-07 సంవత్సర కాలంలో రాష్ట్రంలో గొర్రెల పెంపకందారుల ప్రయోజనం కోసం గొర్రెల బీమా పథకంను ప్రభుత్వం ప్రారంభించి, 2007-08 సంవత్సరం, 2009-10 సంవత్సరంలో కూడా కొనసాగించడమయింది.

అంటు వ్యాధులు, ఇతర ప్రతికూల పరిస్థితులలో గొర్రెల నష్టానికి ఈ పథకం రిస్క్ వర్తింపును కల్పిస్తుంది.

(ఉ) <u>**గొర్రెల బీమా పథకం వివరాలు :**</u>

సంవత్సరం ఒక్కింటికి రూ. 90 ప్రీమియం రేటుతో ప్రతి పెద్ద గొర్రె (1 నుండి 7 సంవత్సరాల వయస్సు)ను రూ. 200 బీమా చేయడమవుతున్నది. (రెండు సంవత్సరాలకు బీమా చేస్తే ప్రీమియం రూ. 162. )

సంవత్సరం ఒక్కింటికి రూ. 45 ప్రీమియం రేటుతో ప్రతి గొర్రె పిల్ల ( 4 నెలల నుండి 1 2 నెలల వయస్సు) ను రూ. 1000 కు బీమా చేయడమవుతున్నది.

మొత్తం ప్రీమియంలో 2/3 శాతం ప్రీమియం రేటును ప్రభుత్వం సబ్సిడిగా అందిస్తుంది.

శ్రీ డి. రాజేశ్వరరావు: అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తున్నాను. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పెంపకందార్లకు 30 సబ్సిడీ ఇస్తోంది. అంటే 25 వేల రూ.ల్లో పది వేల రూ.లను సబ్సిడీగా ఇస్తోంది. అట్లాగే ప్రతి గ్రామంలో కోఆపరేటివ్ సెక్టార్‌లో గొర్రెల మందల్ని ఏర్పాటు చేస్తే గొర్రెల పెంపకందార్లకు ఉపయోగంగా ఉంటుంది. ఎందుకంటే ప్రతి రైతు తన గొర్రెలను వ్యక్తిగతంగా కాపాడుకోవాలంటే కష్టంగా ఉంది. అదే విధంగా వాటిని మేపడం కూడా కష్టతరమవుతోంది. ఎందుకంటే అటవీ భూములు తగ్గిపోతున్నాయి. కాబట్టి ఫారెస్టు డిపార్టుమెంటతో టైఅప్ పెట్టుకుని ఫారెస్టు మరియు అసైన్డ్ భూముల్లో గొర్రెలను మేపుకోవడానికి అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా ఇన్స్యూరెన్స్ సదుపాయం కల్పిస్తోంది ప్రభుత్వం. అయితే ప్రభుత్వం రూ.90 ఇన్స్యూరెన్స్ కడుతున్నది, కాని రెండు, మూడు గొర్రెలకు జబ్బు సోకినట్లయితే, వాటిని హాస్పిటల్‌లో చూపించడానికి డివిజన్ హెడ్ క్వార్టర్స్ లేదా డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌కు ఆటోలో తీసుకుని

వెళ్లితే రూ.150,200 లు వరకు అవుతోంది. జబ్బుపడిన రెండు, మూడు గొర్రెలను హాస్పిటల్‌కు తీసుకుని వెళ్లడం కోసం, 200 గొర్రెలను వదులుకొని తీసుకుని వెళ్లవలసి వస్తోంది. కాబట్టి మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ. 11.00

డాక్టర్స్ షార్టేజ్ ఉందని చెప్పేసి, డాక్టర్స్ రిక్రూట్‌మెంట్‌ని కూడా బంద్ చేశారు. 108 ద్వారా ఏవిధంగా ట్రీట్‌మెంట్ చేస్తున్నారో 104 ద్వారా కూడా ఈ గొర్రెలకు విలేజ్ లెవల్లో వెళ్లి ట్రీట్‌మెంట్ చేసే అవకాశం, కనీసం నెలకొక్క రోజైనా లేక రెండు నెలలకొకసారి డాక్టర్‌గాని, కంపౌడర్‌గాని ట్రీట్‌మెంట్ చేస్తే, మనం ఇన్సూరెన్స్ చేసినందుకు గవర్న్‌మెంట్ ఇచ్చిన సబ్సిడీని బట్టి వాళ్లను స్ట్రెంతెన్ చేసే అవకాశముందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పార్థసారధి : అధ్యక్షా, గొర్రెలను మేపుకోవడం కోసం ప్రభుత్వం బంజరు భూముల్ని, అదేవిధంగా చెరువు గట్లపైన మేపుకోవడానికి, తరువాత చెరువు గట్లపై ఉన్న తుమ్మ చెట్లను ఉపయోగించుకోవడానికి, అటవి ప్రాంతాలలో మేపుకోవడానికి పర్మిషన్ ఇచ్చింది. అటవి ప్రాంతాలలో అయితే, ఎక్కడైతే అటవి శాఖ మొక్కలను పెంచుతుందో అటువంటి మొక్కల్ని తప్ప, మిగతాచోట్ల పెంచుకోవడానికి గవర్న్‌మెంట్ ఉత్తర్వులున్నాయి. అదేవిధంగా, Co.operative Society, Sheep Breeders' Society ఏదైనా అప్లై చేసుకుంటే బంజరు భూములు అక్కడ ఎవల్యబుల్‌గా ఉంటే కలెక్టర్ శాంక్షన్ చేయడానికి పర్మిషన్ ఇచ్చాము. అదేవిధంగా చెరువు గట్లపై ఉన్న గడ్డిని మేపుకుంటానికి కూడా పర్మిషన్ ఇస్తూ, ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా డాక్టర్స్, ఇన్సూరెన్స్ అని చెప్పారు. ఇన్సూరెన్స్ అంటే హాస్పటల్‌కు వెళ్లే ఖర్చులు ఇన్సూరెన్స్ క్రింద ఇవ్వరు. ఇన్సూరెన్సు ఒక్కొక్క గొర్రెకి రూ.2 వేలు చనిపోతే ఇస్తారు తప్ప, దాంట్లో హాస్పటల్‌కి చేరవేసే చార్జీలు ఇచ్చే కార్యక్రమం లేదు. సంచార వైద్యశాలలు అన్నారు, ఇప్పటికే రాష్ట్రంలో 42 సంచార వైద్యశాలలు ఉన్నాయి. ఇంకా కూడా వాటిని పెంచాలని ఆలోచన చేస్తున్నాం. ఇవి కాకుండా, Sheep Breeders' Association ద్వారా, సొసైటీ ద్వారా ఫెడరేషన్ ద్వారా జీవన్‌మిత్రను అపాయింట్ చేసే కార్యక్రమం కూడా ఆలోచన చేస్తున్నాం. ప్రతి 15 వేల నుంచి 20 వేల గొర్రెలకి ఒక జీవన్‌మిత్రని అపాయింట్ చేయాలని చెప్పేసి, ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఒక వేళ ఆ జీవన్‌మిత్రని అపాయింట్ చేస్తే గనుక, ఈ సమస్యకు కొంత పరిష్కారం లభిస్తుందని తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ జి. తిప్పే స్వామి : అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, గొర్రెపిల్లకైతే వెయ్యి రూపాయలు ఇన్సూరెన్స్ చేస్తున్నాం, గొర్రెకైతే రూ.2 వేలు అన్నారు. ఇప్పుడు వెయ్యి రూపాయలకు రెండు వేల రూపాయలకు గొర్రెలు ఏమిరావు. దాని కోసం గొర్రెలకు రూ.5 వేలకు ఇన్సూరెన్స్ చేయండి, చనిపోతే రూ.5 వేలు వచ్చేవిధంగా చేయండి. గొర్రెపిల్లకు కనీసం రూ.2 వేలు చేయండి అదొకటి అధ్యక్షా. రెండవది ఇన్సూరెన్స్ గ్రామీణ ప్రాంతాలలో అధికారులు సరిగా ఇన్సూరెన్స్ చేయడం లేదు. కనీసం లోన్ తీసుకోవాలన్నా.. అధికారులు సరిగ్గా స్పందించడం లేదు. ఇన్సూరెన్స్ కార్యక్రమం కూడా సరిగ్గా చేపట్టడం లేదు. ఆవిధంగా కూడా రైతాంగం చాలా నష్టపోతోంది. మరి మూడవది, మంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ కనబరిచి బ్యాంకర్స్‌ను మీటింగుకు పిలిచి, బ్యాంకర్స్ ద్వారా సబ్సిడీతో లోనిచ్చే కార్యక్రమాన్ని ఏర్పాటుచేయాలని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

MR.CHAIRMAN: Last supplementary by Sri Cherupally Seetha Ramulu.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, జి.ఓ నెం.559, 1996లో వచ్చింది, ఆ జిఓ ప్రకారంగా గొర్రెల మేకల పంపకం దార్లకు బంజరు భూములు ఇస్తున్నారా? ఇస్తే, ఎన్ని గ్రామాలలో లేదా ఎన్ని సంఘాలకు ఎన్నెకరాలు ఇచ్చారు? రెండది, జీవక్రాంతి క్రింద రూ.54 కోట్లిస్తామన్నారు, ఇచ్చింది రూ.27 కోట్లు, ఖర్చుపెట్టింది రూ.7 కోట్లు. ఎందుకు ఖర్చుపెట్టలేదు కారణాలేమిటి? దానివల్ల నష్టం జరిగిన దాని మీద చెప్పండి. ఇన్సూరెన్స్ క్రింద ఇప్పటివరకు ఎన్ని గొర్రెలకు ఇన్సూరెన్స్ చేశారు? ఎంత మంది గొర్రెల మేకల పెంపకందార్లు లాభపడ్డారు? ఈ విషయాలను తమరి ద్వారా అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మెయిన్ క్వశ్చన్ కంటే సప్లిమెంటరీ ఎక్కువైయింది.

శ్రీ కె. పార్థసారధి : అధ్యక్షా, సభ్యులు శ్రీ జి. తిప్పే స్వామి గారు మాట్లాడుతూ, ఇన్సూరెన్సు వ్యాల్యూ రూ.2 వేలు ఉన్నదానిని రూ.5 వేలు చేయాలన్నారు. వాస్తవానికి ప్రభుత్వం మొట్టమొదట వెయ్యి రూపాయలే చేసింది, తరువాత గొర్రెల పెంపకందార్ల నుంచి వచ్చిన డిమాండ్స్‌ను దృష్టిలో పెట్టుకొని, దానిని రూ.2 వేలు చేశారు. ఇప్పుడు రూ.5 వేలు చెబుతున్నారు కాబట్టి, తప్పకుండా దానిని పరిశీలిస్తాం.

తరువాత ఇన్సూరెన్స్ చేయడం లేదని చెప్పారు. ఇన్సూరెన్స్ మాత్రం ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో చేస్తుంది. ఇప్పటివరకు దాదాపు రూ.8,33,33,799 –00 ప్రీమియం ప్రభుత్వం తరపు నుంచి కట్టింది. కొంత పెంపకం దార్లు కూడా వాళ్లు కంట్రిబ్యూట్ చేయాలి కాబట్టి, వాళ్లు ముందుకు రాకపోవడం మూలంగా గాని, ఇతర కారణాలతో వాళ్లు చేయడం లేదు. ప్రభుత్వం మాత్రం వచ్చిన వాళ్లందరికీ ఇన్సూరెన్స్ చేయడానికి సిద్ధంగా ఉండి, నిధులు కూడా ఏర్పాటుచేసింది. ఇంకా మేం కూడా డాక్టర్స్ ద్వారా ఎక్కువగా దీనిని ప్రాపగాండా చేసి, ఎక్కువగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం.

ఇంకా సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములుగారు మాట్లాడుతూ, 559 జిఓ ప్రకారం ఎక్కడెక్కడ ఎన్నిచ్చారని అడిగారు. ఆ సమాచారం రడీగా లేదు. కాకపోతే, ఎక్కడైతే బంజరు భూములుండి, ఎక్కడైతే సహకార సంఘం అప్లై చేసుకుంటుందో, వాళ్లందరికీ ఇవ్వడానికి కలెక్టర్లకి అధికారం ఇచ్చాం. ఇంకా డీటేయిల్డ్‌గా కావాలంటే ఆ సమాచారం నేను పంపిస్తాను. తరువాత జీవక్రాంతి పథకం ద్వారా రూ.27 కోట్లు ఖర్చుపెట్టారని చెప్పారు. ప్రభుత్వం ఎంతవరకైతే సబ్సిడీ ఇవ్వాలనుకుందో, దానికి కావలసిన నిధులన్నీ ప్రభుత్వం విడుదల చేసింది. కాకపోతే, దాంట్లో 50 పర్సెంట్ బ్యాంకర్స్ కంట్రిబ్యూషన్ ఉంది కాబట్టి, బ్యాంకర్స్ ముందుకు రాకపోవడం మూలంగా ఈ స్కీం కొద్దిగా ఇబ్బందవుతుంది. మేం ఇప్పటికే బ్యాంకర్స్‌తో మీటింగ్ పెట్టాం. మీటింగులో కూడా ఎక్కువ లోన్లు ఇవ్వమని బ్యాంకర్స్‌ని రిక్వెస్ట్ చేస్తున్నాం. అంతేకాకుండా, 1993లో ఈ సహకార సంఘాలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పుడు ఈ సహకార సంఘాలను ఏర్పాటుచేశారు. దురదృష్టవశాత్తు, తరువాత వచ్చిన ప్రభుత్వాలు దీనిని పూర్తిగా విస్మరించి గొర్రెల పెంపకందార్ల సమస్యల్ని విస్మరించడం మూలంగా ఈ ఫెడరేషన్ అనేది ఏర్పాటు కాకపోవడం జరిగి ఈ సమస్యలన్నీ మరుగున పడినాయి. మళ్లీ 2005లో డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు వచ్చిన తరువాత ఈ ఫెడరేషన్ ఏర్పాటు చేశారు. ఇప్పుడు మీట్ కార్పొరేషన్ని ఈ ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయడం మూలంగా దాదాపు రూ.60 కోట్లు ఈక్విటీ ఏర్పడింది. దాంట్లో రూ.50 కోట్లు కేవలం క్యాష్ ఈక్విటీ ప్రభుత్వం ఇచ్చింది. దీని ద్వారా సెంట్రల్ గవర్నమెంట్‌తోనూ ఇతర బ్యాంకులతో టై-అప్ చేసి ఎక్కువగా లోన్లు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

## వలస, పరిమిత కాల కూలీలకు సౌకర్యాలు

ప్రశ్న నెం.124 (2411)

సర్వ శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు), కె.ఆర్.ఆమోస్;

గౌరవనీయులైన కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోను, వెలుపల వలస, సీజనలు కార్మికులకు ఏవైనా సంక్షేమ చర్యలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదా;

ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి;

ఇ) వలస కార్మికుల కోసం వైద్య సౌకర్యాలు వంటి కనీస సౌకర్యాలను కల్పించడానికి గాను యజమానులపై ఏదైనా నిబంధనను అమలు పరచడం జరిగిందా?

కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి (శ్రీ ఆర్.వెంకటరెడ్డి) :

అ) అవునండీ.

ఆ) 1979, అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టం, దాని క్రింద చేసిన నియమావళి క్రింద వలస కార్మికులకు కల్పించిన సంక్షేమ చర్యలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. ఉద్యోగ సమయంలో వలస కార్మికుడు లేదా అతని కుటుంబంలోని ఎవరేని సభ్యుడు బాధపడుతున్న ఏదైనా వ్యాధికి అవుట్ డోర్ చికిత్సలు వంటి వైద్య సౌకర్యాలు చేయడం జరుగుతుంది.

2.పనిచేసే చోట త్రాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, వాషింగ్ సౌకర్యాలు చేపట్టడం జరుగుతుంది.

3.వలస కార్మికులు రాత్రిపూట బసచేయవలసిన అవసరం ఉన్నప్పుడు, మూడు నెలలకు మించి పని కొనసాగినపుడు వారికి విశ్రాంతి గదులు చేపట్టడం జరుగుతుంది.

4.ఆరు నెలలు అంతకు మించి పని కొనసాగినపుడు 100 అంతకు మించి వలస కార్మికులు నియుక్తులయినపుడు వారికి అక్కడ కాంటిన్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

5.వలస కార్మికులుగా 20 అంతకు మించి మహిళలను నియమించినప్పుడు ప్రతీ సంస్థలో క్రచ్ అంటే పిల్లల సంరక్షణ కేంద్రం కూడా ఏర్పాటుచేయడం జరుగుతుంది.

ఇ) అవునండీ.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు 1979 నియమాలను ఇక్కడ పొందుపరిచారు. యూపీఏ గవర్నమెంట్‌లో డా.అర్జున్‌సేన్ గుప్త అనే ఆయన ద్వారా ఒక కమిటీ ఏర్పాటుచేయబడింది. National Commission Enterprises in Un-organized Sector వీళ్లు సిఫార్సులు ఇచ్చారు, యూపీఏ గవర్నమెంట్‌లో.. ఆ సిఫార్సులు మన ప్రభుత్వం దగ్గర ఉంటే దయచేసి గౌరవ సభ్యులకు అందజేయాలని ఆ సిఫార్సులు అమలుచేసే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని తమరి ద్వారా నేను కోరుతున్నాను.

ఉ. 11.10

ఇక్కడ వారు రెండవ ప్రశ్నకు సమాధానం చెబుతూ, పనిచేసే చోట త్రాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, వాషింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ఇవి ప్రభుత్వం కల్పించడం లేదు. యాజమాన్యాల మీద మీరు దృష్టి పెట్టాలి. ఎక్కడా కల్పించడం లేదు. ఊరికే నిబంధన ఉందని అనుకోవడం కాదు. రోడ్లు వేసే చోట, కాలువలు త్రవ్వే చోట షెల్టర్స్ వేసుకొంటున్నారు. ప్లాస్టిక్ పేపర్లతో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. వారు చెప్పేది వాస్తవ రూపంలో లేదని గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అన్ని కాలవల త్రవ్వకాల దగ్గర షెల్టర్స్ వేసుకొని జీవనం సాగిస్తున్నారు.

శ్రీ ఆర్. వెంకట్‌రెడ్డి: అధ్యక్షా, వలస కార్మికుల గురించి వారు అడిగారు. వారు చెప్పింది పొరపాటు. జలయజ్ఞం కార్యక్రమంలో అక్కడున్న కాంట్రాక్టర్లు వారికి షెడ్స్ ఇస్తున్నారు. సభ్యుల దృష్టికి ఏమైనా సంఘటనలు వస్తే మాకు చెప్పమనండి. తప్పకుండా చర్యలు తీసుకుంటాము. యు.పి. ఏ ప్రభుత్వం చేసిన సిఫారసుల కాపీ ఒకటి గౌరవసభ్యులకు పంపిస్తాము. చర్యలు తీసకున్న తరువాత సమాధానం గౌరవసభ్యులకు పంపించడం జరుగుతుంది.

శ్రీ కె.ఆర్. ఆమోస్: అధ్యక్షా, ఈ వలస కార్మికులను ఎవరు ఐడెంటిఫై చేస్తున్నారు? దీనికి సంబంధించి రిజిస్టర్ చేస్తున్నారా? వాళ్లకు జాబ్ కార్డులు ఇస్తున్నారా? డిపార్ట్‌మెంట్ నుండి ఓవర్‌సీస్ చేయడానికి మన మెషినరీ ఏదైనా ఫంక్షన్ చేయడం జరుగుతుందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఆర్. వెంకట్‌రెడ్డి: అధ్యక్షా, జనరల్‌గా మన రాష్ట్రానికి ఒరిస్సా, బీహార్, మహరాష్ట్ర నుండి వలస కార్మికులు వస్తున్నారు. రికార్డ్స్ ప్రకారం ముప్పై తొమ్మిది వేల తొమ్మిది వందల ఇరవై అయిదు మంది కార్మికులు మన రాష్ట్రంలో పనిచేస్తున్నారు. వీరికి సంబంధించిన 173 మంది కాంట్రాక్టర్లు కార్మిక శాఖ నుండి లైసెన్సులు పొందారు. ఇప్పటివరకూ వలస కార్మికులకు సంబంధించి 88 ఫిర్యాదులు అందాయి. వాటిపై మా అధికారులు దర్యాప్తు చేసి వలస కార్మికులను కాంట్రాక్టర్ల వద్ద నుండి విడిపించి వారి వారి రాష్ట్రాలకు పంపించడం జరిగింది. వలస కార్మికుల సమస్యల పై నిరంతరం వివిధ స్థాయిలలో సమీక్షలు, సమావేశాలను నిర్వహించడం జరుగుతుంది. నిర్దిష్టమైన సంఘటనలు జరిగాయని ఏదైనా సమాచారం వారి దగ్గర ఉంటే దానిని మా దృష్టికి తీసుకొస్తే మా అధికారులను పంపించి తగు చర్యలు తీసుకుంటాము.

<u>చెంచు గిరిజనులకు సంక్షేమ పథకాలు</u>

ప్రశ్న నెం. 125(2408)

సర్వశ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడి (గుంటూరు), కె.ఆర్.అమోస్, విటపు బాలసుబ్రహ్మణ్యం ;

గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచు గిరిజనులు ఉపాధి, విద్య, ఆరోగ్యం వంటి అనేక విషయాలలో వెనుకబడి ఉన్నారన్న విషయం వాస్తవమేనా;

ఆ. గిరిజనుల సంక్షేమ కోసం రూపకల్పన చేసిన అనేక ప్రయోజనకరమైన పథకాలు వారికి చేరట్లేదన్న విషయం వాస్తవమేనా;

ఇ. గిరిజనుల జీవన పరిస్థితులు, సంక్షేమాన్ని అధ్యయనం చేయడానికి ఉన్నతాధికార సంఘాన్ని కూడా ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా;

ఈ. అయితే, ఈ సంఘం ఎన్ని సమావేశాలను నిర్వహించి, సిఫారసులు చేసింది?

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ పి. బాలరాజు)

అ. లేదండీ.

ఆ. లేదండీ.

ఇ. అవునండీ.

ఈ. రాష్ట్ర స్థాయి సంఘం ఇంతవరకూ మూడు సమావేశాలను నిర్వహించింది. చెంచు జనావాసాలన్నింటికి రోడ్ల అనుసంధానం చేయడం, రక్షిత త్రాగునీటిని సమకూర్చడం, రేషన్ కార్డులను పంపిణీ చేయడం, భూమి లేని చెంచులందరికీ వేతనంతో కూడిన ఉపాధిని కల్పించడం, చెంచు ప్రాంతాలలో వైద్య, ఆరోగ్య సదుపాయాలను మెరుగుపరచాలని సిఫారసు చేసింది.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణా రెడ్డి : అధ్యక్షా, 1991 సంవత్సరం జనాభా లెక్కల ప్రకారం జిల్లాల వారీగా చెంచులు ఎంత మంది ఉన్నారు, 2001 సంవత్సరం జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో ఎంత మంది చెంచులున్నారు? ఉన్నత స్థాయి కమిటీ వేశామని చెబుతున్నారు. అందు లో సభ్యులు ఎవరు, ఆ కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేశారు? గుంటూరు జిల్లాలో మాకు వచ్చిన సమాచారం ప్రకారం చెంచుల కమ్యూనిటీలో ఇతరులను చేర్పిస్తున్నారు. వారికి వచ్చే సౌకర్యాలను పొందడానికి ఇతరులను చొప్పిస్తున్న మాట వాస్తవమేనా? మంత్రి గారు ఆన్సర్ చెబుతూ వారికి సేఫ్టీ డ్రింకింగ్ వాటర్, రేషన్ కార్డులు, రోడ్ కనెక్టివిటీ ఇవన్నీ చేస్తున్నామని అన్నారు. బాల సుబ్రహ్మణ్యం గారు బడ్జెట్ స్పీచ్‌లో వివరంగా చెప్పారు. వారి అవస్థలు, దురవస్థల గురించి మాట్లాడారు. మూఢనమ్మకాలు, అనారోగ్య పద్ధతులను అవలంభిస్తున్నారు. ఎడ్యుకేషన్ పరంగా, అక్కడ కమ్యూనిటీస్‌లో ప్రతి సెంటర్‌లో ఎడ్యుకేషన్ ఇవ్వడానికి ఎవరినైనా నియమించే యోచన ఉందా? 2004 సంవత్సరం నుండి 2009 సంవత్సరం వరకూ ఐ.టి.డి.ఏస్‌తో మినిస్టర్ గారు ఎన్ని రెవ్యూ కమిటీలను పెట్టారు. ఎందుకంటే, అన్ని స్కీమ్స్ బాగా అందుతున్నాయని అన్నారు. మేము చెబుతున్నాము. అన్నీ స్కీమ్స్ అందడం లేదు. ఆ కంప్లెయింట్స్ రెవ్యూ మీటింగ్‌లో వస్తాయి కాబట్టి ఎన్ని రెవ్యూ మీటింగ్స్‌ని పెట్టారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఈ జవాబు చాలా ఆషామాషీగా ఉంది. వాళ్లు వెనుకబడి ఉన్నారు. అవును. ఆ పథకాలు మాత్రం వారికి అందడం లేదు. అందుతున్నాయని అంటున్నారు. ఆ పథకాలు అందితే వారు వెనుకబడి ఎందుకు ఉంటారు? ఇందులోనే కాంట్రవర్సీ ఉంది. పథకాలు అందుతున్నా వారు వెనుకబడే ఉన్నారా? చాలా బాధాకరమైన పరిస్థితి సార్.

మిస్టర్ ఛైర్మన్ : కొంత మందికి తింటే నీరసం, కొంతమందికి తినకపోతే నీరసం.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఆ జాతుల గురించి, వాళ్ల పరిస్థితి గురించి పెద్దల సభలో మాట్లాడేటప్పుడు వ్యంగ్యం వద్దు. చాలా బాధ వేస్తుంది. ఇందులో ప్రధాన అంశం ఏమిటంటే, వాళ్లు ఆహార సేకరణ దగ్గర నుండి ఉత్పత్తి దశకు రాలేదు. మెయిన్ ఇష్యూ అక్కడే ఉంది. ఏ ఉత్పత్తి కార్యక్రమంలోనూ పాల్గొనకుండా ఉండే ఏకైక గిరిజన జాతి చెంచు జాతిగా కనిపిస్తోంది. వాళ్లకు తిండి, నీరు తప్ప మిగతావన్నీ చిన్న చిన్న సమస్యలే. నేను ఒక డాక్టరు గారిని అక్కడ అడిగాను. వాళ్లకు తిండి లేనందు వల్ల, నాటు సారాయి విపరీతంగా తాగుతున్న పరిస్థితి ఉన్నందువల్ల ప్రత్యుత్పత్తి శక్తి విపరీతంగా తగ్గిపోతుందని అన్నారు. వాళ్ల జనాభా పుట్టడం తగ్గిపోతుంది. ఇది అక్కడున్నటువంటి పరిస్థితి . సీరియస్ ఇష్యూ ఇది. దయ ఉంచి వీళ్ల కోసం ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి. అసలు ఆ కమిటీ ఎప్పుడు వేశారు, ఎన్నిసార్లు సమావేశమైందని కృష్ణా రెడ్డి గారు ఒక ప్రశ్న అడిగారు. దీనిని పరిశీలించమని కోరుతున్నాను. అట్లాగే గైనకాలజిస్టులు ఇప్పటికీ కూడా సుండిపెంట హాస్పిటల్‌లో లేరు. చాలా అవసరం. IMR ఎక్కువగా ఉంది అక్కడ. టచ్ చెయ్యండి. టి.బి సానిటోరియా అక్కడ పెట్టారు. బ్రహ్మాండమైన బిల్డింగ్ కట్టినప్పటికీ ఈరోజు వరకూ కూడా ప్రారంభించ లేదు. దానిని ప్రారంభించాలని అడుగుతున్నాను.

శ్రీ కె.ఆర్. ఆమోస్ : అధ్యక్షా, సింగిల్ సప్లిమెంటరీలో రెండు విషయాలున్నాయి. స్టేట్ మొత్తంలో చెంచులున్నారు. రాష్ట్రస్థాయి సమావేశాలు మూడు జరిగాయన్నారు. ఆ రికమండేషన్స్‌ని ఎంతవరకూ ఇంప్లిమెంట్ చేశారో చెప్పకుండా సిఫారసు చేయడం జరిగిందని అన్నారు. సిఫారసు చేస్తే అయిపోతుందా? చెంచులు బాగు పడిపోతారా? చెంచులు ఎంతోమంది చనిపోతున్నారని అన్నారు. వాళ్ల పాపులేషన్ తగ్గిపోతుందని అన్నారు. ఇంతకు ముందు రూరల్ డెవలప్‌మెంట్ మినిస్టర్ గారు చెప్పారు. పనికి ఆహార పథకంలో వంద రోజుల నూట యాభై రోజుల పనిని కల్పించడానికి మేము రెడీగా ఉన్నప్పటికీ చెంచులు పనికి రావడం లేదని అన్నారు. వారి జనాభా తగ్గిపోతుంది. వారిని పట్టించుకోవడం లేదు. వారిని బాగు చేయాలని, అటువంటి పరిస్థితిని ప్రభుత్వం క్రియేట్ చేయాలి అని సంఘం ప్రభుత్వానికి రిపోర్ట్ ఇచ్చింది, రికమండేషన్స్ చూస్తున్నామంటే ఇది ఏ విధంగా సొల్యూషన్ అవుతుంది.

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, నేను కొత్త మంత్రిని దయచేసి నాకు అవకాశం ఇవ్వండి. అణగారిన వర్గాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేస్తుంది. తమరు అనుమతిస్తే నేను వివరంగా చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

ఉ. 11.20

రాష్ట్రం మొత్తం మీద వున్న గిరిజన తెగల కోసం మొత్తం 10 ఐటిడిఎలు వున్నాయి. అందులో ప్రత్యేకంగా చెంచు జాతి కోసం ఒక ఐటిడిఎను ఏర్పాటు చేసి వారికి కావలసిన సామాజిక, ఆర్థిక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతోంది. 6 జిల్లాలలో వున్న చెంచు జాతుల వారి కోసం శ్రీశైలంలో చెంచు ప్రాజక్టును పెట్టడం జరిగింది. ఆ చెంచు ప్రాజక్టుకు కమీషనర్, ట్రైబల్ వెల్ఫేర్ చైర్మన్‌గా జిల్లా స్థాయిలో ఐటిడిఎ పరిధిలో కార్యక్రమాలన్నీ పర్యవేక్షించడం జరుగుతోంది. ఆ ప్రాజక్టుకు ఒక ఐఎఎస్ ఆఫీసర్‌ను ప్రాజక్టు ఆఫీసర్‌గా నియమించి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. అందులో స్థానికంగా కొంత మంది నామినేటెడ్ సభ్యులు, కొంత మంది జిల్లా స్థాయిలో అధికారులూ వుంటారు. అందులో శాసన మండలి, శాసన సభ సభ్యులు, ఇంకా స్థానిక నాయకులు సభ్యులుగా వుంటారు.

అక్కడ కార్యక్రమాలు సజావుగా జరగడం లేదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర స్థాయిలో గౌరవ చీఫ్ సెక్రటరీ గారి నాయకత్వంలో రిలీఫ్ కమీషనర్, కమీషనర్, ట్రైబల్ వెల్ఫేర్‌లతో ఒక కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ ఇప్పటికి 3 సార్లు సమావేశమైనది. ఎప్పటికప్పుడు ఐటిడిఎ పరిధిలో కమీషనర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అనేక నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. ఆ నిర్ణయాలను చీఫ్ సెక్రటరీ గారి అధ్యక్షతన వున్న కమిటీకి సిఫార్సు చేస్తే, వారు కొన్ని సూచనలు చేయడం జరుగుతుంది. అందులో ప్రధానంగా చెంచులకు రహదారులు, రేషన్ కార్డులు, ఉపాధి అవకాశాలు వంటి సౌకర్యాలు, విద్యాపరమైన అనేక అంశాలను అన్నిటినీ కూడా పొందుపరచడం జరిగింది.

ఈ రోజున 323 గిరిజన ఆవాసాలను గుర్తించి ఆ కార్యక్రమాలన్నిటినీ ఆయా ఆవాసాలన్నిటిలో సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నాము. సుమారుగా 10860 రేషన్ కార్డులను వారికి మంజూరు చేయడం జరిగింది. రేషన్ కార్డుల ద్వారా వారికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని పథకాలనూ కూడా అందించడం జరుగుతోంది.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణా రెడ్డి : సర్, అవన్నీ అక్కరలేదు. రేషన్ కార్డులు, రోడ్ల కనెక్టివిటీ గురించి నేనడగలేదు. వారి సంస్కృతి, నాగరికతలను కాపాడడానికి ఐఎఎస్ ఆఫీసర్‌ను వేసినందువల్ల ఉపయోగం వుంటుందని అనుకోను. 6 జిల్లాలకు కలిపి ఐటిడిఎ వున్నదని నాకు తెలుసు. నాకు తెలిసే మాట్లాడుతున్నాను. జవాబు కోసం నేను అడిగితే, అది మానేసి, రోడ్ల గురించి మాట్లాడితే ఎట్లా ?

నేను ముందరే చెప్పాను. సంస్కృతి, నాగరికతలను కాపాడుకోవడానికి అధికారులను కాకుండా వేరే వారిని వేస్తే ఉపయోగకరంగా వుంటుంది. ఎందుకంటే భిల్లులు అంతరించిపోయారు, కాగ్‌నాయక్‌లు అంతరించిపోయారు, కులియాస్ అంతరించిపోయారు, కొండజాతులు అంతరించిపోయాయి. మిగిలి వున్న గిరిజన జాతులైనా అంతరించి పోకుండా వుండేందుకు మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. నేను 1999-2000 జనాభా అడిగితేనే ఇవ్వలేదు, అది ఇవ్వండి.

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, గిరిజన సంస్కృతిని కాపాడుకోవడం కూడా అభివృద్ధి కార్యక్రమాలలో ఒక భాగమే. దాని కోసం ప్రత్యేకంగా ఒక గిరిజన సంస్కృతి కార్యక్రమాన్ని రూపొందించి ఒక మ్యూజియంగా హైదరాబాదులోని సంక్షేమ భవన్‌లో పెట్టడం జరిగింది.

గిరిజనులకు సంబంధించిన జనాభా విషయానికి వస్తే, జాతులు అంతరించిపోతున్నాయని అంటున్నారు. చెంచు జనాభాని తీసుకుంటే, 1961లో 15609 మంది వుంటే, 1971లో 24,178 మంది, 1981లో 28,434 మంది, 1991లో 40,869 మంది, 2001 జనాభా లెక్కల ప్రకారం 49232 మంది వున్నారు.

ఈ రకమైన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ ప్రభుత్వం, ఎప్పుడూ లేని విధంగా, గౌరవ ముఖ్యమంత్రి గారు రెండవ సారి ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా వున్న గిరిజనులలో, ఎవరైతే అటవీ భూములను నమ్ముకుని వున్నారో, వారికందరికీ అటవీ భూముల మీద హక్కులను కల్పించడానికి ఒక బృహత్తర నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ నిర్ణయం ప్రకారం శ్రీశైలంలో సుమారుగా 9047 ఎకరాల భూమిని 2713 మంది లబ్ధిదారులకు పంచి, వారికి భూమి హక్కును కల్పించడం జరిగింది.

అదే కాకుండా, విద్యా పరంగా చూసినట్లయితే, చెంచుల కోసం గురుకుల పాఠశాలలను, ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ విధంగా ఏర్పాటు చేసిన మొత్తం 176 పాఠశాలలలో 11645 మంది విద్యార్థులు ప్రభుత్వ ఆర్థిక సహాయంతో లబ్ది పొందుతున్నారు. అన్ని రకాలైన కార్యక్రమాలూ జరుగుతున్నాయి. ఇవే కాకుండా, వీటితోపాటుగా విటిడిఎలను ప్రత్యేకంగా గ్రామ స్థాయిలో నెలకొల్పి వారికి ప్రభుత్వ పరంగా అడ్వాన్సులను ఇచ్చి, వారి ద్వారా స్థానికంగా కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి చర్యలను తీసుకోవడం జరుగుతోంది.

ఇంకా ఏమైనా మా కార్యక్రమాలలో లోపాలు వున్నట్లయితే, గౌరవ సభ్యులు తగిన సలహాలూ, సూచనలూ ఇచ్చినట్లయితే, చిత్తశుద్ధితో ప్రభుత్వం వాటిని పరిగణనలోకి తీసుకునేందుకు సిద్ధంగా వుంది.

సర్, డబ్బు వున్న వారు వైన్ త్రాగుతారు కాని నాటుసారా త్రాగే చోట కూడా గిరిజనులకు ఆపాదించడం సరియైంది కాదు. నాటుసారా త్రాగే చోట్ల ఇబ్బందులేమైనా వుంటే సలహాలు ఇవ్వమనండి కాని, గిరిజనులకు ఆ విధంగా ఆపాదించడం చాలా బాధాకరమైన విషయం, ఒక గిరిజనుడిగా నేను బాధపడుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : గిరిజనులకు బాధ కలిగించాలనో, లేక కించపరచాలనో నేను అనలేదు. నేను చాలా గౌరవంతో మాట్లాడాను.

<u>జంటనగరాలలో దెబ్బతిన్న రోడ్లు</u>

ప్రశ్న నెం. 126 (2558)

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) ;

గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) హైదరాబాదులోని గ్రేటరు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్, ఇతర శాఖల మధ్య సమన్వయం లేని కారణంగా కొత్తగా నిర్మించిన రోడ్లను ఇతర శాఖలు త్రవ్వడం, నష్టం కలిగించడం ద్వారా ప్రజలకు చాలా అసౌకర్యం కలిగిస్తూ రాష్ట్ర ఖజానాకు నష్టం కలిగిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే ఆ విషయంలో తీసుకొంటున్న చర్యలేమిటి ?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ( శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి )

(అ) లేదండీ

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, రామనారాయణ రెడ్డి గారు చాలా సీనియర్ మంత్రి, పాత మంత్రి. వారి సమాధానంలో ' లేదండీ ' అంటే ఇంకేమి మాట్లాడాలి ? మంత్రి గారు నాతో వస్తే, సిటీలో ఎక్కడెక్కడ ఏ విధంగా త్రవ్వుతున్నారో చూపిస్తాను. ఒక డిపార్ట్‌మెంట్ రోడ్డు వేసిన తరువాత, ఇంకొక డిపార్ట్‌మెంట్ వారు వచ్చి దానిని తవ్వుతుండడం వల్ల ప్రజలకు చాలా అసౌకర్యం కలుగుతున్న మాట వాస్తవం . ఆ విధంగా కాకుండా రోడ్లు వేసేటపుడే, మొత్తం దానికి సంబంధించిన అన్ని డిపార్ట్‌మెంట్ల వారి కోఆర్డినేషన్‌తో ఒకే సారి అన్ని పనులూ చేసుకుంటే బాగుంటుందని తమరి ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్న, *'' వివిధ శాఖల మధ్య సమన్వయం లేని కారణంగా కొత్తగా నిర్మించిన రోడ్లను ఇతర శాఖలు త్రవ్వడం, నష్టం కలిగించడం ద్వారా ప్రజలకు చాలా అసౌకర్యం కలిగిస్తూ రాష్ట్ర ఖజానాకు నష్టం కలిగిస్తున్న విషయం వాస్తవమేనా ? ''* అని అడిగితే నేను లేదని చెప్పడం జరిగింది.

హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాల విషయంలో వివిధ శాఖల మధ్య సమన్వయం వుందన్న మాట. అది లేదని గౌరవ సభ్యులు అనుకుంటున్నారు. అది కరెక్ట్ కాదని నేను సమాధానంలో చెప్పడం జరిగింది. రోడ్లు త్రవ్వుతున్నారు, ఎప్పటికప్పుడు త్రవ్వి రీఫిల్ చేస్తున్నారనే విషయం మీద ఒక మాట చెప్పాలి. మనకు ఒక్కొక్క సందర్భంలో ఒక్కొక్క రకమైన ప్రాజక్టులు మంజూరు అవుతున్నాయి. మనకు సంబంధించినంత వరకూ గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌లో 7236 కిమీ రోడ్లు వున్నాయి.

ఉ. 11.30

మొత్తం మీద 7,586 కి.మీ. రోడ్డు జిహెచ్‌యంసి., పరిధిలో ఉంది. ఎక్కడయినా, త్రవ్వుతున్నా రంటే, ఈ కమ్యునికేషన్ సిస్టం డెవలప్ అయ్యేకొద్దీ ఒక్కో కంపెనీ వారు మమ్ములను కేబుల్ తీయడానికి

అడుగుతున్నారు, ఆ సందర్భంలో అనుమతి ఇవ్వడం జరుగుతుంది. అనుమతి ఇవ్వకుండా చేయడానికి వీలు లేదు. తప్పనిసరిగా అనుమతి తీసుకొని చేస్తున్నారు. చేసిన దానికి రోడ్డు డ్యామేజ్ అయిన దానికి డబ్బు వసూలు చేస్తున్నాము. దానిని రీఫిల్ చేసి పూర్తి చేయడం జరుగుతుంది ఆ విధంగా రోడ్లను త్రవ్వితే దానిని పూరించడంజరుగుతుంది. అయితే టెక్నికల్‌గా కొంత ఇబ్బంది ఉంది. రోడ్డు త్రవ్వి కేబుల్ వేసిన తరువాత వెంటనే దాని మీద సిసిరోడ్డో, తారు రోడ్డో వేయడానికి వీలు లేదు. 15, 30 రోజులు అవుతుంది. ఎందుకంటే, సదరు సాయిల్ సెటిల్ అయ్యేవరకూ పైన కొత్త రోడ్డు వేయడానికి వీలు లేదు. అటువంటి ఇబ్బందులు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌లో ఆ సమస్యలను పరిష్కరించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము.

## చిత్తూరు జిల్లా, నీల్వాయి గ్రామంలో కాలుష్యం

LCQ No. 127 (2480)

MR. CHAIRMAN: LCQ No. 2840 is postponed at the request of the Member.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల క్రింద గ్రాంట్లు

ప్రశ్న నెంః 128 (2700)

సర్వశ్రీ దాడి వీరభద్రరావు, పోట్ల నాగేశ్వరరావు (ఖమ్మం), బాలసాని లక్ష్మీనారాయణ (అసెంబ్లి) ;

గౌ ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) గత 5 సంవత్సరాలుగా కేంద్ర ప్రతిపాదిత పథకాల క్రింద అందిన/మంజూరయిన గ్రాంట్లు, వాటి వివరాలేమిటి;
ఆ) రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు విరాళం ఎంత;
ఇ) అట్టి గ్రాంట్లు ఖర్చు చేయని విషయం వాస్తవమేనా;
ఈ )అయితే, ఆ వివరాలు అందుకుగల కారణలేమిటి?

ఆర్థిక, ప్రణాళిక శాఖ ( శ్రీ కె. రోశయ్య )

అ )

-------------------------------------------------------------

సంవత్సరం కేంద్ర ప్రభుత్వం నుండి అందిన/మంజూరయిన

| | గ్రాంట్లు ఎ.జి.ల పద్దుల ప్రకారం (రూ.కోట్లు) |
|---|---|
| 2004-05 | 979.19 |
| 2005-06 | 1397.59 |
| 2006-07 | 1526.59 |
| 2007-08 | 2221.42 |
| 2008-09 ( వాస్తవాలు ) | 2029.22 |

ఆ )

| సంవత్సరం | రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగు గ్రాంట్లు విరాళం ఎ.జి.ల పద్దుల ప్రకారం (రూ.కోట్లు) |
|---|---|
| 2004-05 | 473.05 |
| 2005-06 | 539.98 |
| 2006-07 | 654.97 |
| 2007-08 | 822.90 |
| 2008-09 ( వాస్తవాలు ) | 807.95 |

ఇ మరియు ఈ ) లేదండి . అదే ఆర్థిక సంవత్సరంలో లేదా అటు తరువాత ఆర్థిక సంవంత్స రంలో మంజూరు చేసిన ప్రయోజనం కోసం అందిన గ్రాంట్లను వినియోగించినందున ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఒక మాట చెప్పదలచాను, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి స్కీమ్‌వైజ్‌గా వస్తాయి. ఒక సంవత్సరం మొదలుపెడితే ఆ సంవత్సరంతో పూర్తి కాదు. ఈ సంవత్సరం రిలీజు చేస్తారు. ఒకవేళ రిలీజెస్ ఆలస్యమయితే అది వచ్చే సంవత్సరానికి క్యారి అవుతుంది. ఫిగర్స్ కరెక్ట్‌గా జూన్ 1 నుండి డిసెంబర్ 31 వరకూ ఉండదు. స్పిల్‌ఓవర్‌గా ఉంటాయి.

శ్రీ దాడి వీరభద్రరావు: మంత్రిగారి సమాధానంలో అన్‌స్పెంట్ లేదు. రికరింగ్ అవుతూఉంటుంద న్నారు. ఏ స్కీమ్స్, ఏ గ్రాంట్స్ ఏ విధంగా వచ్చాయనేది వివరంగా తెలియచేస్తే ఉపయోగకరంగా ఉంటుంది. వారి తాలుకు కృషి తెలుస్తుంది దానిని సర్క్యులేట్ చేయమనండి.

శ్రీ కె. రోశయ్య: మొత్తం కలిపితే 9వ పేజీలో సమాచారం ఉంది. డిఫరెంట్ స్కీమ్స్ ఉన్నాయి. వారు అడిగినట్లు సదరు కాపీని సర్క్యులేట్ చేస్తాను. నాకు అభ్యంతరం లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు: రెండవ ప్రశ్నకు సంబంధించి జెఎన్ఎన్‌యుఆర్ఎమ్.,కి సంబంధించి ప్రాధా న్యత వస్తుంది. 50 శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. 50 శాతం లోకల్ బాడీస్ స్టేట్ గవర్నమెంట్ రెండూ కాంట్రిబ్యూట్ చేయవలసిన అవసరం ఉంది. ఫస్ట్ ఫేజ్ క్రింద 10 శాతం ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం, త రువాత రాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూషన్ రిలీజ్ చేయాలి . ఆ విధంగా జెఎన్‌యుఆర్ఎం., శాంక్షన్ అయింది, కేంద్ర ప్రభుత్వం రిలీజ్ చేసిన మొత్తం ఎంత, దానికి మ్యాచింగ్ గ్రాంట్ రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఇచ్చింది, లోకల్ బాడీస్ ఎంత కాంట్రిబ్యూట్ చేశాయి, వివరంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : అధ్యక్షా, నేను చిన్న విషయం చెబు తాను. రాష్ట్రానికి సంబంధించిన విషయం, 30 సెకండ్స్ మాత్రమే సమయం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్: మీరు ఎక్కడో పాదయాత్రలు చేస్తారు. రూల్స్ అన్నీ మరచిపోయారు.

( అంతరాయం )

'టీ విరామ ' సమయంలో అడగండి.

శ్రీ కె. రోశయ్య: జెఎన్ఎన్‌యుఆర్ఎం., సెంట్రలీ స్పాన్సర్డ్ స్కీమ్ కాబట్టి సెంట్రల్ అసిస్టెంట్ అమల వుతున్న స్కీమ్. దీని ప్రకారంగా 2008-09 జెఎన్ఎన్‌యుఆర్ఎం., అలొకేషన్స్ రూ.1,250 కోట్లు, గవ ర్నమెంట్ ఆఫ్ ఇండియా రిలీజెస్ రూ.1,122.99 కోట్లు, కొంత వచ్చే సంవత్సరానికి ఉంటుంది. ఎక్కువ రిలీ జెస్ ఉన్నాయి. 2008-09 బడ్జెట్ ఎస్టిమేట్‌లో రూ.1,500 కోట్లు, 2008-09 రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో రూ.1,604 కోట్లు, 2009-2010 బడ్జెట్ ఎస్టిమేట్స్ రూ.1,500 కోట్లు .

శ్రీ దాడి వీరభద్రరావుః స్టేట్ గవర్నమెంట్ లోకల్ బాడీస్ మ్యాచింగ్ గ్రాంట్ లేక కొన్ని స్కీమ్స్ ఆగి పోయాయి. లోకల్‌బాడీస్ కాంట్రిబ్యూట్ చేయని పరిస్థితిలో ఉంది. స్టేట్ గవర్నమెంట్ కూడా వారికి అసిస్టెన్స్ ఇస్తారా?

శ్రీ కె. రోశయ్యః అలా కాదు. స్టేట్ గవర్నమెంట్ లోకల్ బాడీస్ ఇచ్చిన గ్రాంట్స్ డిఫరెంట్ హెడ్స్‌లో ఉంటాయి. జెఎన్ఎన్‌యుఆర్ఎం., ఇంప్లిమెంట్ చేసే సందర్భంలో కేంద్రం, రాష్ట్రం ఇచ్చే డబ్బు ఇస్తాయి. 10 శాతమో, 20 శాతమో లోకల్ బాడీస్ భరించాలి. కానీ దానిని ప్రభుత్వం ఇచ్చే పరిస్థితి ఉండదు. ప్రభుత్వం వేరే హెడ్స్ క్రింద ఇస్తున్నది. పర్‌క్యాపిటా ఇస్తాము. డిఫరెంట్ స్కీమ్స్ క్రింద ఇస్తాము. వారు రైజ్ చేయవల సిన రిసోర్సెస్ ఉంటాయి. ఈ స్కీమ్స్‌లో కూడా ఆ పర్సంటేజ్ కట్టవలసిన అవసరం లేదు. మేమే కడ తాము. మొత్తం భారం రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం కష్టం.

<u>తూర్పుగోదావరి జిల్లాలో మున్సిపల్ పార్కుల అభివృద్ధి</u>

ప్రశ్న నెం. 129 (2610)

శ్రీ గిడుగు రుద్రరాజు(తూర్పుగోదావరి) ;

గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. తూర్పుగోదావరి జిల్లా మున్సిపలు పరిమితులలో అనేక పార్కులు సాధారణ ప్రజలకు ఉపయోగకరంగా లేవన్న విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, ఆ వివరాలేమిటి, సదరు పార్కులను అభివృద్ధిపరచడం కోసం తీసుకోనున్న ప్రతిపాదిత చర్యలేమిటి?

మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి)

అ. తూర్పుగోదావరి జిల్లాలో ప్రస్తుతమున్న 92 మునిసిపలు పార్కులలో 59 మునిసిపలు పార్కులు ఉపయోగకరంగా ఉన్నాయి, 16 పార్కులు పాక్షికంగా ఉపయోగకరంగా వున్నాయి. మిగిలిన 17 మునిసిపలు పార్కులకు మరింత అభివృద్ధి, నిర్వహణ అవసరమవుతుంది.

ఆ. తూర్పుగోదావరి జిల్లాలోని పట్టణ స్థానిక సంస్థల పార్కుల కోసం రూ. 101.69 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

ఉ. 11.40

శ్రీ గిడుగు రుద్రరాజు ః అధ్యక్షా, పెరుగుతున్నటువంటి జనాభా, వాతావరణ కాలుష్యం, వాతావరణంలో వస్తున్నటువంటి భారీ మార్పులను దృష్టిలోకి తీసుకుంటే పట్టణాల్లోని ప్రజలు ప్రశాంతంగా, ఆరోగ్యంగా జీవించడం కోసం పార్కుల యొక్క ఆవశ్యకత చాలా ఉంది. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు

ప్రశాంత వాతావరణంలో జీవించడానికి పార్కుల యొక్క అవసరం ఎంతైనా ఉంది. మంత్రి గారు చెప్పినట్లు తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న 92 పార్కులకు రూ 101 లక్షలు కేటాయిస్తే సరాసరి ఒక్కొక్క పార్కు అభివృద్ధికి రూ.1లక్ష కూడా లేని పరిస్థితి ఉంది. ముఖ్యంగా, అసాంఘిక కార్యకలాపాలు పార్కులలో ఎక్కువగా జరిగే అవకాశం ఉంది కాబట్టి వాటి చుట్టూ ఫెన్సింగ్‌ను ఏర్పాటుచేయడం లేక ప్రహరీ గోడల నిర్మాణం చేయడం ,అదే విధంగా వాటి నిర్వహణను, మొక్కలు నాటడం మొదలైన కార్యక్రమాలను ప్రభుత్వమే చేపట్టాలని మంత్రి గారిని కోరుతున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్కులను మున్సిపాల్టీలే సెల్ఫ్‌గా డబ్బును ఏర్పాటుచేసుకోవాలా లేక రాష్ట్రప్రభుత్వమే నిధులిచ్చి మున్సిపల్ పార్కులను కాపాడటం జరుగుతుందా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. అదే విధంగా, ప్రతి మున్సిపాల్టీలో ఉన్న రిజర్వ్ సైట్స్ అన్యాక్రాంతం కాకుండ ఏమి చర్యలు తీసుకుంటున్నారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న 59 పబ్లిక్ ప్రదేశాలు, పార్కుల నిర్వహణకు జిల్లాలో ఉన్న పురపాలక సంఘాలన్నీ ఇప్పటికే రూ.154.75 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. వీటిలో కొన్ని పార్కులను కొంత మేరకు డెవలప్ చేయడం జరిగింది. 17 పార్కులను మాత్రం ఇప్పటి వరకు డెవలప్ చేయలేదు. ఈ 17 పార్కులను డెవలప్ చేయాలంటే రూ.402 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేయడం జరిగింది. పార్కులను ఏర్పాటు చేయడం, వాటిని నిర్వహణ చేసే బాధ్యత అక్కడున్న అర్బన్ లోకల్ బాడీస్‌కే ఉంటుంది తప్ప రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. అయితే, అనేక సందర్భాలలో మున్సిపల్ విభాగంలో ఉన్న స్థలాలన్నీ ఆక్రమణలకు గురవుతున్నాయని, రక్షణలేకుండా పోతుందని, మున్సిపల్ ఆస్తులు దుర్వినియోగం అవుతున్నాయని ప్రభుత్వ దృష్టికి రావడం జరిగింది. మున్సిపల్ స్థలాలకు కాని, మున్సిపల్ ఆస్తులకు కాని భద్రత కల్పించే ఆలోచన గత ప్రభుత్వాలు ఏనాడు చేయలేదు. ప్రస్తుత ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత 2008-09 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌లో రూ.10 కోట్లను ఖర్చు పెట్టడానికి నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ఉన్న దాదాపు 1103 మున్సిపల్ పార్కులన్నింటికి కూడా ప్రహరీ గోడలు కట్టి గేట్లను ఏర్పాటుచేసి తద్వారా మున్సిపల్ స్థలాలను రక్షించుకోవడం కొరకు రూ.10 కోట్లు విడుదల చేయడం జరిగింది. ఆ దామాషాలోనే తూర్పు గోదావరి జిల్లాకు కూడా రూ.101 లక్షలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా వాటి యొక్క నిర్వహణను సంబంధింత మున్సిపాల్టీలే చూచుకోవాల్సిన అవసరముంది. ఈ సంవత్సరం కూడా మున్సిపల్ శాఖలోని పురపాలక సంఘాలలో ఉన్న పార్కులను, స్థలాలను రక్షించుకోవడానికి అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

## రెండవ జాయింటు కలెక్టరు నియామకం

ప్రశ్న నం.130 (2778)

సర్వశ్రీ / శ్రీమతి మల్లుల లక్ష్మీనారాయణ (పశ్చిమగోదావరి), సిద్ధ రాఘవరావు (అసెంబ్లి), నన్నపనేని రాజకుమారి (అసెంబ్లి), దాడి వీరభద్రరావు;

గౌరవనీయులైన రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) ప్రతి జిల్లాకు సెకండ్ జాయింట్ కలెక్టర్‌ను నియమిస్తున్న విషయం వాస్తవమేనా;
ఆ) ఈ పదవులు ఐఏఎస్ అధికారులకు సంబంధించినవేనా;
ఇ) అయితే, వారికి కేటాయించాలని ప్రతిపాదించిన విధులు ఏమిటి?

రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):

అ) అవునండీ. రంగారెడ్డి జిల్లా మినహా ప్రతి జిల్లాలోను నాన్-కేడర్ అడిషనల్ జాయింట్ కలెక్టర్ పదవిని ఏర్పాటు చేసే ప్రతిపాదన పరిశీలనలో ఉంది.
ఆ) లేదండీ.
ఇ) వారికి అప్పగించే బాధ్యతల ప్రతిపాదనలు కూడా పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ : అధ్యక్షా, జాయింట్ కలెక్టర్లకు పని భారం పెరగడం వల్ల ప్రభుత్వ కార్యక్రమాలు నత్తనడక నడుస్తున్నాయి కాబట్టి ఈ సమస్య అధిగమించడానికి ప్రతి జిల్లాకు రెండవ జాయింట్ కలెక్టర్‌ను నియమించబోతున్నామని ముఖ్యమంత్రి గారు జనవరి,2008 న ప్రకటించడం జరిగింది. అదే సందర్భంలో ముఖ్యకార్యదర్శి, రెవెన్యూ శాఖ వారిని రెండవ జాయింట్ కలెక్టర్‌ను నియమించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించినా ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు. మంత్రి గారేమో తమ సమాధానంలో పరిశీలనలో ఉందని తెలియచేయడం జరిగింది. అయితే, నేరుగా జాయింట్ కలెక్టర్లను నియమించడం వల్ల సర్వీసు రూల్సుకు సంబంధించి కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉండడంతో దీనిని ప్రక్కన పెట్టినట్లు వచ్చిన సమాచారం వాస్తవమేనా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అయితే, ఇటీవల 28.06.2009 న 15 రోజుల్లో జాయింట్ కలెక్టర్లను నియమిస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రమాకాంత్ రెడ్డి గారు ప్రకటించడం జరిగింది. మంత్రి గారేమో పరిశీలనలో ఉందని సమాధానం చెప్పారు. ప్రభుత్వ అధికారులేమో 15 రోజులలో నియమిస్తామని జూన్ మాసంలో ప్రకటించడం జరిగింది. ప్రభుత్వ నిర్ణయాలు మంత్రివర్యులకు తెలియకుండా జరుగుతున్నాయా? రెండవ జాయింట్ కలెక్టర్లను ఎప్పటిలోపు నియమిస్తారనే దానిని స్పష్టంగా తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్థాయిలో తీసుకొనే నిర్ణయం కాదు ఇది. క్యాబినెట్‌కు రావలసి ఉంటుంది. మంత్రిమండలికి తెలియకుండా నిర్ణయం తీసుకునే ప్రసక్తే లేదు. కొత్త పోస్టులను క్రియేట్ చేసేటప్పుడు అనేక విషయాలను పరిగణలోకి తీసుకోవలసి ఉంటుంది కాబట్టి రెండవ జాయింట్ కలెక్టర్‌గా రెవెన్యూ డిపార్ట్‌మెంట్ నుండి తీసుకుందామని ఒక ప్రతిపాదన కూడా అధికారుల నుండి వచ్చింది.

మిస్టర్ చైర్మన్ : ప్రధాన కార్యదర్శి గారు ప్రకటించారని గౌరవ సభ్యులు చెపుతున్నారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంటర్ ప్రెటేషన్ అలా చేసుకుంటున్నారు. ప్రధాన కార్యదర్శి కాని, కార్యదర్శి కాని ప్రభుత్వం తరపున మాట్లాడతారు. అంత మాత్రం చేత మంత్రులకు తెలియకుండా చేశారా అంటే ఎలా? ప్రతిపాదనలు అయితే క్యాబినెట్‌కు తప్పనిసరిగా రావాలి. నాన్-కేడర్ కు

సంబంధించి కొత్త పోస్టులను క్రియేట్ చేసినప్పుడు గ్రూప్-1 సర్వీసు నుండి తీసుకుంటారు. గ్రూప్-1 సర్వీసు నుండి తీసుకునేటప్పుడు ఒక రెవెన్యూ డిపార్ట్‌మెంట్ నుండి మాత్రమే తీసుకోవడమా, ఇతర డిపార్ట్‌మెంట్ల నుండి కూడా తీసుకోవడమా అనేది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఇతర డిపార్ట్‌మెంట్స్ వాళ్లు కూడా మాకు అలాంటి అవకాశం ఇవ్వమని అడుగుతున్నారు. ఐ.ఏ.ఎస్.లుగా ఇతర డిపార్టుమెంట్స్ నుండి తీసుకుంటున్నారు కాబట్టి నాన్-కేడర్‌కు ఇవ్వడానికి ఏమిటి అభ్యంతరమని అడుగుతున్నారు. ఇలాంటి నిర్ణయాలు తీసుకునేటప్పుడు ప్రభుత్వం అన్ని అసోసియేషన్ల అభిప్రాయాలను తీసుకోవాలి. రెండవ జాయింట్ కలెక్టర్లను తీసుకోవాలనే ఇన్-ప్రిన్సిపుల్ డెసిషన్ అయితే తీసుకోవడం జరిగింది. కాకపోతే అన్ని విషయాలను పరిశీలన చేసి తీసుకోవలసి ఉంటుంది. కన్సిడరేషన్ అన్నా, మీ అభిప్రాయం అన్నా, మా అభిప్రాయం అన్నా అందరూ చెప్పేది ఒకటే కాబట్టి తప్పని సరిగా ఈ వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. ఏర్పాటు చేసే సమయంలో ఇలాంటి చిన్న చిన్న విషయాలను క్లారిఫై చేసుకొని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని తెలియచేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, రెండవ జాయింట్ కలెక్టర్లను తీసుకోవడమనేది స్వాతంత్ర్యానంతరం గత 60 సంవత్సరాలుగా లేని ఆనవాయితీని ప్రవేశపెడుతున్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి ఐ.ఏ.ఎస్ అధికారులకున్న పవర్స్‌ను డైల్యూట్ చేయడానికి ఈ పద్ధతిని ప్రవేశపెడుతున్నారా అనే అనుమానం వస్తోంది. ఎందువల్ల అంటే, రెండవ జాయింట్ కలెక్టర్లగా నాన్-కేడర్ వాళ్లను తీసుకొనే ప్రతిపాదన సమంజసంగా లేదు. ఐ.ఏ.ఎస్ కేడర్‌కు సంబంధించిన వాళ్లు అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌లో ఉంటే దానికి ఒక క్రెడిబిలిటి ఉంటుంది. ఐ.ఏ.ఎస్ కేడర్ వాళ్ళు ఏమైనా మన మాట వినే పరిస్థితిలో లేకపోయినా నాన్-కేడర్ వాళ్లు అయితే మన చెప్పుచేతలలో ఉంటారనే అభిప్రాయంతో నాన్-కేడర్‌ను క్రియేట్ చేసి కలెక్టర్లను, జాయింట్ కలెక్టర్లను డైల్యూట్ చేసే విధానానికి మీరు నాంది పలుకుతున్నారనే అనుమానం ఉంది.

మిస్టర్ చైర్మన్ : వీరభద్రరావు గారూ, డైల్యూట్ అని ఎందుకు అనుకొంటున్నారు. డ్యూటీస్ అని అనుకోవచ్చు కదా.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ప్రస్తుతం డ్యూటీస్ అని చెపుతారు. తరువాత కలెక్టర్ల డ్యూటీలన్నింటిని కూడా నాన్-కేడర్ వాళ్లకు అప్పగించే ప్రమాదం ఉంది. ఇది ఇక్కడితో ఆగదు. ఇది మిస్-యూజ్ చేసే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఈ పద్ధతి ప్రవేశపెడతామంటే మాకు సంతోషమే కాని రెండవ జాయింట్ కలెక్టర్లను నియామకం చేసే పరిస్థితి వస్తే మాత్రం దీనిని ఐ.ఏ.ఎస్ కేడర్‌కే పరిమితం చేస్తారా అని ఈ సందర్భంగా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలో ప్రభుత్వ కార్యక్రమాలన్నింటిని డీటయిల్డ్‌గా చర్చించినప్పుడు అన్ని చోట్ల నుండి ఒక అభిప్రాయం వచ్చింది. స్వాతంత్ర్యానంతరం గత 60 సంవత్సరాల కాలం నుండి జరగనటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులు రావడం ద్వారా వాటిని జిల్లాల్లో అమలుపరచడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ విధులు, బాధ్యతలను చూసినప్పుడు సమర్థవంతంగా ఇన్ని విధులకు హాజరు కావడం కలెక్టర్లకు, జాయింట్ కలెక్టర్లకు సాధ్యం కావడం లేదనే ఉద్దేశంతో రెండవ జాయింట్ కలెక్టర్లను నియమించుకొని కొన్ని బాధ్యతలు అతనికి అప్పగించాలనే ప్రతిపాదన వచ్చింది. తద్వారా వచ్చిన ప్రతిపాదనకు ఐ.ఏ.ఎస్ కేడర్ వాళ్లనే నియమించాలని ప్రభుత్వం పరిశీలించినప్పుడు

రెండవ జాయింట్ కలెక్టర్లుగా తగినంత మంది ఐఏఎస్ కేడర్ వాళ్ళు ఆంధ్రప్రదేశ్‌లో లేనందున ప్రత్యామ్నాయంగా అదనపు జాయింట్ కలెక్టర్లగా నాన్–కేడర్ వాళ్లను తీసుకోవాలనే ప్రతిపాదనలు వచ్చాయి. రంగారెడ్డి జిల్లాలో ఇప్పటికే జాయింట్ కలెక్టర్ (2) అనే పద్ధతి కొనసాగుతుంది. ఐఏఎస్ వాళ్లు దొరకక ఇతర జిల్లాల్లో అదనపు జాయింట్ కలెక్టర్లగా నాన్–కేడర్ వాళ్లను తీసుకోవాలని నిర్ణయించుకున్నాం తప్ప దీనిలో మరే విధమైన దురుద్దేశం లేదు.

ఉ. 11.50

పనికి ఆహార పథకం క్రింద ఒక్కొక్క జిల్లాకు దాదాపు నాలుగైదు వందల కోట్ల రూపాయలు ఇవ్వవలసి వస్తోంది. అలాగే వెల్ఫేర్‌కు సంబంధించి, ల్యాండ్ ఎక్విజిషన్‌కు పెద్దమొత్తంలో కాంపెన్సేషన్ ఇవ్వవలసి వస్తోంది. ఇవన్నీ టైం టు టైం మానిటరింగ్ చెయ్యడమనేది కొంచెం వర్క్‌లోడ్‌తో కూడుకుని ఐఏఎస్ ఆఫీసర్లకు సరిపోవడం లేదు. కొన్ని బాధ్యతలు కలెక్టర్లనుండి తీసి జాయింట్ కలెక్టర్లకు, అక్కడనుండి అడిషనల్ జాయింట్ కలెక్టర్లకు ఇవ్వడం జరుగుతుంది. ఓవరాల్ సూపర్‌విజన్ కలెక్టర్లకు ఉంటుంది. ఏ జాయింట్ కలెక్టరు ఉన్నా పర్యవేక్షణ కలెక్టరు చెయ్యవలసిందే. అందులో ఎటువంటి అనుమానము లేదు. దీనివల్ల మరింత సమర్థవంతంగా, వేగవంతంగా పనులు చేయడానికి అవకాశముంటుందని ప్రభుత్వం భావించడం జరుగుతున్నది.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, గతంలో అడ్మినిస్ట్రేషన్ రిఫామ్స్ మీద ఉపేంద్ర కమిటీ వంటి కమిటీలు చాలా వచ్చాయి. వారంతా ఐఏఎస్ ఆఫీసర్ల సంఖ్య చాలా ఎక్కువగా ఉన్నది. దానివల్ల కరస్పాండెన్స్ ఎక్కువవుతుంది, జాప్యం పెరుగుతుంది, కాబట్టి వారిని జిల్లాలకు పంపిస్తే పని మానిటరింగ్ బాగా జరిగే అవకాశముంటుంది అని అభిప్రాయపడ్డారు. ఆ రకంగా మీరు చేస్తే ఎఫెక్టివ్‌గా ఉంటుంది గానీ ప్రతి జిల్లా ఆఫీసరుకు ఒక అడిషనల్ ఆఫీసరును పెడతామా? కలెక్టరుకు వర్క్‌లోడ్ పెరిగిందని, సెకండ్ కలెక్టరును పెడతారా? డిస్ట్రిక్ట్ కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లుగా ఐఏఎస్ ఆఫీసర్లను నియమించాలని మా డిమాండ్. దాన్ని పరిశీలన చేస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఒరిజినల్‌గా ప్రభుత్వ ఆలోచనలకు తగ్గట్లుగానే పెద్దలు వీరభద్రరావుగారి సజెషన్ ఉంది. కానీ ఇది ప్రాక్టికల్ ప్రాబ్లెమ్ చెప్పాను. జాయింట్ కలెక్టరుగా వచ్చే ఐఏఎస్ క్యాడర్ స్ట్రెంగ్త్ ఆమధ్యకాలంలో లేదు. అసలు మొదట ఐఏఎస్ క్యాడర్ వాళ్లను వెయ్యాలనే ప్రతిపాదనతోనే ఇది మొదలయ్యింది. పరిస్థితుల దృష్ట్యా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయినా ఫైనల్ డెసిషన్ తీసుకునేటప్పుడు వారుచెప్పిన విషయం కూడా దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది.

## <u>స్వల్పవ్యవధి ప్రశ్నలు</u>

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 130 ఎ (23-ఆర్)

సర్వశ్రీ ఐలాపురం వెంకయ్య (కృష్ణా), కె.ఎస్. లక్ష్మణరావు (కృష్ణా, గుంటూరు), చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం);

గౌరవనీయులైన మార్కెటింగ్, గిడ్డంగుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ;

అ) కృష్ణా జిల్లాలోని సుబాబుల్ రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవమేనా;
ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలు ఏమిటి?

మార్కెటింగ్, గిడ్డంగుల శాఖ మంత్రి (శ్రీ సి. దామోదర రాజనర్సింహ) ః

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఇల్లాపురం వెంకయ్య ః అధ్యక్షా, కృష్ణాజిల్లాలో సుబాబుల పంటను మూడు, నాలుగు సంవత్సరాలనుండి కొన్ని వేల ఎకరాలలో ఎక్కువగా వేస్తున్నారు. ఇదివరలో రూ.1600, 1700లు ఇస్తే, ఇప్పుడు రూ.850లు ఇస్తున్నారు. రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మొన్నీమధ్య నందిగామ వెళ్లినప్పుడు రైతులు నా దగ్గరకు వచ్చి రేటు విషయమై చాలా ఇబ్బందిపడుతున్నట్లు నా దృష్టికి తీసుకువచ్చారు. ఆ విషయంలో సరైన రేటు ఇప్పించి రైతులను ఆదుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు ః అధ్యక్షా, కృష్ణాజిల్లాలో ఒక లక్షా ఇరవై వేల ఎకరాలలో దాదాపు 70 వేలమంది రైతులు సుబాబుల పంటను వేస్తున్నారు. గతంలో టన్నుకు రూ.1600లు ఉండేది ఇప్పుడు రూ.800-850లు ఉంటోంది. మీద్వారా మంత్రిగారిని మూడు విషయాలు అడగదల్చుకున్నాను. మొదటిది సుబాబుల రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? రెండవది మార్కెట్ యార్డులకు మార్కెటింగ్ రివాల్వింగ్ ఫండ్ ద్వారా ఏదైనా నిధులు సమకూర్చి వాటిని కొనడానికి ప్రయత్నం చేస్తారా? మూడవది, మంత్రిగారు 24,26 తారీఖులలో మీటింగ్ పెడుతున్నారని తెలిసింది. అది ఎంతవరకు వాస్తవం? 24 న ఇండస్ట్రీ తోను, 26న అక్కడ ఉండే ఎమ్ఎల్ఏలతోను, రైతులతోను పెడతామని అంటున్నారు. దయచేసి ఆ సమావేశానికి ఆ జిల్లాకు చెందిన శాసనమండలి సభ్యులను కూడా పిలవాలని కోరుతున్నాను. ఈ మూడు అంశాలకు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య ః అధ్యక్షా, గత సంవత్సరం సుబాబు పంట ఎంత పెరిగింది? ఈ సంవత్సరం ఎంత పెరిగింది? పెరుగుదలకు కారణమేమిటి? రైతులు వరిని వదిలిపెట్టి సుబాబులకు ఎందుకు వస్తున్నారో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి. దామోదర రాజనర్సింహ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకయ్య గారు కృష్ణాజిల్లాకు సంబంధించి సుబాబు రైతులకు సరైన రేటు లభించడం లేదని ఆవేదన పూర్వకంగా తెలియచేశారు. లక్ష్మణరావుగారు మూడు ప్రశ్నలు వేశారు. అలాగే శ్రీ చుక్కారామయ్యగారు కూడా ప్రశ్నించారు. సుబాబులు, యూకలిప్టస్ అనేవి ఈ రాష్ట్రంలో సుమారు 5 లక్షల ఎకరాలలో పండుతున్నది. ముఖ్యంగా ప్రకాశం, గుంటూరు, ఖమ్మం జిల్లాలలో ఈ పంట పండుతున్నది. Subabulu is a notified commodity, but it is not a

regulated commodity like sugarcane. 1999లో మొదటిసారి ప్రకాశం జిల్లా యంత్రాంగం పేపర్‌మిల్స్ మేనేజ్‌మెంట్‌ను, రైతు సంఘాలను కూర్చోబెట్టి ఒక అవగాహన ఒప్పందాన్ని కుదిరించింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రేటు పెంచే విధంగా ప్రకాశం జిల్లా యంత్రాంగం నిర్ణయం తీసుకున్న తరువాత ఈ నాడు సుబాబులకు సంబంధించి మెట్రిక్ టన్నుకు రూ.1600లు, యూకలిప్టస్‌కు సంబంధించి రూ.1550లు నిర్ణయించడమైనది. కానీ గౌరవ సభ్యులు ఇందాక ఇంత మొత్తంలో రైతులకు రావడం లేదు, ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. 2008 సంవత్సరంలో ముఖ్యమంత్రిగారివద్ద సమావేశం జరిగింది, ఆన్‌లైన్‌లో పేమెంట్ జరగాలని, మధ్యదళారీల ప్రమేయాన్ని నిర్మూలించాలని చర్చకు వచ్చింది. రివాల్వింగ్ ఫండ్‌ను ప్రతి ఒక్క ఏఎమ్‌సిలో రీఇంట్రడ్యూస్ చెయ్యాలనే అంశం ప్రస్తావనకు వచ్చింది.

మ. 12.00

అధ్యక్షా, సుబాబుల రేటుకు సంబంధించి రైతులు ఇబ్బంది పడుతున్న అంశంపైన, 2006వ సంవత్సరం తరువాత రివాల్వింగ్ ఫండ్, దీనితోపాటు మానేజ్‌మెంట్ వారు ఇస్తున్న రూ.10 లక్షల బ్యాంక్ గ్యారంటీ కూడా సరిపోవడం లేదని రైతులంటున్నారు. కావున బ్యాంక్ గ్యారంటీని రూ. 10 లక్షల నుంచి కోటి రూపాయలకు పెంచాలి, దానికి సమానంగా రివాల్వింగ్ ఫండ్‌ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి కూడా ఉంది. అందుకు ఈనెల 26, 24వ తేదీల్లో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నాము. దానికి గౌరవ సభ్యులందరినీ కూడా ఆహ్వానిస్తామని, తమ ద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 130–బి (23–ఎక్స్)

శ్రీ చేరుపల్లి సీతారాములు;

గౌరవనీయులైన వైద్య విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) నల్గొండ జిల్లా, బీబీనగర్ గ్రామ పంచాయతీలోని రంగాపురం వద్ద నిమ్స్ విశ్వ విద్యాలయం పనులు మందకొడిగా జరుగుతున్న విషయం వాస్తవమేనా ;
ఆ) అయితే, అందుకు గల కారణాలేమిటి ;
ఇ) ఈ పనులు ఎప్పటిలోగా పూర్తవుతాయి?

వైద్య విద్యా శాఖ మంత్రి (శ్రీ పి. సుదర్శన్ రెడ్డి):

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ) ఈ పనులు సుమారు మరో ఆరు మాసాలలో పూర్తవుతాయి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, నల్గొండ జిల్లా, బీబీనగర్ గ్రామ పంచాయతీలోని రంగాపురం వద్ద నిమ్స్ విశ్వ విద్యాలయం పనులు మందకొడిగా జరుగుతున్న విషయం వాస్తవమేనా అన్న ప్రశ్నకు మంత్రిగారు లేదండీ అని సమాధానం ఇచ్చారు. కారణమేమిటండీ అంటే ఉత్పన్నం కాదన్నారు. ఎప్పటిలోగా పనులు పూర్తవుతాయంటే, 6 నెలలకు అవుతుందన్నారు.

(సభలో నవ్వులు)

పత్రికలలో ఆగిన నిమ్స్ పనులు వేగవంతమనియేనా అని పత్రికలలో వచ్చింది. ముఖ్యమంత్రిగారు 2009, ఫిబ్రవరి 22వ తేదీన పనులు కొన్ని అసంపూర్తిగా ఉన్నా, ప్రారంభోత్సవం చేశారు, చాలా సంతోషం. కానీ 15 రోజులలో ఔట్ పేషెంట్ వార్డ్‌ని మేము ప్రారంభం చేస్తామని ముఖ్యమంత్రిగారు ఆ సభలో వాగ్దానం చేశారు, ఈ విషయం వాస్తవమేనా, ఎప్పటివరకూ అవుట్ పేషెంట్ వార్డుని ఏర్పాటు చేస్తారు, ఈ విశ్వ విద్యాలయానికి అవసరమయ్యే నిధులు ఎంత, రిలీజయ్యే ఫండ్ ఎంత, ఎంతవరకూ ఖర్చు పెట్టారు, ఎప్పటివరకూ పూర్తి చేస్తారని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మరింతగా ఆసుపత్రి అభివృద్ధి చెయ్యాలనే ఉద్దేశ్యంతో 2005వ సంవత్సరంలో నల్గొండ జిల్లా, బీబీనగర్ గ్రామ పంచాయతీలో సుమారు 161 ఎకరాల స్థలంలో ప్రారంభించడం జరిగింది. ఇందులో కొన్ని ప్రైవేటు భూములు తీసుకుంటే, కొన్ని కోర్టులలో ఉన్నాయి. కోర్టులో రెండు సంవత్సరాలు ఆలశ్యమయింది. 2008వ సంవత్సరంలో కోర్టు క్లియరెన్స్ ఇచ్చినతరువాత, ఈ 100 కోట్ల రూపాయలను ఈ ప్రాజెక్టును ఒక సంవత్సరంలోనే 8 లక్షలు పెట్టి స్క్వేర్‌ఫీట్స్ కన్‌స్ట్రక్షన్ చేశారు. ఎలక్షన్ల టైములో, ఎలెక్షన్ కోడ్‌లో కొంచెం ఇబ్బందులు వచ్చి, పనులు కొంత ఆలశ్యమయిన మాట వాస్తవం. తిరిగి కాంట్రాక్టర్లు పనులు చేస్తున్నారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా రూ. 41 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో కూడా సుమారు రూ.38 కోట్లు ఇచ్చారు. ఈ విధంగా దీనిని ముఖ్యమంత్రిగారు కూడా డాక్టరు, పేదవారికి ఉపయోగపడే ఉద్దేశ్యంతో చేసినటువంటి ఈ ప్రాజెక్టు, ఎక్కడైనా కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు ఎదురవవచ్చు. ఇన్ని కోట్లతో పెద్ద ఎత్తున ఖర్చు పెట్టి ఇన్ని ప్రాజెక్టులు చేస్తున్నామంటే, సభ్యులు ఎప్పటిలోగా చేస్తారు... అనేటటువంటి విషయాలు కరెక్టు కాదు. ముఖ్యమంత్రిగారు నల్గొండ ప్రజలను దృష్టిలో పెట్టుకుని అవుట్ పేషెంట్ విభాగాన్ని ఏర్పాటు చేయమని ప్రజలు అడిగితే చేస్తామని చెప్పారు. కొన్ని పరిస్థితుల కారణంగా కొంచెం ఆలశ్యమవుతున్నది. ఆ ఇబ్బందులన్నింటిని తొలగించి, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వాగ్దానాలన్నీ ఏవైతే చెప్పారో అవన్నీ తప్పనిసరిగా చేస్తాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, నేను అడిగేదేమిటంటే, విశ్వవిద్యాలయానికి కావలసిన ఖర్చు ఎంత, ఎంత ఖర్చు పెట్టారు, ఎప్పటికి పూర్తవుతుంది.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, ఇప్పటివరకూ సుమారు రూ. 92 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాము. ఇంకా ఫంక్షనింగ్ కావడానికి సుమారు వందకోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. బహుశా ఇదంతా పూర్తి అవడానికి మరొక సంవత్సరం పట్టవచ్చు. అధ్యక్షా, ఇది 700 పడకల ఆసుపత్రి, ఇది పూర్తి కావడానికి మరికొంత సమయం పడుతుంది.

MR. CHAIRMAN : Now, Question Hour is over. Short Notice Questions are also completed. All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

A Copy in each of the 28th and 29th Annual Reports and Accounts of the Leather Industries Development Corporation of Andhra Pradesh Limited for the year 2000-2001 and 2001-2002, as required under Section 619-A (3) of the Companies Act, 1956, along with reasons for delay.

MR. CHAIRMAN: The House is adjourned for 10 minutes tea break.

(The House adjourned at 12.07 P.M. for tea break)

మ. 12.50

(టీ విరామనంతరం సభ తిరిగి మధ్యాహ్నం 12 గం. 52 ని.లకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌరవ ఛైర్మన్ ఉన్నారు)

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, మీ ద్వారా గవర్నమెంట్ యొక్క అటెన్షన్ డ్రా చేస్తున్నాను. నేను ఈ మధ్య ఖమ్మం జిల్లాలో 170 కి.మీ. మేర పాదయాత్ర చేసి వచ్చాను. రుద్రంపుర దగ్గర పెన్‌గడప అనే గ్రామస్థులు ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారు. అక్కడ గౌతమిఖని అనే ఒక ఓపెన్‌కాస్ట్ మైనింగును పది, పన్నెండు ఏళ్ల క్రితం ఓపెన్ చేశారు. అంతకు ముందు ఆ ఊర్లో ఉన్న అయిదు చెరువుల్లో నీళ్లు ఉండేవి. అయితే ఈ ఓపెన్‌కాస్ట్ వల్ల మొత్తం అయిదు చెరువులు డ్రై అయిపోయాయి. ఆ తర్వాత ఓపెన్‌కాస్ట్ నుండి తీసిన నీటిని ఆ చెరువుల్లో నింపడానికి పైపులు వేశారు. తద్వారా చెరువులను రీఛార్జ్ చేశారు కాని, సిల్ట్ వచ్చింది. దాని వల్ల ఆ అయిదు చెరువులు కూడా నిరుపయోగం అయిపోయాయి. వారు ప్రధానంగా మూడు సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఒకటి వ్యవసాయ యోగ్యమైన నీరు లేదు. రెండవది, డ్రింకింగు వాటర్ లేదు. మూడవది సింగరేణి కంపెనీ వాళ్లు చేస్తున్న బ్లాస్టింగు వల్ల వాళ్ల ఇళ్లన్నీ బీటలు వారాయి. కాబట్టి మీ ద్వారా గవర్నమెంట్‌ను రిక్వెస్టు చేసేది సింగరేణి కంపెనీ వాళ్లకు డైరక్షన్స్ ఇవ్వమని కోరుతున్నాను. ఏమిటంటే, రక్షిత మంచినీటిని సరఫరా చేయాలి, ట్యాంకులను డీసిల్టింగ్ చేయాలి, ఇళ్లు దెబ్బ తిన్న వారికి నష్టపరిహారం చెల్లించమంటూ ప్రభుత్వం సింగరేణి కంపెనీకి డైరక్షన్ ఇచ్చే విధంగా చూడాలని కోరుతూ, వారు ఇచ్చిన రిప్రజెంటేషన్‌ను మీకు పంపుతున్నాను.

(వినతిపత్రం గౌ.ఛైర్మన్‌కు అందచేయడమయింది)

## లఘుచర్చ

## రాష్ట్రంలోని కరువు పరిస్థితిపై చర్చ (కొనసాగింపు).

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ (కృష్ణా) : అధ్యక్షా, కరవు మీద చర్చించే అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, నిన్న నేను మాట్లాడిన తర్వాత, సాయంత్రం ముఖ్యమంత్రిగారు అధికారులతో ఒక సమీక్షా సమావేశం నిర్వహించి, కొన్ని నిర్ణయాలను వెలువరించారు. చాలా సంతోషం. కాని అవన్నీ ఏవో పై పైన

కంటితుడుపు చర్యలుగానే ఉన్నాయి. కరవుతో అల్లాడుతున్న ప్రజల్ని పూర్తి స్థాయిలో ఆదుకునే విధంగా లేవు. నిన్న కూడా ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ కరవు ప్రకటించకపోవడానికి ప్రధాన కారణం బ్యాంకులు ఋణాలు ఇవ్వవని చెప్పి అన్నారు. కాని గత సంవత్సరం రిజర్వు బ్యాంకు ఇచ్చిన తాజా మార్గదర్శక సూత్రాల ప్రకారం కరవు ఉన్నప్పటికీ కూడా రైతులకు మరలా ఋణాలు ఇవ్వవచ్చునని ఉంది. విపత్తు ప్రాంతాల్లోని వివిధ వర్గాలను మరింతగా ఆదుకోవాలని పునరుద్ఘాటిస్తూ రిజర్వు బ్యాంకు బ్యాంకులకు మార్గదర్శక సూత్రాలను జారీచేసింది. విపత్తు ప్రాంతాల్లోని రైతులు ప్రస్తుతం బ్యాంకులకు చెల్లించాల్సిన పంట ఋణాలతోపాటు, టర్మ్ లోన్లు వసూలు గడువు పెంచి, వారికి కొత్తగా ఋణాలు ఇవ్వాలి, పాత వారితోపాటు, కొత్త వారికి కూడా ఋణాలు మంజూరు చేయాలి, సహకార బ్యాంకుల్లోని సభ్యులకు ఋణాలివ్వాలి అని ఉంది. రెండవది, పంట ఋణాలతోపాటు, పశువుల కొనుగోలుకు, గొట్టపు బావుల మరమ్మతులు వంటి వాటికి కూడా దీర్ఘకాలిక, స్వల్పకాలిక ఋణాలు ఇవ్వాలి. రైతులకు ఋణాలు వేగంగా ఇవ్వాలి. ఇందుకోసం సర్కారు సహాయంతో ఋణాల మంజూరు శిబిరాలను నిర్వహించాలి. ఋణ గ్రహీత చెల్లింపు సామర్థ్యం, విపత్తు తీవ్రత ఆధారంగా ఋణాల రీషెడ్యూలు చేయాలని చెప్పి చాలా స్పష్టంగా రిజర్వు బ్యాంకు చెపుతూ, కరవు ప్రాంతాల్లో కూడా మరలా ఋణాలు రైతులకు ఇవ్వొచ్చుని చాలా స్పష్టంగా మార్గదర్శక సూత్రాలుంటే, మరి ముఖ్యమంత్రిగారు ఏ రకంగా ఈ విధంగా చెపుతున్నారని నేను సూటిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరుగుతున్నది అధ్యక్షా. పోనీ ముఖ్యమంత్రిగారు చెప్పిందే వాస్తవం అనుకుందాం. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంది కదా ! కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మార్గదర్శక సూత్రాలు మార్చుకోమని బ్యాంకులకు తగిన విధంగా సూచనలు ఇచ్చే అధికారం కేంద్రానికి ఉంది కదా ! ఆ విధంగా ఉన్న నిబంధనల్ని ఎందుకు మార్చరు? నిబంధనల పేరుతో ఈ రాష్ట్రంలో కరవుతో అల్లాడుతున్న ప్రజానీకాన్ని వారి మానాన వారిని వదిలేస్తే ఎలా అని చెప్పి అడుగుతున్నాను. అంతేకాకుండా ముఖ్యమంత్రి గారు చెప్పిందే వాస్తవం అనుకుంటే, దేశంలోని పది రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, మహరాష్ట్ర, బీహార్, అస్సాం, జార్ఖండ్ రాష్ట్రాలు కరవును ప్రకటించాయి. అక్కడ ఆ విధంగా కరవును ప్రకటించి, అనేక కరవు నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతోంది, మరి ఇక్కడ ఎందుకు ఆ విధంగా చేయరు? జార్ఖండ్ రాష్ట్ర ం కరవుతో అల్లాడుతున్న పేద ప్రజానీకానికి ఆహార పదార్థాలు సప్లయ్ చేయడానికి తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది. అంతేకాకుండా, మహరాష్ట్రలో రూ.357 కోట్లతో తాగునీటి పథకాలను చేపట్టడం జరిగింది. ఈ రకంగా వివిధ పథకాలను ఆ రాష్ట్రాలు అమలుచేస్తుంటే, మనం మాత్రం కుంటిసాకులు చెపుతూ ఇక్కడ ఉండటం జరుగుతోంది. నేను నిన్న కూడా చెప్పాను. కర్ణాటక లో 250 టి.ఎం..సి.ల మిగులు జలాలు ఉండటం చూసి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కృష్ణానదికి వాయనాలు ఇచ్చాడు. అయినా కూడా కర్ణాటకలో కరవు ఉందని చెప్పి, కర్ణాటకలో ఉన్న 25 జిల్లాల్లో 20 జిల్లాల్లో కరవును ప్రకటించడం జరిగింది. అట్లాగే మిగతా జిల్లాల్లో కూడా అక్కడ ఉన్న నిబంధనాలను సడలించి కరవును ప్రకటించేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తు ఉంటే, మన రాష్ట్రం ఇప్పటికి కూడా ఆ దిశగా ఆలోచించకుండా, పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తు ఏవేవో కుంటిసాకులు చెపుతూ వ్యవహారాన్ని సాగదీయటం చాలా సిగ్గుచేటు అయిన విషయం. అదేమని అడిగితే, మన ప్రభుత్వ యంత్రాంగం, మంత్రులు వేర్వేరు యాక్టివిటీస్‌లో ఉండటం జరుగుతోంది. నేలను నమ్ముకుని బతుకు సాగిస్తున్న రైతు కరవుతో అల్లాడుతుంటే, ఆ రైతును ఆదుకోవలసిన వ్యవసాయ శాఖ మంత్రి మేఘమథనంలో తేలియాడుతున్నారు. నేల విడిచి మేఘాలతో సాము చేస్తున్నారు. అదే విధంగా ఈ రాష్ట్ర ప్రజలను కన్నబిడ్డల్లాగా ఆదుకోవలసిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు వారిని ఆదుకోకుండా, ఆపరేషన్ ఆకర్ష పేరుతో ఆనందించడం జరుగుతోంది.

అదే విధంగా తాగునీరు లేకు రాష్ట్ర ప్రజలు అల్లాడుతుంటే, వారికి తాగునీరు అందించవలసిన ఆర్.డబ్ల్యూ.ఎస్. శాఖాధికారులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తూ, తాగునీటిని గ్రామాల్లో ఎలా అమ్ముకోవాలో చెప్పే విధంగా మినరల్ వాటర్ సప్లయ్ వంటి పథకాలను చేపట్టడం జరుగుతోంది. అదే విధంగా కరవుతో అల్లాడుతున్నటువంటి పేద ప్రజానీకాన్ని ఆదుకోవలసిన గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయితీరాజ్ శాఖ ప్రజలకు గ్రామీణ ఉపాధి హామి పథకం కింద ఎలా, ఏ విధంగా పనుల్ని అప్పజెప్పాలి, ఎలా ఆదుకోవాలని అని ఆలోచించకుండా, మండలానికి ఇంత అని చెప్పి, ఒక ఏభై లక్షలో, కోటి రూపాయాలో ఇచ్చి, రోడ్లు వేస్తాం, డ్రెయిన్లు వేస్తామని చెప్పి మరొక కొత్త కాంగ్రెస్ ఉపాధి హామి పథకాన్ని ఈ రాష్ట్రంలో ప్రవేశపెట్టడానికి గ్రామీణాభివృద్ధి శాఖ ప్రయత్నం చేస్తోంది అధ్యక్షా. ఈ రకంగా ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ శాఖలన్నీ కూడా వారి వారి స్వంత పథకాలను, స్వంత వ్యవహారాలు కొనసాగిస్తూ ఉంటే, కరవుతో అల్లాడుతున్న ఈ రాష్ట్ర ప్రజల్ని ఎవరు ఆదుకొంటారో చెప్పమని సూటిగా ప్రశ్నిస్తున్నాను.

అంతేకాకుండా, నేను అనుకుంటున్నాను ఈ రకంగా రాష్ట్ర ప్రజల పట్ల ఇంత పట్టించుకోనితనంగా, నిర్లక్ష్యతనంతో వ్యవహరించడానికి కారణం వారు గత ఎన్నికల్లో వీళ్లకు ఓట్లు వేయలేదని చెప్పి కోపంతోనో, కక్షతోనో, ప్రజల మీద వ్యతిరేకతతోనో ఇలా చేస్తున్నారేమో అని చెప్పి అనిపిస్తోంది. అంతేకాకుండా గతంలో కరవు వచ్చినపుడు మీరు చాలా పాదయాత్రలు అంటూ అనేకం చేశారు. కాని మీరు ప్రజలకు ఏమీ చేయలేదు. కాని ఆ రోజున ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ఎంతో చేశారు. 20 లక్షల మందికి కరవు ఫించన్లు ఇచ్చారు. అలాగే ఉచిత బియ్యం పంపిణీ చేశారు. తక్కువ నీరు ఉన్నా, సరిపడ నీటిని పొలాలకు ఇచ్చి, చక్కగా నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచి, ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా చేయడం జరిగింది. ఒకవేళ కరవును ప్రకటిస్తే, దాన్ని ఏ విధంగా మేనేజ్ చేయాలి అనే భయం కనుక మీకు ఉంటే, కరవును ఎలా ఎదుర్కోవాలో తెలియకపోతే, నేను మా చంద్రబాబునాయుడుకి రికమెండ్ చేస్తాను, మీకు ప్రయివేటు క్లాసులు పెట్టి తగిన శిక్షణ ఇవ్వమని....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, ఏ.సి. రూముల్లో కూర్చొని చెప్పడం కాదు, హైదరాబాద్‌లో కూర్చొని చెప్పడం కాదు. నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను., ముఖ్యమంత్రి గాని, మీ మంత్రులు కాని ఏ ఒక్కరైనా ఈ రాష్ట్రంలోని కరవు ప్రాంతాలను పర్యటించారా? పేద ప్రజనీకం యొక్క కంటి నీటిని తుడిచారా? నిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ప్రతిపక్షాలు రైతుల్ని అధైర్యపరుస్తున్నాయని ఏవోవో చెప్పారు. మరి మీరు ఎందుకు వాళ్లకు ధైర్యం చెప్పరు?

మ.1.00

మీరెళ్లి ఎందుకు ధైర్యం చెప్పరు? మీరు రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నారు, అదే అధికారంలో ఉన్నారు. అదే మా చంద్రబాబు నాయుడుగారు గారు వెళ్లి, ప్రతపక్ష నాయకులుగారు వెళ్లి ధైర్యం చెప్పిన దానికి కుంటి సాకులు చెప్పి తీవ్రంగా నిందించడం అనేది చాలా సిగ్గుచేటైన విషయం. ఆరోజు వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు పాద యాత్రలు చేసేటప్పుడు పల్లె కన్నీరు పెడుతుందని పాట పాడారు. నిజంగా ఈరోజు రాష్ట్రంలో పల్లెలు కన్నీరు పెడుతున్నాయి. నిజంగా మీకు దమ్ముంటే, ధైర్యముంటే, ఈరోజు రాష్ట్రంలో ప్రజలు ..... (ఈ సందర్భంలో మైక్ కట్ చేయబడింది.)

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : డా. ఎం.వి. రావుగారూ..

డా. ఎం.వి.రావు (నామినేటెడ్) : అధ్యక్షా, నాకు ఈ అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు చెబుతూ, మన రాష్ట్రమే కాకుండా దేశమంతానూ ఈ వర్షపాతం తేడాలున్నాయి. నేను కొన్ని బులెట్ పాయింట్స్ క్రింద కొన్ని పాయింట్స్ చెబుతాను. ఈరోజున మనకి ఈ వర్షం ప్రభావం వల్ల, కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని మనం చాలా బాధపడుతున్నాం. కాని, దీనికి మన దేశం మొదటి నుంచి అలవాటుపడి ఉంది. ప్రత్యేకంగా దీని గురించి చాలా బాధపడాల్సిన అవసరం కనిపించడం లేదు. ఎందుచేతనంటే శరద్ పవార్ గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం, ఒక కోటి టన్నులు బియ్యం there will be drop in the production అన్నారు. 1965-66 సంవత్సరంలో మనకు ప్రోడక్షన్‌లో కోటీ 70 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు డ్రాప్ అయ్యింది, తరువాత సంవత్సరం ఒక కోటి 50 లక్షలు, అన్నింటికంటే రీసెంట్‌గానూ.. 2001-02 లో 3 కోట్ల 80 లక్షల టన్నులు ఆహార ధాన్యాలు డ్రాపైయ్యింది. మన ప్రొడక్షన్‌లో, ఎంతలోటు అయినా మనం తట్టుకున్నాం. ఇటువంటివి అనేకసార్లు మనకు వస్తున్నాయి. మనకు కాంపిటెన్స్ ఉంది, అన్ని వసతులున్నాయి, దీనిని కూడా మనం ఓవర్ కం చేస్తామనే ఫుల్ కాన్ఫిడెన్స్ నాకుంది. We will over come it, there is no problem. But, in this, we have to follow some strategy. మన మంత్రివర్యులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం, ఏ ఏ జిల్లాల్లో scanty rainfall, excess rainfall లేకపోతే low rainfall, డిటేయిల్స్ అన్ని ఉన్నాయి కాబట్టి, దాని గురించి మాట్లాడను. మరి ముఖ్యంగా కావాల్సింది ఏమిటంటే, రైతుల ఆత్మ హత్యలన్నది, 25 మంది, 30 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని పేపర్లో చూస్తున్నాం. నా అనుభవం ప్రకారం నేను భారతదేశంలో ఉన్న రైతుల అన్ని వర్గాలతో కలిసి పనిచేసే అవకాశం ఉన్నప్పుడు, చుస్తా ఉండేవాడిని. The final conclusion is మన ఆంధ్ర రైతుకు మించిన రైతు భారతదేశంలో ఎవరులేరని నేనెంతో గర్వపడుతున్నాను. The best farmer in India is Andhra Farmer. అటువంటి వాళ్లు ధైర్యం కోల్పోయి, ఇలాగా ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటే.. నాకు చాలా విచిత్రంగా ఉంది. కాని, ఈ సమయంలో కూడానూ మనకి ఒక తృప్తికరమైన విషయమేమిటంటే, మనం లాస్ట్ ఇయిర్ ఈ సంవత్సరం ఎంతో సంతోషఫడ్డాం, ఎందుచేతనంటే, భారతదేశ హిస్టరీలో ఎప్పుడు లేనంత ప్రొడక్షన్ 23 కోట్ల టన్నుల ధాన్యం మనం అన్ని పంటలలోనూ పండించడం జరిగింది. మన ఆంధ్రరాష్ట్ర హిస్టరీలో first time 20 million tones food grain production చేశాం. మన గోడౌన్స్‌లో 58 మిలియన్ టన్నుల ఫుడ్‌గ్రెయిన్స్ ఉన్నాయి. 13 నెలల వరకు ఆహార బాధ్యత, ఆహారం గురించి మనం ఆలోచించవలసిన అవసరం లేదని, మన శరద్ పవార్ గారు చెప్పడం జరుతావుంది. ఇవన్నీ జరుగుతున్నప్పుడు, as far as human needs are concerned, there will be no shortage of food-grains. What we should care for is 'Cattle'. పాపం వాటిని తీసుకెళ్లి కసాయి దుకాణంలో అమ్మేయడం, లేకపోతే విడిచిపెట్టడం అనేది జరుగుతావుంది. మనకున్న మంచి బ్రీడ్స్ అన్ని పాడవకుండా ఉండటానికని I will give priority to Cattle and Fodder development. డ్రికింగ్ వాటర్ లేక చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. దానికి కూడా చాలా ప్రయత్నాలు చేస్తున్నారు, మినిస్టర్‌గారి అస్టేమెంట్లో ఉంది. High priority should be given to National Rural Employment Guarantee Scheme (NREGS). దీని ప్రకారం ఇప్పటివరకు మంత్రిగారి స్టేట్‌మెంట్లో చూస్తే, సుమారు 20 లక్షల మంది already employed under National Rural Employment Guarantee Scheme అని అన్నారు. This is a revolution. ఈ రివల్యూషన్ వల్ల I

am sure that ఆకలి చావులన్నీ తగ్గుతాయని నేను ఆశిస్తున్నాను. మనం ఇప్పుడు చేయవలసిన కర్తవ్యం ఏమిటంటే, వచ్చే సీజన్‌కి, రబీ సీజన్‌కి ఇప్పటినుంచే మనం తయారవ్వాలి. ఇప్పటివరకు ఆగస్టు అయిపోయిందండీ.. ఈ ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు ఏ పంటలు వేసుకోగలం, మళ్లీ రబీ సీజన్లో ఏ పంటలు వేసుకోగలం, దానికంతా ప్లానింగ్ చేసుకోవాలి. దానితోబాటు వచ్చే సంవత్సరం కూడా ఇటువంటి పరిస్థితి ఏర్పడితే, దానికి కూడా మనం తయార్రై ఉండాలి. దాని గురించి ఇప్పటినుంచే ప్లాన్ చేయాలి. దాని గురించి మన ఇండియాలో ఉన్న సైంటిస్ట్‌లందరినీ పిలిచి నేను మాట్లాడుతున్నాను. A plan has to be prepared for next Rabi season and this is what is saving India all these years. ఖరీఫ్ సీజన్‌లో ఎప్పుడూ ఇలా పంటలు దెబ్బతింటుంటాయి. మొక్కజొన్నగాని, జొన్నగాని, సజ్జలుగాని, వరిగాని, ఎప్పుడూ దెబ్బతింటున్నాయి. North India లో మాకు అడ్వాంటేజ్ ఏమిటంటే, గోదుమ బాగా పండించేవాళ్లం, గోదుమ పండించడం వల్ల 5 మిలియన్ టన్నుల నుంచి 80 మిలియన్ టన్నుల వరకు వచ్చాం. మనకు ఖరీఫ్‌లో ఏమైనా లాసుంటే, రబీలో మనం కాంపెన్‌సేట్ చేస్తున్నాం. అలాగే, రబీ ప్లాంటింగ్ మనం చాలా కేర్‌ఫుల్‌గా చేసుకోవాలి. పర్టికులర్‌గా గ్రామ్ ఇంతకుముందు మన ఆంధ్రరాష్ట్రంలో పండించేవాళ్లం కాదండీ.. ఇప్పుడు గ్రామ్ బాగా వచ్చేసింది. ప్రకాశం జిల్లాగాని, కడప, కర్నూలు ఇవన్నీ కూడా గ్రామ్ బాగా వచ్చేసింది. ఇప్పుడు ఇండియాలో నెంబర్ వన్ ఆంధ్రారాష్ట్రం, గ్రామ్ ప్రొడక్టివిటీలో, Maize is a future crop, దానికి కూడా చాలా ఎక్కువ ఆస్కారముంది. ఇంతకు ముందు నిజామాబాద్, కరీంనగర్ ఇక్కడ అనుకునేవాళ్లం, ఇప్పుడు ఆంధ్రరాష్ట్రంలో ప్రతిచోట మొక్కజొన్న మంచి హైబ్రీడ్ వెరైటీస్ ఉన్నాయండి. దీని మూలంగా ప్రొడక్షన్ డబల్ చేసుకోవచ్చు. అంటే ఈ ప్రత్యామ్నాయ పంటల గురించి కూడా మనం ఆలోచించి దానికి అనుగుణంగా, ఇప్పటినుంచే మనం సీడ్ తయారుచేసుకోవాల్సిన అవసరం ఉంది. తరువాత మన శాస్త్రవేత్తలతోటి package of practices, మీరు late sowings చేస్తున్నారని చెప్పారు, ఇన్ని విత్తనాలు ఇస్తున్నామన్నారు, కాని most important thing is, plant protection. Rabi sowings will create lot of problems like pest problems, disease problems. దానికి మనం ప్రిపేర్రై ఉండాలి.

చివరిగా నేను చెప్పేదేమిటంటే, మనం పండించిన పంట గింజలను ప్రొటెక్ట్ చేయలేకపోతున్నాం. ఇవ్వాళ కూడా పేపర్లో రాసారు. పంజాబ్‌లో15 లక్షల టన్నుల గోదుమలు స్టోరేజ్ సౌకర్యం లేక పాడైపోతున్నాయని రాశారు. మన రాష్ట్రంలో కూడా అలా జరుగుతా వుంది.

(ఈ సందర్భంలో "ఎఫ్‌సిఐలోనా.. బయటా.. అని గౌరవ సభ్యులు శ్రీ పాలడుగు వెంకటరావుగారు అడిగారు)

మొత్తానికీ.. అంటే వాళ్ల దగ్గర కూడా సరిపడినంత స్టోరేజ్ స్పేస్ లేదు. ఇప్పుడు 5 కోట్ల 80 లక్షల టన్నులు స్టోర్ చేయడానికి వాళ్ల దగ్గర స్టోర్ లేదు. మన రాష్ట్రంలో కూడా అది పెద్ద సమస్యగా ఉంది. మన గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా సెంట్రల్ గవర్నమెంట్‌కు రాసారు. Food Corporation of India should step in and take excess grains for storing. ఉన్న దానిని మనం కాపాడుకోకుండా ఏదో పండిస్తామంటే కుదరదు. ఉన్నదానికి హై-ప్రయారిటీ ఇచ్చి, మనం ప్రటెక్ట్ చేసుకోవాల్సిన అవసరముందని తెలుపుతూ నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : చుక్కా రామయ్య గారూ...

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, మీరు ఈ అవకాశమిచ్చినందుకు మొదట మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. గత వారం రోజులు నేను మా ఊళ్లోగడిపాను. మీరిచ్చిన వారం రోజుల సెలవులను ఉపయోగించుకొని మా ఊరికెళ్లాను. చాలామంది పాత స్నేహితులను కలవడం జరిగింది. కొంత మంది పంటలు వేసుకోలేదని బాధపడుతున్నారు. కొందరు పంటకు నష్టం వచ్చిందని బాధపడుతున్నారు. కొందరు చేసిన అప్పులను ఏట్లా తీర్చుకోవాలని బాధపడుతున్నారు. ఇలాంటి సమయంలో నేను చేసిన పని ఏమిటంటే, వారికి ధైర్యం చెప్పడమే నా యొక్క బాధ్యత అనుకున్నాను. భూమి ఏదైతే ఉన్నదో అక్కడకేదో రైతుగా నేను వెళ్లలేదు. ఒక టీచర్‌గా నేను వెళ్లానని మనవిచేస్తున్నాను. టీచర్ యొక్క మొదటి బాధ్యత ఏమిటంటే, స్టూడెంట్స్‌కు ఆత్మస్థైర్యం కల్పించాలి. అదేవిధంగా, రైతులకు ఆత్మస్థైర్యం కల్పించాలనే నా యొక్క మొదటి విజ్ఞప్తి. ఆత్మహత్యలు ఎక్కువ జరిగే అవకాశాలేర్పడుతున్నాయి కాబట్టి, అగ్రికల్చర్ ఆఫీసర్స్‌తో నా యొక్క మొదటి రిక్వెస్ట్, మీరు ఫ్యాంట్స్ వేసుకొని గ్రామాలకు వస్తున్నారు.. ప్రజలలో కలవలేకపోతున్నారు. ప్రజలలో కలిసే ప్రయత్నం చేయండి.. ప్రజలు ఎప్పుడైనా తమలో కలిస్తేనే తమ కష్టాలు చెప్పుకుంటారు గానీ.. ఆఫీసర్లకు ముందు నిల్చొనీ.. చేతులు జోడించుకొని తమ కష్టాలు చెప్పుకోరని మీకు మనవిచేస్తున్నాను.

మ. 1.10

ప్రజలను కలిసి వాళ్లకు ధైర్యం చెప్పండని వ్యవసాయ శాఖామంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. రెండవది, చాలా మంది రైతులు కూలీలైపోతున్నారు. కూలీలకు, భూమి లే ని వారికి ఉపాధి అవకాశాలు కల్పించారు. అందుకు మీకు అభినందనలు తెలుపుతున్నాను. వీళ్లు కూలీలు కాదు, కూలీలైపోయారు. వారి జీవితమంతా ఈ పంట మీదే ఆధారపడి ఉంటుంది. ఎవరినీ అడుక్కు తినే మనుషులు కాదు, ఉపాధి అడిగే మనుషులు కూడా కాదు. వీరి జీవితం అంతా పంట మీదనే అధారపడి ఉంటుంది. పంట పండక పోవడం వల్ల వాళ్లకు ఇబ్బంది వస్తుంది. అది గమనించాలని కోరుతున్నాను. కూలీలైన తరువాత కూడా ఏమీ చెయ్యలేని పరిస్థితిలో ఉన్నామని వాళ్లు చెప్పుకుంటున్నారు. వాళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వారికి సహాయం చెయ్యాలి. నేను టీచర్‌గా చెబుతున్నాను. పిల్లల యొక్క డ్రాప్ అవుట్ రేట్స్ తక్కువయ్యాయి. కాబట్టి కరవు కాలంలో ఏ స్కూల్‌లో చదువుతున్నా, గవర్నమెంట్ స్కూల్‌లో కాని, ప్రైవేట్ స్కూల్‌లో చదువుతున్నా కూడా ఫీజులు తీసుకోమని ప్రకటిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. రెండవది, ఆడపిల్లల విషయం. బట్టలు కుట్టించే పరిస్థితిలో వాళ్లు లేరు. ఆడపిల్లకు రెండు జతల బట్టలిస్తే బాగుంటుంది. ఆ విధంగా ఇస్తే డ్రాప్ అవుట్ రేట్ తక్కువ అవుతుందని మనవిచేస్తున్నాను. మూడవది, హాస్పిటల్స్ పరిస్థితి. గ్రామాలలో చిన్న చిన్న రోగాలు ప్రజలకు వస్తున్నాయి. వాళ్లందరూ మన దగ్గరున్న అపోలో హాస్పిటల్‌కి రాలేకపోవచ్చు. వారు బాధ పడుతున్నారు. అందువల్ల పి.హెచ్.సిలను స్ట్రెంగ్తెన్ చెయ్యండి. ఆ విధంగా చేసినట్లయితే దగ్గరున్న హాస్పిటల్స్‌లో వారికి మందులిచ్చే అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, కరవు కాలంలో అవుట్ అఫ్ ది వే, వెళ్లాలి. కేవలం అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ మాత్రమే కరవును ఎదుర్కొంటుందని అనుకోకండి. మొత్తం గవర్నమెంట్ అంతా కలిసి కరవును ఎదుర్కోవాలి. కేవలం అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కి అప్పగిస్తే మాత్రం రైతులకు ఆత్మస్థైర్యం కలగదని మనవి చేస్తున్నాను. ఇదివరకూ వచ్చిన కరవుకీ, ఇప్పుడు వచ్చిన కరవుకి తేడా ఉంది. ఇదివరకూ వచ్చిన కరవులో ఖరీఫ్ పంట మొత్తం నాశనం అవ్వలేదు. ఇప్పుడు ఖరీఫ్ పంట అంతా నాశనం అయ్యింది. దానిని దృష్టిలో పెట్టుకోండి. ఇప్పుడు రైతులు కొత్తగా వ్యవసాయం చేయబోతున్నారు. వారి దగ్గర పెట్టుబడి లేదు. ఇంట్లో ఖర్చులు కూడా ఆ విధంగా నే ఉన్నాయి. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మనం ఏ విధమైన సహాయం చెయ్యగలమో

ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ మనిషి నిన్నటి వరకూ యాచనకు అలవాటు పడలేదు. వాడు నా దగ్గరకు వస్తేనే నేను సహాయం చేస్తాను అనుకోకండి. ఆ మనిషి నిన్నటివరకూ మనకు అన్నం పెట్టాడు. కాబట్టి అతనికి మనం సహాయం చేస్తే, అతనికి ఆత్మస్థైర్యం కలుగుతుందని మనవిచేస్తున్నాను. నేను తెలంగాణాలోని చాలా బ్యాక్‌వర్డ్ ఏరియా నుండి వచ్చాను. మా దగ్గర గోదావరి, కృష్ణా కాలువలు లేవు. చెరువులు, కుంటల మీదనే ఆధారపడ్డాము. మీరు కాలువలు, పెద్ద పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తున్నారు. మైనర్ ఇరిగేషన్ గురించి మీ కాన్సన్‌ట్రేషన్ చాలా తక్కువగా ఉంది. కాకతీయుల కాలంలో ఈ పరిస్థితిని గమనించి చక్కటి ఇరిగేషన్ కెనాల్స్‌ని పెట్టారు. కుంటలు, కాలువలున్నాయి. ఏ కారణం వల్లో మరమ్మతులు సరిగ్గా జరగలేదు. కాబట్టి ప్రయారిటీ బేసిస్ మీద ఈ కాలువలను బాగు చేయడానికి శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. నేను ఇక్కడికి వచ్చిన తరువాత అడిగాను. కరవును ఎట్లా ఎదుర్కోగలమంటే, దీనిని మార్చలేమని అన్నారు. భూ మండలం యొక్క టెంపరేచర్ 0.6 డిగ్రీలకు పెరిగింది. వచ్చే కాలంలో 0.6 నుండి 1.5 డిగ్రీల ఉష్ణోగ్రత పెరగబోతుంది. నైరుతీ రుతుపవనాల అటాక్ అవుతున్నాయి. మృగశిర కార్తెలో మార్పు వస్తుంది. కార్తెలలోనే మార్పు వస్తుంది. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఎక్స్‌పర్ట్ బాడీని అపాయింట్ చెయ్యమని అడుగుతున్నాను. అగ్రికల్చర్ ఎక్స్‌పర్ట్స్‌ను పెట్టండి. భూమండలంలోని ఏ విధమైన మార్పులు వస్తున్నాయో, మారిన పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ పనులు ఎప్పుడు మొదలుపెట్టాలి, ఎప్పుడు సాగు చేసుకోవాలని రైతులకు సాంకేతిక పరిజ్ఞానం ఇచ్చినట్లయితే కరవును కాపాడిన వారమవుతాము. కరవు వచ్చిందని, రైతుకు సహాయం చేస్తామనే భావంతో కాకుండా, రైతు నిన్నటివరకూ మనకు అన్నం పెట్టాడు కాబట్టి, అతనిని ఆదుకోవాలనే భావంతో చెయ్యాలని, ఆ విధంగా చేస్తే రైతు మనకు అండగా నిలుస్తాడని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, ఈ కరవు రావడం దురదృష్టకరం. దీనిని ఎదుర్కోవడం అందరి బాధ్యత. కరవు కేవలం వ్యవసాయదారుడికే, రైతులకే అని అనుకుంటే మాత్రం చాలా పొరపాటు. ఈ కరవు ప్రభావం అన్ని వర్గాల ప్రజల మీద పడుతుంది. ఇది వాస్తవం. విత్తనాలు ఇచ్చారు. వాటిని చాలా మంది రైతులు వేశారు. వర్షాభావ ప్రభావం వల్ల అవి మొలకెత్తలేకపోవడం వల్ల చాలా నష్టం జరిగింది. వాటికి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తామనడం, కొత్త విత్తనాలిచ్చి వారిని ఆదుకుంటామని చెప్పడం మంచి మాటే. అదే విధంగా పెద్దలు చెప్పినట్లుగా కేవలం రైతులకు ధైర్యం మాత్రమే చెప్పడం కాదు. వారికి ఆర్థిక సహాయం చేయాలి. బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడమా లేక మరొక రకంగా చెయ్యడమా అనేది ఆలోచించాలి. రెండవది, జిల్లాలలోని మండలాలలో వ్యవసాయాధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేస్తే రైతులకు సహాయం చేసిన వారమవుతాము. రైతులకు సలహాలు ఇవ్వడానికి కూడా ఉపయోగపడుతుంది. ఇప్పుడు ఖరీఫ్ అయిపోయింది. రబీలో ఏ విధంగా ఉపయోగించుకోవాలో చెప్పేందుకు ప్రణాళిక చాలా అవసరం. కాబట్టి రైతులను ఆదుకోడానికి, ఇప్పుడున్న పరిస్థితులలో వర్షం పడకపోవడం వల్ల, వచ్చిన పరిస్థితుల వల్ల రబీలో ఏ విధంగా పంటను రక్షించుకోవాలో అన్న దాని పై ప్రణాళికను తయారు చేసి రైతులకు సహాయపడాలని కోరుతున్నాను. రైతులందరూ రాజశేఖర రెడ్డి గారు సహాయం చేస్తారని ధైర్యంతో ఉన్నారు. ఆ రకంగా ప్రభుత్వం ఖచ్చితంగా సహాయం చెయ్యాలని మంత్రులందరినీ కోరుకుంటూ మీరిచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలుపుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ జల్లి విల్సన్ (అసెంబ్లి) : అధ్యక్షా, రాష్ట్రంలో ఏర్పడినటువంటి తీవ్రమైన వర్షాభావం వల్ల కరవు ఏర్పడిందని అందరం అంగీకరిస్తున్నాము. రాష్ట్రంలో పడవలసిన సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షాలు

పడడం వల్ల ఈ కరవు వచ్చింది. అలాగే సాధారణంగా, సాగు అవ్వవలసిన వ్యవసాయ భూములు దాదాపు యాభై శాతం వరకే సాగు అవ్వడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. సకాలంలో కురవవలసిన వర్షాలు కురవకపోవడం వల్ల పునాస పంటలు దెబ్బతిన్నాయి. కృష్ణా, గోదావరి నదులలో సరైన నీరు లేకపోవడం వల్ల డెల్టా ప్రాంతాలకు వదలవలసిన నీటిని విడుదల చెయ్యడంలో సరైన పరిమాణాలు, ప్రమాణాలు పాటించడం లేదని తెలియవచ్చింది.

ము.1.20

ఇటువంటి పరిస్థితులలో పశువులకు పచ్చ గడ్డి లేదు. పాడి దిగుబడి తగ్గిపోతూ వుంది. ఉన్న వరిగడ్డి రేట్లు కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయి. తౌడు రేట్లు పెరిగిపోతున్నాయి. త్రాగునీటి సమస్య కూడా చాలా ఎక్కువగా పెరిగిపోతోంది. త్రాగునీటి సమస్య పశువులకూ, మనుష్యులకూ కూడా తీవ్రంగా ఏర్పడింది. కాని ఈ వాస్తవ పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో మన రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది.

మొట్టమొదట్లోనే మన ప్రధాని మన్మోహన్ సింగ్ గారు అన్ని రాష్ట్రాలకు చెందిన చీఫ్ సెక్రటరీలను పిలిపించి మీ రాష్ట్రాలలో వున్న కరువు పరిస్థితి మీద నివేదికలను త్వరగా పంపించండి, మేము సహాయం చేస్తామని స్వయంగా చెప్పడం జరిగింది. అట్లాగే ఈ రాష్ట్రంలో నెలకొని వున్న కరువు వాస్తవ పరిస్థితిని భారత కమ్యూనిస్టు పార్టీ తరపున మేము పరిశీలించిన తరువాతనే ప్రభుత్వానికి నిర్దిష్టమైన సూచనలు చేయడం జరుగుతోంది. నిన్న ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, కరువు వున్నదని, ఈ పరిస్థితిని ఎదుర్కోవాలని చెప్పడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు అటువంటి ప్రతిపాదన వచ్చినపుడు రాజకీయాలకు అతీతంగా ఈ రాష్ట్రాన్ని కరువు నుంచి కాపాడుకోవడానికి మనమందరమూ ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. ఇప్పటికే వున్న పునాస పంటలను వేసుకున్న రైతు రూ.5000 ఖర్చు పెట్టి, పంట ఎండిపోయి నష్టపోయిన పరిస్థితి వుంది. ఈ మోతాదులోనే రైతుకు రూ.5000 నష్టపరిహారంగా ఇచ్చి ఆదుకోవాలి.

ఈవాళ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైన పరిస్థితి వుంది. రైతుకు పొలం వున్నా ఏమీ చేసుకోలేని పరిస్థితి వుంది. అట్లాగే రైతు కూలీలకు ఉపాధి దొరకని పరిస్థితి వుంది. అట్లాగే వీరిద్దరి మీదా ఆధారపడిన, ఇంకా ఇతరత్రా చేతి వృత్తుల మీద ఆధారపడిన వారి పరిస్థితి అగమ్యగోచరంగా వుంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని చాలా సక్రమంగా అమలు చేయవలవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుంది. కేంద్రం నుంచి ఎక్కువ నిధులు రాబట్టుకుంటూ, 90 శాతం నిధులు మనకు అదనంగా వస్తాయి కాబట్టి, ఆ విధంగా కేంద్రం నుంచి నిధులను రాబట్టి కరువును ఎదుర్కోవలసిన అవసరం వుంది. పచ్చగడ్డి పశువులకు లేదు. దానిని పెంచడానికి గాను గ్రామాలలో సాముదాయకమైన భూములను అభివృద్ధి చేసి, పచ్చగడ్డిని పెంచేందుకు నీటి తొట్టెలను ఏర్పాటు చేయాలి.

కరువు సాకుతో గ్రామాలలో వున్న గ్రామీణ నీటి సరఫరా పథకాలన్నిటినీ బాగు చేయించుకుని, వాటిని తిరిగి పనిలోకి తీసుకురావలసిన అవసరం వుంది. గ్రామ సీమలలో వేసవిలో బోర్లు చెడిపోయి వున్నాయి. వాటిని బాగు చేసుకుంటే మంచి నీటి సమస్య వుండదు. ఇటువంటి చర్యలను చేపట్టవలసిన అవసరం వుంది. అంతేకాదు, మన మిత్రులందరూ చెబుతున్నట్లుగా రైతుకు ఆత్మస్థైర్యం కల్పించాలి.

ముఖ్యంగా రైతులలో వ్యవసాయం పట్ల నమ్మకం కల్పించాలి. రైతును రక్షించాలి, వ్యవసాయాన్ని రక్షించాలి. భవిష్యత్తులో రైతు పంటలను వేసుకునేందుకు అనువైన వాతావరణం ఎట్లా వుందనేది చెప్పాలి. వ్యవసాయ శాఖ వారు రైతు దగ్గరకు వెళ్లి ఏ కాలంలో ఏ పంట వేసుకోవాలో చెప్పవలసిన అవసరం కూడా వుంది. రైతుకు కావలసిన నమ్మకమైన విత్తనాలు, నమ్మకమైన ఎరువులు అన్నిటినీ ఉచితంగా సరఫరా చేసి భవిష్యత్తులో వ్యవసాయాన్ని కాపాడుకోవడానికి, రైతుకు నమ్మకం కలిగించడానికి, ఆత్మ స్థయిర్యం కల్పించడానికి చర్యలను తీసుకుని, రైతును ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం వుంది.

రాజకీయాలకు అతీతంగా కరువును ఎదుర్కోడానికి మనం కేంద్రం నుంచి నిధులను రాబట్టడానికి ఖచ్చితమైన ప్రయత్నాలను చిత్తశుద్ధితో చేసి, కరువు బారి నుంచి మన రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి, భవిష్యత్తులో వ్యవసాయం ద్వారా అధిక దిగుబడిని సాధించుకోవడానికి కృషి చేయాలి. ఇందాక ఎంవి రావు గారు మాట్లాడుతూ రాబోయే కాలంలో కోటి టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి తగ్గిపోతాయని అన్నారు. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలను కూడా మన ప్రభుత్వం, మన శాఖలు అన్వేషించాలి. కరువంటే రెవిన్యూ శాఖనో, లేక వ్యవసాయ శాఖనో కాదు. అన్ని శాఖల వారూ తమ దగ్గర వున్న నిధులను దీనికి మరల్చి ఈ విపత్తు నుంచి రాష్ట్రాన్ని కాపాడవలసిన బాధ్యత వుంది. అన్ని రాజకీయ పార్టీలపైనా ప్రభుత్వం మీదా ఆ బాధ్యత వున్నదని తెలియజేస్తున్నాను. మనకు రావలసిన నిధులను కేంద్రం పై వత్తిడి తెచ్చి రాబట్టాలని మరొకసారి మనవి చేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(మిస్టర్ డెప్యూటీ చైర్మన్ అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, రాష్ట్రంలో నెలకొని వున్న కరువు పరిస్థితుల దృష్ట్యా ఈ చర్చకు ప్రాధాన్యత వుంది. ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారంగా 53 శాతం లోటు వర్షపాతం నమోదైందని చెప్పారు. కృష్ణ, హైదరాబాదు, మెదక్, వరంగల్లు, ఖమ్మం, నల్గొండ – ఈ 6 జిల్లాలలో అత్యల్ప వర్షపాతం నమోదైనట్లు ప్రభుత్వం ప్రకటించింది.

అదే విధంగా ఏ రూపంలో చూసినా మన రాష్ట్రాన్ని కరువు రాష్ట్రంగా వెంటనే ప్రకటించవలసిన అవసరం వుంది. ప్రభుత్వం కరువు రాష్ట్రంగా ప్రకటిస్తే బాంకులు అప్పులు ఇవ్వవనే ఉద్దేశ్యంతో కాలయాపన చేయడం జరుగుతోంది. అనేక రాష్ట్రాలలో ఇటువంటి పరిస్థితి వుంది. వారి అనుభవాలు చూసైనా మన రాష్ట్రంలో వున్న ప్రత్యేకమైన పరిస్థితిని చూసి, రాజకీయాలతో నిమిత్తం లేకుండా కరువు రాష్ట్రంగా ప్రకటించి, కరువు నిధులను విడుదల చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎందుకంటే గతంలో కూడా మనకు కొన్ని అనుభవాలు వున్నాయి. శాసన సభ, కౌన్సిల్ సమావేశాలు అయిపోయిన తరువాత ప్రభుత్వం కొన్ని విధానపరమైన నిర్ణయాలను అప్పుడప్పుడు ప్రకటిస్తూ వుంటుంది. ఇది మంచి సాంప్రదాయం కాదు. మొత్తం రాష్ట్రం కరువు కోరలలో చిక్కుకుని రైతులు, చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్న నేపథ్యంలో సభలోనే కరువు రాష్ట్రంగా ప్రకటించి కేంద్రం మీద వత్తిడి తీసుకొచ్చి, కేంద్రం నుంచి నిధులను, ఇతర సహాయాన్ని పొందినట్లయితే ప్రజలు హర్షిస్తారు. కాబట్టి ఆ విధంగా చేయాలని మన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆగస్టు 5 నుంచి ఇప్పటి వరకూ మన రాష్ట్రంలో 37 మంది

ఆత్మహత్యలు చేసుకున్నారు. మొన్న 18వ తేదీ ఒక్క రోజునే ఏడుగురు రైతులు, ముగ్గురు చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది.

ఇది చాలా దారుణమైన విషయం. నేను కూడా మా జిల్లాలో రెండు రోజులపాటు కరువు ప్రాంతాలలో పర్యటించడం జరిగింది. రైతులు చాలా తీవ్రమైన ఆందోళనతో, ఆవేదనతో వున్నారు. పెద్దలు చుక్కా రామయ్య గారు చాలా విషయాలను చెప్పారు. నేను వెళ్లిన చోట్ల రైతులను అడిగాను. మా దగ్గర వరి వేసిందే తక్కువ. మా దగ్గర నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ నుంచి నీరు ఇవ్వలేదు కాబట్టి వ్యవసాయమే సేద్యం కావడం లేదు. బోరు బావుల ద్వారా వ్యవసాయం చేసుకుందామనుకుంటే, 2 ఎకరాలలో పంట వేస్తే, 2 ఎకరాలూ ఎండిపోయాయి. ఎండిపోయిన పొలాలలోకి పశువులను పంపి, మొత్తం పంటను వాటికి మేతగా వినియోగించిన సందర్భాలు వున్నాయి. ఆ విషయాలు అనేక పత్రికలలో కథనాలుగా వచ్చాయి.

ఆ దృశ్యం చూస్తే, చలించిపోయే విధంగా వుంది. ఒక ఎకరానికి రూ.10000 అవుతుంది. రైతులు అడుగుతున్నది, ఒక ఎకరానికి రూ.10000 పెట్టుబడి పెట్టాము, పంట ఎండిపోయింది కాబట్టి వరి పంటకు ఎకరానికి రూ.10000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని అడుగుతున్నారు. అట్లాగే ప్రత్తి పంటకు ఎకరానికి రూ.12000 పెట్టుబడి పెడుతున్నారు. ఆ మొత్తం నష్టపరిహారంగా కావాలని అడుగుతున్నారు.

నల్గొండ జిల్లాలో 3.5 లక్షల ఎకరాలలో బత్తాయి పంట వేస్తే, సగ భాగం ఎండిపోయాయి. 10 సంవత్సరాలు, 12 సంవత్సరాలు వయస్సున్న చెట్లు ఎండిపోయాయి. రైతులు ఏడుస్తున్నారు. కనీసం రూ.5000 అయినా చెట్టుకు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని అడుగుతున్నాను.

తరువాత కరెంటు నిరంతరాయంగా ఇచ్చే సమయాన్ని 7 గంటల నుంచి 9 గంటలకు జూన్ 15 నుంచి పెంచుతామని అన్నారు. 7 గంటలు కాదు కదా, కనీసం 6 గంటలైనా సరిగా రావడం లేదు. ట్రిప్ అవుతున్నది, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. లో ఓల్టేజ్‌తో మోటార్లు కాలిపోతున్నాయి కరెంటుకు సంబంధించిన విషయంలో కూడా ప్రభుత్వం తగిన బాధ్యత తీసుకోవాలి. మంచినీటి విషయంలో బాధ్యత తీసుకోవలసిన అవసరం వుంది. పశుగ్రాసం విషయంలో జాగ్రత్త తీసుకోవాలి. తగిన నిధులను మంజూరు చేయాలి, యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.30

(అంతరాయం)

శ్రీ ఎస్. ఇంద్రసేన్‌రెడ్డి (అసెంబ్లి) : చాలా మంది సభ్యులు మాట్లాడింది నాకు అర్థం కాలేదు. నిన్నా, మొన్న నేను పెద్ద మనుషులతో మాట్లాడాను. డ్రౌట్, ఫెమైన్, అనావృష్టి, కరువు అనేది ఉంటుంది. ఇప్పుడు జరిగేది డ్రౌట్ సిట్యుయేషన్. ఫెమైన్ అంటే క్షామము. భారతదేశంలో రెండు, మూడు దశాబ్ధాల నుండి ఎప్పుడూ రాలేదు.

( అంతరాయం )

శ్రీ పోట్ల నాగేశ్వరరావు: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన మాట వాస్తవం. ఎవరు అంగీకరించినా, అంగీకరించకపోయినా ఈ రోజు వరి నార్లు పోసుకొని వర్షాలు పడి నీరు వస్తే పొలాల్లో నాట్లు వేసుకోవాలని చాలా మంది రైతులు ఎదురు చూశారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడి గ్రామాలలో రైతాంగం దిగులు పడింది. రైతాంగానికి ఉన్న కొద్దిపాటి ఆలోచనా పరిధిలో భవిష్యత్తు ఎలా గడుస్తుందనేది ప్రశ్నార్థకంగా మిగులుతుంది. రైతాంగం దిగాలుపడింది. పెట్టుబడి పెట్టి పత్తి విత్తనాలు,కందులు తీసుకు వచ్చి, ఎరువులు తీసుకువచ్చి పంటలు వేసిన తరువాత పైర్లు ఎండిపోయాయి. పంట బయటకు కనిపిస్తోంది. చిరుజల్లులు పడుతూ ఉంటే అది పెరగవలసిన స్థాయికి పెరగలేదు. ఇప్పటికి పత్తి దిగుబడి రావలసిన పరిస్థితి ఉంది. ఈ రోజు పత్తి చేలలో ఇంతవరకూ కనీసం పూత కూడా రాలేదు. నేను నేరుగా రైతు చనిపోతే ఆ చేనులోకి వెళ్లి వచ్చాను. తన వద్ద చేనులో పత్తి గెడసబారిపోయి ఎదుగుదల లేకుండా ఉంది. గౌరవ మంత్రిగారు ఉన్నారు, మండలానికి సంబంధించిన సహకార మంత్రిగారి ఊరి పక్కన మరిగూడెంలో వడ్డెర కమ్యూనిటికి చెందిన పేద రైతు చేను చూసుకుని దిగాలు పడిన పరిస్థితి ఉంది. చేను ఎదుగుదల లేకుంటే రైతు ఆత్మహత్య చేసుకోవలసిన పరిస్థితి వచ్చింది. 'ముందు నాకు గంజినీరు పోయమనే పరిస్థితి ఉంది' కరువు ప్రకటించబడలేదు. కరువు ప్రకటిస్తూ, బ్యాంకులద్వారా ఇచ్చిన అప్పులను రీషెడ్యూల్ చేయవలసిన అనసరం ఉంది. అదేకాకుండా, కొత్త అప్పు ఇవ్వవలసిన అవసరం బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. ఈ పరీక్షలన్నీ దృష్టిలో పెట్టుకొని మండలవారీ లిస్ట్ తయారుచేసి కరువు ప్రకటించి అప్పులు రీషెడ్యూల్ చేసి తిరిగి రుణాలు ఇప్పించి రేపు వచ్చే రెండవ క్రాప్‌లో రైతును ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కానీ ప్రభుత్వాన్ని కోరేదేమంటె, ఇప్పటికే జిల్లాలలో కమిటిలను పంపించి అయినా, ప్రభుత్వం ద్వారా అధికారులను పంపించి అయినా, లేదంటే మంత్రిగారిని పంపించి అయినా, గ్రామాలలో ఉన్న రైతాంగానికి ధైర్యం చెప్పి ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలతో రైతులను ఆదుకోనే ప్రణాళిక సిద్ధం చేశారా? అవన్నీ గ్రామాలవారీగా ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను. ఈ రోజు ఆహారధాన్యాల గురించి రావుగారు చెప్పారు. ఆహారధాన్యాలు ఉన్నాయికానీ వాటిని వండుకోవడానికి నీరు లేదు. ఫరవాలేదని వండుకుంటే త్రాగడానికి నీటిసౌకర్యం ఇప్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. త్రాగునీరు సరఫరా చేసేందుకు పంచాయితీలవద్ద డబ్బులు లేక గ్రామపంచాయితీలు మూలపడ్డాయి.

( అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: సభకు గౌరవం ఉంది. లిస్ట్ ప్రకారంగా పేర్లు చదువుతాను. నాకు ఏమి చెబుతారు? సభా మర్యాద తెలుసుకోండి. ప్రొసీడ్జర్స్ చదవండి, తెలుసుకోండి, తరువాత మాట్లాడండి. పుస్తకాలు ఇచ్చాము. సోమవారం కూడా పుస్తకాలు ఇవ్వబోతున్నాము. చదవండి.

SRI R. PADMA RAJU (ASSEMBLY) : I am not disputing in this subject. We have to express. We are denying.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు: గ్రామాలలో త్రాగునీటి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన పిడబ్ల్యుడి స్కీమ్స్ అన్నీ కూడా ఈనాడు మూలపడే ప్రమాదం ఉంది. ఒక గ్రామపంచాయితీ పంప్ చెడిపోతే పెట్టుకునే పరిస్థితి గ్రామపంచాయితీకి లేదు, వారికి ఆదాయం లేదు. నిన్న ఈ రోజు పేపర్లో చూశాము. కరీంనగర్ జిల్లాలో అధికార పార్టీకి సంబంధించిన సర్పంచ్‌లు, ఎంపిడిఓలు., ఆఫీస్ పైకి ఎక్కి నిధులు ఇస్తారా, దూకి చావమంటారాఅని కరువు నిధులు ఇవ్వమని చెప్పి అనడం పత్రికలలో చూశాము. నిజంగా పంచాయితీలు ఏ పరి

స్థితిలో ఉన్నాయంటే త్రాగునీటి సౌకర్యాలు లేక మెయిన్‌టెనెన్స్ చేసే పరిస్థితి లేక మొత్తానికి ఆర్థిక పరిపుష్టి లేని పరిస్థితిలో బక్కచిక్కి శల్యమైనవిగా ఉన్నాయి. ఈ పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం త్రాగునీటికి చాలా ప్రధాన్యత ఇవ్వాలి. గ్రామాలలో ఎద్ద ఎత్తున ఇబ్బందులున్నాయి. కేంద్రం నుండి నిపుణులు రావలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో, మండలాలలో జిల్లాలవారీగా తిరిగి కరువును అంచనా వేయవలసిన అవసరం ఉంది. కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులను ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని గ్రామాలలో త్రాగు నీటిని తీసుకురావలసిందిగా కోరుతున్నాను. ఈరోజు ఎండి పోయిన పైర్లకు, ప్రత్యామ్నాయం రాబోయే పంటలకు విత్తనాలు ఇస్తారా, ఇన్‌పుట్ సబ్సిడి గ్రామాలకు, మండలవారీగా తెలియచేస్తే, వారు ఎన్‌లైట్ అయ్యే పరిస్థితి వస్తుంది. తిండిగింజలు, త్రాగునీరు అనేవి అత్యవసరమైనవి. గేదెలు ఉంటున్నాయి కానీ తెల్ల పశువులు సంతల్లోకి పోతున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటు న్నాను.

శ్రీ జి. తిప్పేస్వామిః అధ్యక్షా, కరువు మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా తమకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈనాడు మన రాష్ట్రంలో యావత్ దేశంలో ఈ ప్రకృతి వైపరీత్యం వల్ల కరువు విలయతాండవం చేస్తోంది. మొన్ననే మూడురోజుల క్రిందట ఢిల్లీలో జరిగిన అత్యున్నత సమావేశంలో మన నాయకురాలు యుపిఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధిగారు ఈ రాష్ట్రంలో కరువు నివారణకు కరువు పట్ల రైతాంగానికి చేస్తున్న కార్యక్రమాలు చూసి అభినందించడం జరిగింది. అంతేకాకుండా, అదే సమావేశంలో శ్రీమతి సోనియాగాంధి నాయకత్వంలో కాంగ్రెస్‌పార్టీకి సంబంధించిన ఎంఎల్ఏ., ఎంఎల్‌సి., ఎంపిలు., 20 శాతం జీతాన్ని కరువు బాధితుల కోసం విరాళంగా ఇవ్వాలని కూడా ప్రకటించడం జరిగింది.

మ.1.40

ప్రతిపక్షపార్టీ వాళ్లు ఇదంతా చూస్తున్నాకూడా కరువు గురించి పభుత్వం ఏమి పట్టించుకోవడం లేదు, కరువు నివారణకు ఏమి చర్యలు ప్రకటించడం లేదని, ప్రభుత్వం చాలా తాత్సారం చేస్తుందని విమర్శిస్తున్నాయి. ఇది చాలా తప్పు. ఈరోజు కరువు ఉందని అందరూ అంగీకరిస్తున్నా అందరికంటె ఎక్కువ కరువు ప్రతిపక్ష పార్టీకి ఉంది. దీనికి కారణం అధికారం రాలేదనే అక్కసుతో అధికార కరువు ప్రతిపక్ష పార్టీకి వచ్చింది. ప్రతిపక్షం ఎప్పుడైతే అధికారం కోల్పోయిందో అప్పటి నుండి వాళ్లకు కరువు మొదలైంది. రాజకీయపరమైన కరువు ప్రతిపక్షానికి వస్తే రైతాంగానికి వర్షం రాకపోవడంతో కరువు వచ్చింది.

(ప్రతిపక్ష పక్షం వైపు నుండి అంతరాయం)

ఖరీఫ్‌కు సరిపడా విత్తనాన్ని, ఎరువులను సిద్ధంగా చేసుకొని వర్షం రాకపోవడంతో రైతాంగం నిరాశనిస్పృహలకు లోను అయితే, ప్రతిపక్ష పార్టీ వాళ్లు ఎన్నికలలో పాల్గొని ఎప్పుడైతే అధికారం కోల్పోయారో అప్పటి నుండి వాళ్లకు కరువు మొదలైంది. ఆ కరువు యొక్క వికృత రూపాన్ని చూసి కొండంత గోరుంతలు చేసి ప్రజలను, రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేయబోకండని మనవి చేస్తున్నాను. ప్రజలలో, రైతులలో ఆత్మవిశ్వాసాన్ని నింపండని ప్రత్యేకంగా ప్రతిపక్ష పార్టీల వారికి ఈ సందర్భంగా వేడుకుంటున్నాను. కరువు లేదనడం లేదు కాని ఒక రైతు నాయకుడైన మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఏమి చెప్పితే అది చేసి తీరతాడు. విశ్వసనీయతకు మారు పేరైన రాజశేఖర రెడ్డి గారి నాయకత్వాన్ని సమర్థిస్తూ యావత్ ఆంధ్ర ప్రదేశ్ ప్రజానీకం రెండవసారి కూడా తమ నాయకుడు మీరే అంటూ తీర్పు ఇచ్చారు. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వ హయాంలో

కరువు వచ్చినా కూడా ఎన్ఆర్ఈజీ పథకం ద్వారా అనేక లక్షల మంది రైతు కూలీలు పనిచేస్తున్నారు. కోట్ల కొలది డబ్బును ఖర్చుపెడుతున్నారు. ఈ నేపథ్యంలో మధ్య తరగతి రైతాంగాన్ని, ప్రజానీకాన్ని గురించి కూడా ఆలోచన చేయమని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఇప్పటికే 70 శాతం సబ్సిడీతో గడ్డి విత్తనాలను సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెప్పుతుంది కాని కింది స్థాయిలోని అధికారులు ఇంకా వేగాన్ని అందుకోలేదు కాబట్టి అధికారులను అప్రమత్తం చేసి సకాలంలో రైతాంగానికి గడ్డి విత్తనాలను ఇవ్వడంలో కాని, సాగునీటి సౌకర్యాలను కల్పించడంలో కాని, గడ్డి కేంద్రాలను కూడా త్వరితగతిన ఏర్పాటు చేయడంలో కాని తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా, తాత్కాలిక ఏర్పాట్లు చేయడం ద్వారా కరువును ఎదుర్కోవడమే కాకుండా శాశ్వతమైన కార్యక్రమాలను వేగవంతం చేయాల్సిన అవసరముంది. జలయజ్ఞం ద్వారా చేపట్టిన ప్రాజెక్టులన్నింటిని త్వరితగతిన పూర్తి చేస్తే కరువు వచ్చినప్పుడు శాశ్వతంగా ఎదుర్కోవడానికి నివారణోపాయాలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. సమస్త ప్రజానీకానికి కావలసిన నిత్యావసర వస్తువుల ధరలను అదుపుచేయడానికి నిత్యావసర వస్తువులను అనధికారికంగా నిల్వ చేసిన గిడ్డంగులపై దాడులు చేయాల్సిన అవసరముంది. ఆ విధంగా స్వాధీనం చేసుకున్న ఆహార పదార్థాలను వెంటనే మార్కెట్లోకి తీసుకురావడానికి చట్టాన్ని సవరించాల్సిన అవసరముంది. చాలా గిడ్డంగులలో సీజ్ చేసిన ధాన్యం కోర్టు లిటిగేషన్ల వలన అవి అక్కడే ఉండిపోయాయి. ఆ విధంగా కాకుండా చట్టాన్ని సవరించి సీజ్ చేసినటువంటి ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లోకి విడుదల చేయడం ద్వారా ధరలను అదుపు చేయడానికి చ ర్యలు తీసుకోవాలని కోరుతూ, కరువు నివారణకు భారీ ఎత్తున తీసుకున్న నివారణ చర్యలకు రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వాన్ని మరొకసారి అభినందిస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితి మీద చర్చ జరిగే సందర్భంలో గౌరవ సభ్యులు రాజేంద్రప్రసాదు గారు, డా. ఎం.వి రావు గారు, చుక్కా రామయ్య గారు , మోహన్‌రెడ్డి గారు, జల్లి విల్సన్ గారు, సీతారాములు గారు, నాగేశ్వరరావు గారు మరియు తిప్పేస్వామి గారు ఇంకా ఇతర పెద్దలు మాట్లాడుతూ వారి వారి ఆవేదనలను, అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సాధారణ వర్షపాతం అంటె 940 మి.మి నమోదు కావాలి. నైరుతి రుతుపవనాల ద్వారా సాధారణ వర్షపాతానికి కంట్రిబ్యూషన్ ఎలా ఉందంటే 624 మి.మి ఉండాలి. ఇది సాధారణ వర్షపాతంలో 66 శాతం. సామాన్యంగా జూన్ నుండి సెప్టెంబర్ వరకు నైరుతి రుతుపవనాల ద్వారా మన రాష్ట్రంలో వర్షం కురుస్తోంది. అలాగే, ఈశాన్య రుతుపవనాల ద్వారా 224 మి.మి వర్షపాతం మన రాష్ట్రంలో నమోదు కావాలి. ఇది సాధారణ వర్షపాతంలో 24 శాతం. అక్టోబరు నుండి డిశంబర్ వరకు ఈశాన్య రుతుపవనాల ప్రభావం మన రాష్ట్రంలో ఉంటుంది. మిగతా 10 శాతం వర్షపాతం ఇతర మాసాలలో అప్పుడప్పుడు వచ్చే వర్షపాతం. ఈ కంట్రిబ్యూషన్‌లో జూన్ నుండి ఆగస్టు వరకు పడిన వర్షపాతంలో కొంత తేడా వచ్చినందున మనందరం ఆదోళనలో ఉన్నాం. నిజానికి నైరుతి రుతుపవనాల సీజన్ ఇంకా ముగియలేదు కాని కురవ వలసినంత వర్షం కురవనందున రాష్ట్రంలోని అన్ని వర్గాలలోను ఈ సంవత్సరం వర్షపాతం సరిగా ఉండకపోవచ్చనే ఆందోళన మొదలైంది. మన రాష్ట్రంలోనే కాక దేశంలోని ఇతర రాష్ట్రాలలో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. అందుచేత కేంద్రప్రభుత్వం కూడా ఉన్నత స్థాయి సమావేశాల్లో అనేక సందర్భాలలో ఈ సమస్యను గురించి చర్చించడం జరుగుతోంది. ఇటువంటి పరిస్థితిని దృ ష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్ని రకాల చర్యలను తీసుకోవడానికి సిద్ధమైందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మిత్రులు రాజేంద్రప్రసాదు గారు, ఇతర పెద్దలు మాట్లాడినప్పుడు రాష్ట్రంలో కరువును ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించడం జరిగింది. కరువు పరిస్థితులు లేవని ప్రభుత్వం అనడం లేదని

తెలియచేస్తున్నాను. వర్షపాతం పరిస్థితులను చూసినప్పుడే ఒక ప్రత్యేకమైన పరిస్థితులు నెలకొన్నాయని, ఈ సంవత్సరం వాతావరణం సహకరించడం లేదనే అభిప్రాయం మనకు కలుగుతోంది. అందుచేత, కరువు పరిస్థితులు లేవని ప్రభుత్వం ఎందుకు అంటుంది. కరువు పరిస్థితులు లేవని ప్రభుత్వం భావిస్తోందని ఎవరికైనా అభిప్రాయం ఉంటే అటువంటి ఆలోచన వద్దని మీకు మనవి చేస్తున్నాను. ప్రభుత్వం కూడా కరువు వచ్చే పరిస్థితులున్నాయనే భావనలోనే ఉంది. దీనికి ఎదుర్కోవడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని మీకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇప్పుడు కరువు గురించి ప్రకటిస్తే దాని వలన కలిగే ప్రయోజనాలను, నష్టాల గురించి ఒకరిద్దరు గౌరవ సభ్యులు సూచన చేశారు. ఇప్పటివరకు, కరువును ప్రకటించకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం నుండి కాని ఇతర సంస్థల నుండి కాని న్యాయంగా రావలసిన ఆదాయాన్ని మనం కోల్పోయింది ఏమి లేదు కాబట్టి మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. అందుచేత, కరువు ప్రకటించడం అనే దాని మీద ప్రభుత్వం తొందరపడటం లేదని మనవి చేస్తున్నాను. అలాంటిది ఏమైనా జరుగుతుందంటే తప్పకుండా ప్రకటన చేస్తాం. రెండవది, కరువు ప్రకటించకపోతే అలాంటి పరిస్థితులు ఉత్పన్నమైనప్పుడు ఎదుర్కోవడానికి తగిన కార్యక్రమం లేదనో, ప్రభుత్వం చేయలేదేమో అనే భావన సభ్యులకు ఉండవచ్చు. ఆ విధంగా లేదని మీకు మనవి చేస్తున్నాను. ఇలాంటి సందర్భాలలో రాష్ట్రంలో దెబ్బ తిన్న వర్గాలను తీసుకుంటే, సాధారణంగా జరగవలసిన వ్యవసాయ కార్యక్రమాలు జరగవు కనుక కూలీలు మొట్టమొదటిగా దెబ్బతింటారు. దాని కోసం ప్రత్యామ్నాయంగా ఒక పథకం మన దగ్గర ఉందని మనవి చేస్తున్నాను. దేశ వ్యాప్తంగా వచ్చిన ఎన్ఆర్ఈజీ పథకం ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో సమర్థవంతంగా నడుస్తోంది. ఈ పథకం క్రింద ఖర్చు పెట్టడానికి మన దగ్గర సుమారు రూ.5000 కోట్ల రూపాయలు సిద్ధంగా ఉన్నాయని తెలియచేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

ఇప్పటికిప్పుడు మనం ఎవరి దగ్గరకో పరుగులు తీసి చేయి చాచాల్సిన పరిస్థితి లేదు. పనిలేదని కూలీలు ఇతర రాష్ట్రాలకు వలస పోకుండా వాళ్లందరికి పని ఇవ్వడానికి సరిపడే నిధులు ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. వ్యవసాయ పనుల సీజనులో సాధారణంగా ఎన్ఆర్ఈజీ పనులను తగ్గించడానికి అవకాశం ఉన్నా వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా దండిగా పనులు మంజూరు చేసి పని కావలసిన ప్రతి వారికి ఇప్పించమని కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కూలీలకు సంవత్సరం పొడవునా ఉపాధిని కల్పించడానికి మనకు ఎటువంటి ఇబ్బంది లేదని అవసరమైన నిధులు ప్రభుత్వం వద్ద ఉన్నాయని మరొకసారి మనవి చేస్తున్నాను.

మ.1.50

ఉపాధి విషయంలో మనకేం ఇబ్బందిలేదు. సంవత్సరం పొడవునా ఉపాధి ఇవ్వడానికి సరిపోయే నిధులు మన దగ్గర ఉన్నాయి. అదనంగా సంఖ్య పెరుగుతుంది కనుక అదనంగా కావలసింది ఎసెస్ చేసి ముఖ్యమంత్రిగారు కేంద్రంలో ప్రధానమంత్రిగారిని, సోనియాగాంధీ గారిని సంబంధిత మంత్రివర్గాన్ని కలిసి ప్రభుత్వం తరఫున విజ్ఞప్తి చేయడం జరిగింది. ఎక్కడైనా కూలీపని లేదు అనే పరిస్థితి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. ఎందుకంటే దీనికి కావలసిన నిధులు మన దగ్గర ఉన్నాయి. ఆ నిధులు ఖర్చు కావాలనే కోరికతో మన ప్రభుత్వం ఉన్నది. దీంట్లో మన రాష్ట్రం యొక్క కంట్రిబ్యూషన్ కేవలం పది శాతం మాత్రమే. మిగతా తొంభై శాతం కేంద్రప్రభుత్వం అందచేస్తుంది. ఈ ప్రోగ్రాముకి గౌరవ సభ్యులందరూ తమ తమ ప్రాంతాలకు వెళ్లినప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాంక్షన్స్ ఇప్పించుకోవచ్చు. అందుకు తగిన

ఆదేశాలను అధికారులకు ఇవ్వడం జరిగింది. ఒక సెక్షన్ అయిన ఉపాధికి సంబంధించి రాష్ట్రంలో మనం సేఫ్‌గా ఉన్నాము. రెండో సెక్షన్ రైతాంగం. ఎటువంటి సమస్య వచ్చినా పెద్ద ఎత్తున దెబ్బతినేది వీరే. ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడు రాష్ట్రప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటలను గుర్తించి వెంటనే సీడ్‌ను సప్లై చేయవలసి ఉంటుంది. అయితే, దాన్ని ఇచ్చేటప్పుడు మాగ్జిమమ్ సబ్సిడీ ఇవ్వవలసి ఉంటుంది. ఇప్పుడు మన రాష్ట్రంలో ప్రభుత్వం అలా కొన్ని పంటలను గుర్తించి యాభైశాతం సబ్సిడీతో విత్తనాలను ప్రొక్యూర్ చేసి ఆయా జిల్లాలకు పంపించింది. దాన్ని ఎవైల్ చేసుకోమని రైతులందరికీ చెప్పే బాధ్యత మనందరిపైన ఉన్నది. ఇప్పటికే పంటవేసి, అది పోయినటువంటివారికి ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేస్తే దానిని ఇస్తున్నాం. ఇన్సూరెన్స్ చేసుకోలేనటువంటి రైతాంగం యొక్క పంట పాడయినప్పుడు, వారికి ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ రూపంలో కెలామిటీ రిలీఫ్ ఫండ్ గైడ్‌లైన్స్ ప్రకారం మనం కొంత కలిపి ఇస్తున్నాం. ఈ విషయంలో మనం ఇతర రాష్ట్రాలకంటే మెరుగ్గా చేయగులుగుతున్నాం.

రైతులకు సంబంధించిన మరో సమస్య విద్యుత్తు. రాష్ట్ర ప్రభుత్వం 7 గంటలు కరెంటు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రకటించింది. ఇంకా అందుబాటులోకి వచ్చిన తరువాత 9 గంటలు ఇవ్వాలని అనుకున్నది. నిజానికి రాష్ట్రంలో ఈనాడు ప్రత్యేకమయిన పరిస్థితి ఉత్పన్నమయింది. ఇందులో దాచుకోవాల్సిందేమీ లేదు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వర్షాలు వచ్చి ఉంటే మరింత మెరుగైన విద్యుత్తు ఇచ్చే పరిస్థితి ఉండేది. ఎందుకంటే మనకు గ్యాస్ బేసిన్‌లో గతం సంవత్సరం కంటే దాదాపు1800 మెగావాట్ల విద్యుత్తును అదనంగా ఉత్పత్తి చేసుకునే సదవకాశం వచ్చిన నేపథ్యంలో హైడల్ పవర్ కూడా గత సంవత్సరంలాగా సఫిషియంట్‌గా వచ్చి ఉంటే ఈసారికి మనకే కాక పక్క రాష్ట్రానికి కూడా ఇచ్చే పరిస్థితిలో ఉండేవాళ్ళం . Over a period of 30 సంవత్సరాలనుండి జరిగిన పరిణామం. ప్రత్యేకించి ఇది ఎవరినీ బ్లేమ్ చేసే పరిస్థితి కాదు. ఇది 1983వ సంవత్సరం తరువాత జరిగిన పొరపాటు. అప్పటివరకు విద్యుత్తు విషయంలో సఫిషియంట్ ఉన్న రాష్ట్రం డెఫిసిట్‌లోకి వచ్చింది. ఇప్పుడీ ప్రభుత్వం చేపట్టిన అనేక విధానాల వల్ల 2014సంవత్సరం నుండి మనరాష్ట్రం సర్‌ప్లస్‌లోకి మారుతుంది. రాబోయే 30 సంవత్సరాల తరువాత మన రాష్ట్రం పక్క రాష్ట్రాలకు విద్యుత్తును సరఫరా చేసే స్థితిలో ఉంటుంది.

(ట్రెజరీ బెంచెస్‌నుండి హర్షధ్వానాలు)

మన అవసరాలన్నీ తీరే విధంగా విధ్యుత్తును మనమే తయారు చేసుకుంటాము. అంత పెద్ద ఎత్తున ప్రాజెక్ట్స్‌ను జెన్‌కో మరియు ప్రైవేటు భాగస్వామ్యంతో ఇనీషియేట్ చేయడం జరిగింది. అన్నీ వివిధ దశలలో ఉన్నాయి. వాటి గురించి ముఖ్యమంత్రిగారు చాలా వివరంగా తెలియచేయడం జరిగింది. భవిష్యత్తులో ఒక శాశ్వతమైన పరిష్కారం కోసం సరైన దిశలో వెడుతున్నాము.

ఇక నీరుకు సంబంధించి – గతంలో మనం అనుసరించిన స్ట్రాటజీ వల్ల భూగర్భ జలాలు ఒక్కసారిగా తగ్గిపోయాయి. దీనికి శాశ్వతమార్గం ఆలోచిస్తున్నాము. పెద్దలు చుక్కా రామయ్యగారు మేజర్ ప్రాజెక్ట్ చేస్తున్నారు, మైనర్ ప్రాజెక్ట్స్ కూడా చెయ్యాలి అన్నారు. తప్పకుండా చెయ్యాల్సిన ప్రాంతాలున్నాయి. మేజర్ ప్రాజెక్ట్స్‌కు పూర్తవడానికి మరో అయిదు సంవత్సరాలు పడుతుంది. వీటికి టాప్ ప్రయారిటీ ఇస్తున్నాము. శాశ్వత పరిష్కారం వీటివల్ల దొరుకుతుందని అనుకుంటున్నాము. కొత్త ఆయకట్టును పెద్ద ఎత్తున తీసుకువస్తున్నాము.

సంక్షేమ కార్యక్రమాలగురించి సభ్యులు కొన్ని సూచనలను తీసుకువచ్చారు. గడచిన అయిదు సంవత్సరాలలో చూస్తే అదృష్టవశాత్తు పెరిగిన రెవెన్యూలవల్ల ప్రజలకు హామీ ఇచ్చే పరిస్థితికి ప్రభుత్వ ప్రోగ్రాములను ఫ్రేమ్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ రోజు కరువు పరిస్థితివల్ల మరికొన్ని అదనంగా ఇవ్వాలనే దానికి ప్రభుత్వం వెనక్కి పోదుగానీ, ప్రతి వర్గాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నది. మనం రాష్ట్రంలో గడచిన ప్రభుత్వ కాలంలో పెద్ద ఎత్తున ఆత్మహత్యలు జరిగాయి. అలాంటి కుటుంబాలకు ఏ సహాయం చెయ్యకుండా వాళ్లు వెళ్లిపోయారు. నేను వారిని తప్పు పట్టడం లేదు. మేము వచ్చిన వెంటనే అలాంటి కుటుంబాలను ఆదుకోవడానికి డబ్బు సహాయం చేసే ప్రోగ్రాములకు రూపకల్పన చేసి సజావుగా సాగేటట్లుగా చేస్తున్నాము. దగ్గర దగ్గర అరవైకోట్లు రూపాయలు ఖర్చు చెయ్యడం జరిగింది. కలెక్టరు దగ్గర నిధులున్నాయి. ఎక్కడైనా రైతు farm related suicide జరిగి ఉంటే దానిని establish చేసే procedure గౌరవ సభ్యులకు తెలియనిది కాదు. DSP, RDO, Agricultural Assistant Director ముగ్గురు కలిసి నిర్ధారించిన తరువాత మృతుని కుటుంబానికి లక్షా యాభైవేల రూపాయలు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. అంతేకాక ఇతరత్రా సహాయ చర్యలు కూడా చేపట్టడం జరిగింది. అయితే ఆత్మహత్యకు గురయిన కుటుంబానికి లక్షరూపాయలు ఇచ్చినంత మాత్రాన ఆ కుటుంబానికి న్యాయం జరుగుతుందా అంటే జరగదు. కుటుంబంలో సంపాదించి పెట్టే యజమాని చనిపోతే ఆ కుటుంబం చిన్నాభిన్నమైపోతుంది. అయితే గడచిన కాలంలో అంతకుముందు ప్రభుత్వంవారు అది కూడా మరిచిపోయారు. మేము వచ్చిన తరువాత వెతుక్కుంటూ చెదిరిపోయిన కుటుంబాలను ఆదుకునే ప్రయత్నం చేయడం మొదలు పెట్టాము. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుగురించి ఎన్ని కార్యక్రమాలు చేపట్టిందో అందరికీ తెలుసు. ఇన్సూరెన్స్ గురించి దేశంలో పెద్ద చర్చ జరిగింది. మండలం యూనిట్ అయితే ఎలాగ ఇది జరిగే పనేనా అని అనేక రకాల వాదనలు వినిపిచ్చాయి. మేము కేంద్రం పై ఒత్తిడి తీసుకువచ్చి ఒప్పించడం వల్ల గ్రామాన్ని ఒక యూనిట్గా తీసుకురాగలిగాము.

(ట్రెజరీ బెంచెస్నుండి హర్షధ్వానాలు)

దీని వల్ల రైతుకు ఎంతో మేలు జరిగింది. అయితే దీనివల్ల మొత్తం రైతు పరిస్థితి బాగుపడిపోయిందని మేము అనుకోవడం లేదు. మా strategy అదే. పెద్దలు చాలా సూచనలు ఇచ్చారు. నిన్న ముఖ్యమంత్రిగారి దగ్గర కూర్చుని కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. విధాన నిర్ణయాలు కాదు, routine administration decisions తీసుకోవడం జరిగింది. శాసన సభ జరుగుతున్నదనే స్పృహతోనే ప్రభుత్వమున్నది. విధాన నిర్ణయాలు సభలోనే తీసుకుంటాము తప్ప బయట తీసుకునే సాంప్రదాయం కాంగ్రెస్ పార్టీకి లేదు అలా ఆచరించము కూడా. సభ ఉన్నతమైనది. దీని పట్ల ఉండే గౌరవాన్ని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మన్నిస్తుంది. మేము చేసిన ప్రకటనలు కూడా routine administration కు సంబంధించినవి.

మ. 2.00

త్రాగు నీటికి సంబంధించి రెవ్యూ చేసినప్పుడు ఒక నిర్ణయం తీసుకున్నాము. రూరల్ ప్రాంతాలలో ప్రతి మనిషికి ఒక లీటరు మంచి నీరు ఇచ్చేటట్లుగా, మరియు ట్రాన్స్పోర్టేషన్కి సంబంధించి డబ్బులు ఇవ్వాలని నిర్ణయించాము. ఎందుకంటే అనేక ప్రాంతాలలో బోర్వెల్స్ 300 మీటర్లు, 400 మీటర్లు డెప్త్కి వెడితేగానీ నీళ్లు రానటువంటి పరిస్థితి ఉంది. అలాంటి చోట్ల 100 మీటర్లకు సంబంధించిన బోర్వెల్స్ వేస్తే

రెండు రోజులకి మించి పనిచేయడం లేదు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, ఇటువంటి సిట్యుయేషన్ వెంటనే ఎదుర్కోవడానికి, ప్రయోజనకరం కానటువంటి బోర్‌వెల్స్ వేయడం వలన సమస్య పరిష్కారం కాదని, డబ్బులు ఎక్కువ ఖర్చయినా ఫరవాలేదు, ట్రాన్స్‌పోర్టేషన్ సహాయంతో ఈ పరిస్థితిని అధిగమిద్దామని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇందుకు అవసరమైనటువంటి నిధులను ఇవ్వడానికి కలెక్టర్లకు, సంబంధిత డిపార్టుమెంట్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఒకటి, అరా బిల్స్ పెండింగ్ ఉన్నాయని అన్నారు. నిన్నటిరోజు వరకూ ఏ బిల్స్ పెండింగ్ లేవని అధికారులు చెప్పారు, ఇంకా ఉన్నాయంటే వాటిని కూడా క్లియర్ చేస్తాము. పెద్ద ఎత్తున త్రాగునీటిని ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా సప్లయ్ చేయాలనేదానికి ప్రయారిటీ ఇస్తున్నాము. అలా అని బోర్ వెల్స్ వేయకూడదని కాదు. డిపార్ట్‌మెంట్లకు ఆదేశాలిచ్చినప్పుడు కొంత దుర్వినియోగమవుతుంది. అందుకు నీరు లేనిచోట ప్రైవేట్ వెల్స్‌ని అద్దెకు తీసుకుని, డబ్బులివ్వడం జరుగుతోంది. సభ్యులు శ్రీ శర్మ గారు కొన్ని ప్రాంతాలలో, గ్రౌండ్ వాటర్ అంత ప్రమాదకరంగా లేదు, బాగుందని, అలాంటిచోట్ల బోర్‌వెల్స్‌కి శాంక్షన్ ఇవ్వవచ్చు అని అన్నారు. ఇలాంటప్పుడు మనకున్న చట్టం ప్రకారం వాటిని అమలు చేసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వం నుంచి కొన్ని నిధులు మంజూరయినాయి. డ్రింకింగ్ వాటర్ కోసం మనం వర్రీ అవ్వవలసిన పనిలేదు. సుమారుగా 13 జిల్లాలలో Backward development growth Fund క్రింద ప్రతి సంవత్సరం రూ.300 కోట్లు విడుదల అవుతాయి. జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీలకు త్రాగునీటి సౌకర్యాలకోసమే ఉపయోగించేట్లుగా గైడ్‌లైన్స్‌లో పొందుపరచబడ్డాయి. అదనంగా CRF నుంచి ఖర్చు పెట్టే నిధులతో సరిపోతుంది. ఇప్పటికే కలెక్టర్లకు, ఇతర స్థానిక సంస్థలకు Instructions ఇవ్వడం జరిగింది. కరువుకు సంబంధించి ఎంతెంత మొత్తం రిలీజ్ చేశారని సభ్యులన్నారు, అది కరెక్టు కాదు. కరువుది ఒకేసారి రిలీజ్ చెయ్యరు. Every 15 days కి ఒకసారి రిలీజ్ చేస్తారు. ఈ నెలలో ఒకటవ తేదీన రెవ్యూ చేసి, అవసరమైన నిధులను విడుదల చేయడం జరిగింది. నిన్న కూర్చుని మళ్ళీ రెవ్యూ చేయడం జరిగింది. Expenditure and requirements చూసుకుని, అదనంగా Instructions ఇవ్వడం జరిగింది. దీనిని మళ్లీ first week of June 2010 వరకు మనము ఈ పరిస్థితిని తీసుకువెళ్ళాలి. ఇందుకు వేలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టవలసి వస్తుంది. దానిని ఒక Head క్రింద కాకుండా డిఫరెంట్ హెడ్స్ క్రింద ఖర్చు పెట్టే కార్యక్రమం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

సంక్షేమానికి సంబంధించి కొన్ని చిన్న చిన్న సూచనలు సభ్యులు చేశారు. ఇవన్నీ కూడా పరిశీలిస్తాము. సంబంధిత డిపార్టుమెంట్లలో చిన్న చిన్న మార్పులు చేసి, ఇలాంటి సెక్షన్స్‌కి ఏమి చేయాలి అనేటటువంటి దానిని కూడా ప్రభుత్వం సీరియస్‌గానే ఉంది. క్రిందటి రోజు కలెక్టర్లవద్ద కూడా అదనంగా కొంత డబ్బు ఉంచాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రతి జిల్లాలోను వారానికి ఒకసారి ఈ పరిస్థితులను రెవ్యూ చేయవలసిందిగా హయ్యర్ అఫీషియల్స్‌కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రెవ్యూ చేయడం వలన ఆ జిల్లాలో ఉన్నటువంటి ఉపాధి కార్యక్రమాల గురించి అన్ని వివరాలు తెలుస్తాయి. ఆ కార్యక్రమాలు అమలు విషయమై స్టేట్ లెవెల్ ఆఫీసర్ ఒకరు ప్రతి వారం ఆయా జిల్లాలకు వెళ్లి సమావేశం నిర్వహిస్తారు. త్రాగు నీటికి సంబంధించి వచ్చిన విజ్ఞప్తులు ఎన్ని, ఎన్నింటికి అటెండ్ అవుతున్నారు, ఎన్ని ట్రిప్స్ వేస్తున్నారు, ఎంత పేమెంట్ అవుతోంది, ఎంత బకాయి ఉంది, ఇంకా తీసుకోవలసిన చర్యల గురించి ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతోంది. Cattle camps కి సంబంధించి Fodder camps ఎన్ని ఏర్పాటు చెయ్యాలనే విషయం మరియు ఆ కాంపులలో ఉన్నటువంటి storage & drinking water facilities చూసుకోవడం చాలా ముఖ్యమైన విధులు. సమృద్ధిగా ఖర్చు పెట్టే కార్యక్రమాన్ని స్టడీ చేయడం కూడా జరుగుతుంది.

కంటిన్‌జెన్సీ ప్లాన్‌లో ప్రత్యామ్నాయ పంటలకు ఇస్తున్నటువంటి విత్తనాల సప్లయ్ ఏ విధంగా ఉంది, రిక్వైర్‌మెంట్ ఏమిటో తెలుసుకుని దానిని అమలు చేయడం విషయమై ప్రతివారం ఒక సీనియర్ లెవెల్ అధికారి జిల్లాకు వెళ్లి రెవ్యూ చేసి, రిపోర్ట్ చేసేటటువంటి విధానాన్ని నిన్న అమలు చేయడం జరిగింది. సీనియర్ లెవెల్ అధికారుల పోస్టింగ్స్‌కు సంబంధించి నిన్ననే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. టైం టు టైం ఉండే పరిస్థితులకు సంబంధించి ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకునే ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి కరువు పరిస్థితుల మీద 4, 5 గైడ్ లైన్స్ ఉన్నాయి. ప్రభుత్వం కరువు ప్రాంతాలని ప్రకటించినప్పుడు, కేంద్రప్రభుత్వం కొన్ని పారామీటర్స్‌ను పరిశీలిస్తుంది, అందులో నాలుగు ముఖ్యమైనవి.

ఒకటి–రాష్ట్రంలో కురిసిన వర్షపాతం. సౌత్ వెస్ట్ మాన్‌సూన్ జరగకుండానే, కరువుని ప్రకటించకూడదు, అలా చేయడంవలన అది నిలబడదు. అందుకోసం కరువుని తప్పకుండా ప్రకటిద్దాం. దానిని అవమానం క్రింద మేము భావించడం లేదు. వర్షం రాకపోవడమనేది ఈ ప్రభుత్వం తప్పు కాదు. వర్షం వస్తే అందరం సంతోషిస్తాము. రెండవది–జిల్లాలో సాగు అయిన ప్రాంతాన్ని, ఎంత విస్తీర్ణంలో సాగు కాబడవలసింది, కాకుండా ఉన్నదనే పారామీటర్ తీసుకోవాలి. లెస్‌దాన్ 50 % సాగు అయ్యి తీరాలి. మూడవది – dry spell ఒక వర్షానికి, ఇంకొక వర్షానికి ఉండేటటువంటి గ్యాప్. నాలుగవది – క్రాప్ కటింగ్ ఎక్స్‌పరమెంట్‌లో వచ్చిన yieldings. ఈ నాలుగు పారామీటర్స్ సాటిస్‌ఫై అయితే తప్ప, కనీసం రెండైనా సాటిస్‌ఫై కాకపోతే, మనం ప్రకటించినంత మాత్రాన కేంద్ర ప్రభుత్వాలు దానిని కరువుగా అంగీకరించవు. కరువు వచ్చిందా, రాలేదా అని ప్రక్కన పెట్టి, ఈ రోజు పరిస్థితులను ఎదుర్కోవడానికి మనం చేయవలసిందంతా చేద్దాము. కరువు ప్రకటించవలసిన సమయంలో ప్రకటిద్దాము. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించే ప్రయత్నం చేద్దాం. మనరాష్ట్రంలో సమర్థవంతమైన నాయకత్వం ఉంది, ఎవరూ కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ప్రతి నిముషం, ప్రతి రోజూ మనకొచ్చిన advantages ఏమిటీ, రాష్ట్ర ప్రజలకు సంబంధించిన నిధులు తీసుకోవడంలో ఎత్తుగడలు ఎలా ఉండాలి, వీటన్నింటి గురించి చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాము.

(సభ్యుల చప్పట్లు)

లోన్ల విషయానికి సంబంధించి గత నెల 25వ తేదీన స్టేట్ లెవెల్ బ్యాకర్ల సమావేశం జరిగింది. శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ చెప్పింది కరెక్టే, కేవలం కరువు ప్రకటించినంత మాత్రాన ఇవ్వకూడదనేది లేదు. ఖరీఫ్ కాలంలో ఎక్కువగా నిధులను విడుదల చేసిన తరువాత కేంద్ర ప్రభుత్వం debt reliefను ఇచ్చింది. మన రాష్ట్రం కన్నా పెద్ద రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మనకు వచ్చినంత రిలీఫ్ పొందలేకపోయాయి. ఎందువలనంటే, గడచిన 5 సంవత్సరాలు బ్యాంకర్స్ మీద మనము తీసుకువచ్చిన ఒత్తిడి వలన, తీసుకున్న శ్రద్ధ వలన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే రైతులకు ఎక్కువ మొత్తంలో ఋణపరపతిని అందించగలిగింది. అందుకోసం రూ.11,700 కోట్ల రూపాయలు డైరెక్ట్‌గా మన రైతాంగం debt relief ప్రయోజనం పొందగలిగింది. దానికి అదనంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సుమారు రూ. 18 వందల కోట్ల రూపాయలు ప్రయోజనం పొందగలిగాము. మన రాష్ట్రం పొందినటువంటి ప్రయోజనం ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలు కూడా పొందలేదు. మన ప్రభుత్వం చాలా జాగ్రత్తగా రైతాంగం ప్రయోజనాల కొరకు ఎత్తుగడలు వేస్తోంది కనుక ఎవరూ ఆందోళన చెందవలసినవసరం లేదు. రీషెడ్యూల్‌మెంట్‌కి సంబంధించి ప్రభుత్వం

చాలా కాన్‌సన్‌ట్రేషన్ చేస్తున్నది. రైతులకు ప్రత్యేకంగా ఇవన్నీ చెప్పలేము. ఖరీఫ్ సీజన్‌లో వచ్చిన జనరల్ ఇన్సూరెన్స్‌ని కవర్ చేయడానికి వీలుంటుంది. కాని పరిస్థితులు ఎదురైనప్పుడు రైతులకు ప్రయోజనం జరుగుతుందన్న strategy ప్రభుత్వం దగ్గర ఉంటుంది. ప్రతి విషయాలు చాలా జాగ్రత్తగా గమనించుకుంటూ, కళ్లు తెరుచుకుని కూర్చున్నాము. ఈ పరిస్థితులు రావడం చాలా దురదృష్టకరం. వీటిని ఎదుర్కోవడంలో మిగిలిన రాష్ట్ర ప్రభుత్వాల కంటే, గడచిన ప్రభుత్వాల కంటే, మన ప్రభుత్వం సమర్థవంతంగా ఉంటుందని మనవి చేస్తూ, సభ్యులు చెప్పిన సూచనలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయదని తెలియజేస్తున్నాను. ఇలాంటి కష్టకాలంలో సమస్యలను ఎదుర్కోవడానికి ఇచ్చిన ప్రతి విలువైన సమాచారం, సలహాలు, సూచనలు, పాటించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ప్రస్తుత పరిస్థితులలో ప్రజలను భయపెట్టే కార్యక్రమాలు ఏమీ చేయవద్దంటున్నాను. కరువు ఉండి, లేదని చెపితే 10 సంవత్సరాలు బ్రతకవలసిన వాళ్లు, ఇప్పుడే దిగజారిపోయి, ఆశ వదిలేసి, బ్రతకలేని పరిస్థితి దాపురిస్తుంది. ఇలా అనుకుంటూ ఉంటే debt relief ప్రయోజనం రైతులకు జరిగి ఉండేదా? దయచేసి ప్రజలను నిర్వీర్యపరచవద్దు, బలహీనపరచవద్దు. మన దేశంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ అంతా వ్యవసాయం మీద ఆధారపడి ఉంది. వ్యయసాయాన్ని నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాలు మనుగడ సాగించడం కష్టం. సభ్యులు అందించిన సలహాలు, సూచనలను ప్రభుత్వం తప్పకుండా పాటిస్తుంది. సహజంగా కరువు పరిస్థితులకు సంబంధించి ఆ శాఖల మంత్రులు ఉంటే, వారు తప్పకుండా ప్రతి ప్రోగ్రాము మీద కవరైనటువంటి సంఖ్య, అన్ని వివరాలతో కూడిన సమగ్ర వివరణ ఇవ్వగలుగుతారు. ఈ రోజు రెండు సభలలో ఒకేసారి కరువు మీద చర్చ జరగడం వలన, ముఖ్యమంత్రిగారి రిప్లై, క్లారిఫికేషన్స్ శాసన సభలో నడుస్తున్నాయి. ఇక్కడ కూడా నడుస్తున్నది కావున, సంబంధిత సహ మంత్రులు ఉంటే మరింత సమాచారం ఇవ్వగలరని, ఈ సభలో వారు లేని కారణమున సభ్యులకు మరింత సమాచారం ఇవ్వలేకపోతున్నామని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(సభలో సభ్యుల చప్పట్లు)

మ.2.10

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేస్తారు. కరవును డిక్లేర్ చేయడం వల్ల మనకు వచ్చే లోన్స్ ఆగిపోతాయని ముఖ్యమంత్రిగారు అంటారు. దాని వల్ల ప్రజల్లో ఎటువంటి సిగ్నల్ పోతున్నది అంటే ప్రభుత్వం కరవును డిక్లేర్ చేసే పరిస్థితిలో లేదనదే వచ్చేసింది. ఇప్పుడు మంత్రిగారేమో కరవును డిక్లేర్ చేస్తామంటున్నారు. అంటే ఇందులో కంట్రవర్సీ ఉంది. కాబట్టి స్పష్టంగా కరవును డిక్లేర్ చేస్తారా లేదా?

రెండవది, బ్యాంకులు లోన్లు ఇవ్వవు కరవు ప్రకటిస్తే అని అన్నారు. అది కరెక్టు కాదని నేను ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. గతంలో కూడా మనం కరవుల్ని చూశాము. షార్ట్ టర్మ్ లోన్స్ అన్నింటిని కూడా మిడ్ టర్మ్ లోన్స్‌గా రీషెడ్యూల్ చేశారు. మిడ్ టర్మ్ లోన్స్‌ను లాంగ్ టర్మ్ లోన్స్‌గా రీషెడ్యూలు చేయడం జరిగింది. ఇవన్నీ రీషెడ్యూలు అయిన తర్వాత, ఫ్రెష్‌గా లోన్స్ వారందరికీ ఇవ్వడం జరిగింది. కొత్త వాళ్లకు కూడా లోన్స్ ఇచ్చే కార్యక్రమాలు గతంలో చేపట్టడం జరిగింది. ఇ.ఏ.ఎస్.లో తీసుకోవడం జరిగింది. బ్యాంకులు ఋణాలు ఇవ్వవు అనే వాదన ఎందుకు వచ్చిందో మాకు అర్థం కావడం లేదు. అది సరైన వాదన కాదని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ఆ వెర్షన్ మానేసి, మనం కరవును కనుక డిక్లేర్ చేయకపోతే, కేంద్రం నుండి వచ్చే నిధులు కరవుకే ఇస్తారు కాబట్టి, మీ స్టేట్ కరవును డిక్లేర్ చేయలేదు

కాబట్టి, మేము ఎందుకు ఇవ్వాలని చెప్పి అబ్జెక్షన్ చెప్పే ప్రమాదం ఉంది. అదే విధంగా పంట నష్టపరిహారం ఇస్తారా లేదా? పంట పోగొట్టుకున్న రైతులు తిరిగి కొత్తగా విత్తనాలు కొనుగోలు చేసి వేసుకోవడానికి కష్టంగా ఉంది. ఇప్పటికే వరికి పది వేల రూ.ల చొప్పున పెట్టుబడులు పెట్టారు. అదంతా పోయింది. కాబట్టి ఫ్రెష్‌గా లోన్స్ ఇచ్చే పరిస్థితి కల్పించాలి. విత్తనాలను ఉచితంగా సరఫరా చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : నేను ఇంతకు ముందే చెప్పాను కొన్ని ప్యారామీటర్లు ఉన్నాయి. అవి ఫుల్‌ఫిల్ అయితేనే మనకు నిధులు వస్తాయి. మేము ఆ ప్యారామీటర్లను అనుసరిస్తూ రిపోర్టు కేంద్రానికి పంపితే, కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటించి, వాటిని ఎగ్జామిన్ చేయడం, కరవు సహాయం ప్రకటించడం జరుగుతుంది. అది లేకుండా కూడా డిక్లేర్ చేయవచ్చు. కాని చేసిన తర్వాత కేంద్ర బృందాలు పరిశీలించి, ఈ ప్యారామీటర్లు ఫుల్‌ఫిల్ కాలేదు, కాబట్టి ఇది కాదని తిరస్కరించే ప్రమాదం కూడా ఉంటుంది. అందుచేత నిన్ననే ముఖ్యమంత్రిగారు చేసిన సమీక్షలో ఈ విషయాలన్నింటిని చర్చించడం జరిగింది. కరవు ప్రకటించకూడదని ప్రభుత్వం ఏమీ గిరిగీసుకుని కూర్చోదు. కరవు పరిస్థితులు ఉత్పన్నం అయితే తప్పకుండా కరవు ప్రకటించడం జరుగుతుంది. దాంట్లో ప్రభుత్వం ఎటువంటి భేషజాలకు పోదు.

శ్రీ దాడి వీరభద్రరావు : అంటే, అసలు రాష్ట్రంలో కరవు పరిస్థితులు ఉత్పన్నం కాలేదంటారా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఇప్పుడే చెప్పాను కదా ! ప్యారామీటర్లను ఫుల్‌ఫిల్ చేయవలసి ఉంది.

శ్రీ దాడి వీరభద్రరావు : గైడ్‌లైన్స్ ప్రకారం ఆగష్టు నెలాఖరు వరకు మనం వేచి చూడాలి. ఈ వేళ పరిస్థితి ఏమిటంటే, ఈ నెలాఖరులో వర్షాలు పడినా అది అంతగా ప్రయోజనం ఉండదు. కరవు ఉన్నదని అందరూ అంగీకరిస్తున్నారు. కాబట్టి మీరు టెక్నికాల్టీస్ వదిలివేసి, కరవును ప్రకటించండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: టెక్నికాల్టీల్లోకి ప్రభుత్వం వెళ్లవలసి ఉంటుంది. కరవును ప్రకటించకపోయినా, కరవును ఎదుర్కోవడానికి అవసరమైన కార్యక్రమాలు ప్రభుత్వం తీసుకోలేదా అని అంటే తీసుకుంటున్నదనే చెపుతున్నాను. తర్వాత ఋణాలకు సంబంధించి నేను ఇప్పుడే చెప్పాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, Disaster Management సంస్థ ఒక నోటు ఇచ్చింది. అసలు నైరుతి ఋతుపవనాల దిశే మారుతున్నది, దాన్ని దృష్టిలో పెట్టుకుని మనం రైతులకు సలహాలు ఇవ్వవలసిన అవసరం ఉందని ఒక సలహా ఇచ్చారు. మన దగ్గర చాలా మంది సైంటిస్టులున్నారు కాబట్టి, వారికి ఈ సమస్యను అప్పజెప్పి, రీసెర్చ్ చేయిస్తారా అని అడుగుతున్నాను. దానిపై మంత్రిగారి అభిప్రాయం ఏమిటి?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, పెద్దలు మాట్లాడుతూ, మారుతున్న నైరుతి ఋతుపవనాల గమనం మరియు దాని వల్ల ఏర్పడుతున్న పరిస్థితులను చక్కదిద్దేందుకు తీసుకోవలసిన చర్యలగురించి నిపుణుల చేత స్టడీ చేయించమని వారు చెప్పారు. వారి సూచనను తప్పకుండా పరిశీలించి, కేంద్ర ప్రభుత్వ దృష్టిలో తప్పకుండా పెట్టడం జరుగుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, నష్టపరిహారం చెల్లింపు గురించి మీరు మంత్రిగారి నుండి సమాధానం చెప్పించండి.

శ్రీ బి. మోహన్ రెడ్డి : సార్, మండలాన్ని యూనిట్‌గా తీసుకుని క్రాప్ ఇన్స్యూరెన్స్ అమలు చేస్తున్నారు. ఈ పథకం కింద నష్టపరిహారాన్ని విత్తనాల రూపంలో ఇస్తారా, నగదు రూపంలో ఇస్తారా? ఎట్లా ఇస్తారు?

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, బీమా అనేది వారు తీసుకున్న మొత్తానికి చేయడం జరుగుతుంది. అందుకే మొత్తం కవరేజ్ వస్తుంది. ఋణాలకు సంబంధించి ముఖ్యమంత్రిగారు 25వ తేదీన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహిస్తున్నారు. ఆ సమావేశంలో సభ్యులు చెప్పిన విషయాలన్నింటిని దృష్టిలో పెట్టుకుని, బ్యాంకర్లతో చర్చించడం జరుగుతుంది. ఇప్పుడున్న కరవు పరిస్థితులను చూసి బ్యాంకులు కూడా కొంత నిదానంగా వ్యవహరిస్తున్నట్లుగా కనపడుతోంది. Statistics చూసినపుడు, గత ఖరీఫ్ సీజన్‌లో పంపిణీ చేసిన ఋణాల మొత్తంతో పోలిస్తే, ఈ సంవత్సరం అంత పెద్ద ఎత్తున ఋణాలు ఇస్తున్నట్లుగా లేదు. కాబట్టి కరవు పరిస్థితులను అధ్యయనం చేసి వారికి ఎటువంటి సూచనలు చేయాలని చెప్పి ముఖ్యమంత్రిగారు 25వ తేదీన ఎస్ఎల్‌బిసి సమావేశం నిర్వహించబోతున్నారు. అదే విధంగా జిల్లాల్లో కూడా సమావేశాలు నిర్వహించబోతున్నాము. ఈ రకంగా ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలన్నింటిని తీసుకుంటోంది.

శ్రీ దాడి వీరభద్రరావు : కరవు ప్రకటన గురించి మంత్రిగారు స్పష్టంగా చెప్పలేదు. కరవు ఉంటే ప్రకటిస్తామని చెపుతున్నారు. రాష్ట్రంలో ఇంత తీవ్రమైన కరవు ఉన్నప్పటికీ, ప్రభుత్వం గమనించకపోవడం పట్ల మేము విచారం వ్యక్తం చేస్తున్నాం. కరవు ఇంత ఉన్నా, ప్రభుత్వం చెప్పలేని స్థితిలో ఉన్నందుకు, రైతుల్ని, పేద ప్రజల్ని ఆదుకోవడంలో ఉదారంగా ప్రభుత్వం ముందుకు రాకుండా, కేవలం టెక్నికాల్టీస్ మీదనే దృష్టి పెడుతూ, కరవును డిక్లేర్ చేయకపోవడానికి నిరశిస్తూ, మేము వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ చెరుపల్లి సీతారాములు : అధ్యక్షా, నేను కూడా ప్రభుత్వ వైఖరికి నిరశనగా వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ చెరుపల్లి సీతారాములు సభ నుండి వాకౌట్ చేశారు)

డా. రాయపాటి శ్రీనివాస్ (గుంటూరు) : అధ్యక్షా, గుంటూరు జిల్లాలో గత 40,50 సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా కరవు వచ్చింది. జూన్, జూలై మాసాల్లో వర్షాలు లేవు. అదే విధంగా ఈ నెల 14వ తేదీ వరకు కూడా వర్షాలు కురవలేదు. రాష్ట్రంలో అతి తక్కువ వర్షపాతం నమోదు అయిన జిల్లాల్లో మా గుంటూరు జిల్లా అగ్రస్థానంలో ఉంది. అందువల్లనే 14వ తేదీన గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జ్ మినిస్టర్ సుభాష్ చంద్రబోస్‌గారి అధ్యక్షతన జరిగిన డి.ఆర్.సి. సమావేశంలో కరవు గురించి చర్చించడం జరిగింది. ఆ సమావేశం అయిన తర్వాత, ఆ రోజు సాయంత్రం, 15,16 తేదీల్లో గుంటూరు జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు పడ్డాయి. అయితే ఆనాటి డిఆర్‌సి మీటింగులో జిల్లాలో తాగునీటి ఎద్దడి గురించి చాలా మంది ఆందోళన వ్యక్తపరిచారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని, నాగార్జునసాగర్ కుడి కాలువ నుండి నీటిని విడుదల చేసి

చెరువుల్ని నింపి, జిల్లాలో తాగునీటి అవసరాలను తీర్చాలని సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ సమావేశంలోనే ఇన్‌ఛార్జ్ మినిస్టర్ సుభాష్ చంద్రబోస్‌గారు ఇరిగేషన్ మినిస్టర్‌గారితో మాట్లాడటం, వారు 16వ తేదీన నీళ్లు విడుదల చేస్తామని చెప్పడం జరిగింది. కాని ఈనాటి వరకు నీటిని విడుదల చేయలేదు. తాగునీరు అనేది ముఖ్యం కాబట్టి మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను, తాగునీటి కొరకు వెంటనే నాగార్జునసాగర్ కుడి కాలువ నుండి నీటిని విడుదల చేయమని.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఇది చాలా సీరియస్ ఇష్యూ. నిన్న కూడా ముఖ్యమంత్రిగారు సీనియర్ అధికారుల్ని ఆదేశించడం జరిగింది. సభ్యులు చెప్పిన విషయాన్ని కూడా పరిశీలించి, తగిన నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ ఆర్. పద్మరాజు : అధ్యక్షా, ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొని ఉన్న కరవు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రైతు కూలీలకు ఎటువంటి నిబంధనలు, లిమిటేషన్స్ పెట్టకుండా, ఉపాధి కల్పించాలని కోరుతున్నాను. అదే విధంగా రైతులు తీసుకున్న ఋణాలను రీషెడ్యూల్ చేసి, కొత్తగా సరిపడ ఋణాలు ఇవ్వాలని కోరుతున్నాను.

ఈనాడు కేంద్ర ప్రభుత్వం వరి మద్ధతు ధరను మరో వంద రూ.లు పెంచినందుకు కేంద్ర ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. అది ఈ రాష్ట్ర రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. అదే విధంగా వీలైనంత త్వరగా కరవును డిక్లేర్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడే రెవిన్యూ మినిస్టర్‌గారు కొన్ని విషయాలు చెప్పారు. ఏది ఏమైనప్పటికీ, ఇటువంటి పరిస్థితుల్లో రైతాంగాన్ని ఆదుకొని, వారిలో ఆత్మస్థయిర్యాన్ని పెంచేందుకు ప్రతిపక్షాలు ప్రభుత్వంతో సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, జాతీయ ఉపాధి హామి పథకానికి సంబంధించి 100 రోజుల పని దినాలు అని ఉంది. అయితే ఈ సంఖ్యను పెంచే విషయమై చర్చ జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయంపై సీరియస్‌గా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుతున్నది.

కరవు మీద జరిగిన చర్చ సందర్భంగా గౌ.సభ్యులు చేసిన సూచనలన్నింటిని పరిగణనలోకి తీసుకుని రైతాంగాన్ని ఆదుకోవడం జరుగుతుంది.

మ. 2.20

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, మీ ద్వారా మినిస్టరు గారికి రెండు విషయాలను తెలియజేస్తున్నాను. ఒకటి, మన దగ్గర ఐదు వేల కోట్లున్నాయి, గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ఏ విధమైనటువంటి లోటు లేదు, సిద్ధంగా వున్నామని చెబుతున్నారు. కానీ, రీసెంట్‌గా రెండు సార్లు మహబూబ్‌నగర్ జిల్లాలో పనులు ఇవ్వలేదని రైతు కూలీలు ధర్నా చేసినటువంటి సంఘటన మీదృష్టికి వచ్చిందో లేదో, అదొకటి గమనించమని అడుగుతున్నాను. ఇంకొక ముఖ్యమైన విషయమేమిటంటే, ఇప్పుడు రూరల్ డ్రింకింగ్ వాటర్ డిపార్టుమెంట్ నుంచి మనకు సెంట్రల్ గవర్నమెంట్ ఒక రూ.10 కోట్లు కరీంనగర్ డ్రింకింగ్ వాటర్ సప్లై స్కీం కోసం వాళ్లు అలొకేట్ చేసారు. మీరు దయచేసి, అధికారులను అలెర్ట్ చేయండి. సార్, ఒక్క విషయం, ఇంపార్టెంట్ ఇక్కడ. ఆ రూ.10 కోట్లు ఇప్పటికి రెండేళ్ల నుంచి అన్‌స్పెంట్‌గా వున్నాయి.

కేవలం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు అడుగుతుంది ఏమంటే, 600 గ్రామాలకైతే, 150 గ్రామాలకు లాభం జరుగుతుంది. రూ. 600 కోట్లు మనకు ఫండ్స్ వస్తాయి. మీరు ఒక లెటర్ ఇవ్వాలి. 30 పర్సెంట్ ఖర్చును భరించడానికి మేము రెడీగా వున్నామని ఒక లెటర్ ఇస్తే, మీకు ఇక్కడ 150 గ్రామాలకు డ్రింకింగ్ వాటర్ ఏర్పాటవుతుంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, రెండు ఇష్యూలు సభ్యులు చెప్పినారు. ఒకటి మహబూబ్‌నగర్‌కు సంబంధించింది. ఇది ఇప్పటికే నోటీస్‌కు వచ్చింది, కన్‌సర్న్‌డ్ మినిస్టరు గారు ఇన్‌స్ట్రక్షన్స్ కూడా ఇచ్చారు, మరొకసారి చేయడం జరుగుతుంది. తరువాత, డ్రింకింగ్ వాటర్ స్కీం గురించి చెప్పారు, సంబంధిత మంత్రి గారికి వారు చెప్పింది చెబుతాను, వారిని చర్యలు తీసుకోమని కోరతాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, ఒకటి కరువు ప్రభావం రాష్ట్రమంతా ఒకేరకంగా లేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో recurring high perennial drought. అందుకొరకు, మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రత్యేకమైన ప్యాకేజ్ ఏమన్నా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తుందా? రెండవది, కరువు వల్ల ధరలు గణనీయంగా పెరిగే అవకాశం వుంది. వ్యవసాయ దిగుబడులు పడిపోతున్నాయి. వరి, నూనె గింజలు, షుగర్ ప్రొడక్షన్ కూడా గణనీయంగా పడిపోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో పెద్ద ఎత్తున నల్లబజారు పెరిగే అవకాశం వున్నది. దీన్ని నివారించడానికి చర్యలు తీసుకుంటారా? చివరిగా.. ప్రధానమంత్రి గారు ఇటీవల అన్నట్లు మీడియాలో చూసాం.. ఏ రాష్ట్ర ప్రభుత్వం కరువు పైన మాకు నివేదిక పంపలేదు అన్నట్లు మీడియాలో చూసాం. అది అన్నారా? అంటే మన రాష్ట్ర ప్రభుత్వం పంపిందా, పంపలేదా అనేది చెప్పండి.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని నేను అడిగేదేమంటే, కడపకు ట్రాన్స్‌పోర్టు ద్వారా మంచినీటి సౌకర్యం కలుగజేస్తామని వారు చెప్పారు, దానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. అక్కడ కడప పట్టణంలోనే ఐదు రోజులకు, ఆరు రోజులకొకసారి నీళ్లు ఇస్తున్నారు. రాయచోటిలో అయితే, నీళ్లమ్ముకుని కోట్లు సంపాదిస్తున్నారు. దయచేసి దీని మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని నేను కోరుతున్నాను.

శ్రీమతి సి.హెచ్. గంగాభవాని (పశ్చిమగోదావరి) : అధ్యక్షా, మీ ద్వారా ఒక చిన్న సూచన, ఎక్కువ టైం తీసుకోను. ఇప్పుడు, అదృష్టం కొలదీ.. ఒక ఐదారు రోజుల నుంచి వానలు పడుతున్నాయి. ఇప్పుడు ఎక్కడైతే వర్షాలు బాగా పడినచోట, రైతులకి ప్రత్యామ్నాయంగా కాయగూరల పంటలు చాలా షార్ట్ టైంలో వస్తాయి. దానికి నాకు తెలిసిన ఇన్ఫర్మేషన్ ప్రకారం విత్తనాలన్నీ సబ్సిడీ ధరకి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఉదారంగా సప్లై చేస్తుందని తెలిసింది. దాన్ని పెద్ద ఎత్తున రైతులకి కూరగాయ పంటలు వేసుకోవడానికి ప్రోత్సహిస్తే, రంగారెడ్డి జిల్లాలో అత్యధిక వర్షపాతం సిక్స్ పాయింట్ పైనే పడింది. అట్లా in and around Hyderabad, అదేవిధంగా ఎక్కడైతే జిల్లాల్లో వర్షం ఎక్కువ పడిందో, వరి పంట కోల్పోయినా కూడా మనం కూరగాయలను పెద్ద ఎత్తున పండిస్తే, అది కూడా రైతుకి ఉపశమనం అవుతుంది. మంచి లాభాలు కూడా వస్తాయి. ఇది నా చిన్న సూచన.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : అధ్యక్షా, మహబూబ్ నగర్ జిల్లా వలసల జిల్లా. ఇప్పుడు కరువు పరిస్థితి వున్నది కాబట్టి, వంద రోజుల జాతీయ ఉపాధి హామీ పథకం ఏదైతే వున్నదో దాన్ని సంవత్సరం పొడవునా విస్తరించడానికి అవకాశమున్నదా?

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అందరూ ఒక్కసారే అడిగితే...

(సభలో నవ్వులు)

గౌరవ సభ్యులు నాగేశ్వర్ గారు మహబూబ్‌నగర్‌కు ప్రత్యేకమైన ప్యాకేజ్ గురించి ప్రస్తావన చేసారు. నిన్న రెవ్యూ చేసేటప్పుడు, మొట్టమొదటగా డ్రై ఫాడర్ క్యాంపులను ఇమిడియట్‌గా పెట్టాలన్నదాంట్లో మహబూబ్‌నగర్ జిల్లాను తీసుకోవడం జరిగింది. అట్లాగా, ఒక ప్రాంతానికొక ప్రత్యేకమైన ప్యాకేజీ రాయకుండా, రాష్ట్రంలో ఏ ప్రాంతంలో ఒక ప్రత్యేకమైన పరిస్థితులు నెలకొంటే, దానికి తగ్గట్టు కార్యక్రమాలను రూపకల్పన చేయడంలో ప్రభుత్వం సిద్ధంగా వుందని మనవిచేస్తున్నాను. ఎన్‌ఆర్‌ఇజిపి చట్టంలో ఇప్పటివరకు వందరోజులు ఖచ్చితంగా పని కల్పించాలనే హక్కు మనం కూలీలకు కల్పించాం. అది కొంత లిబరల్‌గా, ఇప్పుడు ఏర్పడిన పరిస్థితుల నేపథ్యంలో లిబరల్‌గా చేయాలన్నటువంటి సూచనలు సభ్యుల నుంచి గాని, ఇతర సంఘాల నుంచి గాని వచ్చాయి. దాని గురించి సంప్రదింపులు జరుగుతున్నాయి. ఆ చట్టం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చినటువంటి చట్టం. దానికి మార్పులు చేయడమా, లేదా అనే దాని మీద మనం కూడా సుముఖంగా వున్నాం. ఏం చేయాలన్నదానికి కూడా ఆ చట్టాన్ని అమెండ్ చేయకుండా చేయాలా.. లేదా ఏదన్నా చేయాలా అన్న దాని గురించి ప్రభుత్వం సిద్ధంగా వుంది. పని కావాల్సిన వారికి అవసరమైన ఈ పరిస్థితులు ఎదుర్కోవడానికి తగ్గట్టుగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీమతి గంగాభవాని గారు ఇంకొకటి అడిగారు. విజిటబుల్ క్రాప్స్‌ని ఎంకరేజ్ చేయాలని. వెజిటబుల్ క్రాప్స్‌ని సీడ్స్ కొనడానికి అవసరమైన మూడున్నర కోట్లు రిలీజ్ చేయడం, ఇప్పటికే ఆ నిధులన్నింటినీ పంపిణీ చేయడం, 50 పర్సెంట్ టార్గెటెడ్ ఏరియాకు అందించడం కూడా జరిగింది. రిమైనింగ్ ఏరియాకు కూడా within short time ఇప్పుడిప్పుడే అక్కడక్కడ వచ్చిన రెయిన్స్ వల్ల కూడా కొంత వెజిటబుల్ సాగు చేయడానికి అవకాశం వుంది కనుక చేయడానికి చర్యలు తీసుకుంటాం.

వాటర్ ట్రాన్స్‌పోర్టేషన్ గురించి సుబ్బారెడ్డి గారు చెప్పారు. స్పెసిఫిక్‌గా ఒక పట్టణం గురించి చెప్పారు. తప్పకుండా, సంబంధిత అధికారులకు చెబుతాం, చర్యలు తీసుకోమని చెబుతాం.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : విల్సన్ గారూ...

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, పంటల భీమాకు సంబంధించి మండలం నుంచి గ్రామానికి వచ్చారు, మంచిదే అది. అలానే, ఇవాళ వర్షాలు కూడా ఒక క్రమంగా ఒక ప్రాంతంలో సరిగ్గా పడటం లేదు, ఒక్క గ్రామంలో కూడా, ఒక చోట పడి, ఒక చోట పడకుండా వుండటం వల్ల పంటలు నష్టపోతున్నాయి. మా రిక్వెస్ట్ ఏమంటే, సర్వే భూముల ఆధారంగా భీమా సౌకర్యం ఏమన్నా కల్పించడానికి వీలౌతుందా అనేది ఒకటి పరిశీలించమని కోరుతున్నాము. అలానే సాగర్‌కు సంబంధించి, లెఫ్ట్ కెనాల్‌కు గనుక నీటిని విడుదల చేస్తే, కృష్ణా, గుంటూరు..

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : ముఖ్యమంత్రి గారు చాలా షార్ట్ చేసి కుదించి, కుదించి మాట్లాడారు.. మామూలుగా మాట్లాడారు, లేకపోతే నాలుగు గంటల వరకు సభ కొనసాగేది.

శ్రీ జల్లి విల్సన్ : అలాగే, నల్గొండ, గుంటూరు, కృష్ణా, ఖమ్మం జిల్లాలకు ఉపయోగపడే పద్ధతిలో లెఫ్ట్ కెనాల్‌కు ఏమన్నా విడుదల చేస్తే, చెరువులకు నింపుకోవడానికి గాని, త్రాగునీటికి గాని ఉపయోగపడుతుంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : నీరు విడుదలకు సంబంధించి సభ్యులు చెప్పింది సంబంధిత మంత్రి గారిని చూడమని చెబుతాం. డీటేల్డ్‌గా నాకు ఆ వివరాలు అవైలబిలిటీ ఏమిటో తెలియదు. రెండవది ఈ ఇన్సూరెన్స్‌కు సంబంధించి, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంలోని డిపార్టుమెంట్లు, ఇన్సూరెన్స్ కంపెనీలు కలిపి కొన్ని నార్మ్స్ తయారుచేసుకుంటారు, ఒక అగ్రిమెంట్ ద్వారా అమలుచేస్తారు. అందుచేత ఎప్పటికప్పుడు, అవి ఇక్కడి నుంచే మనం మార్పులు చేయడానికైతే కుదరదు. కానీ, వీలైనంత ఎక్కువ సంఖ్యకు నష్టపరిహారం అందించాలనే తాపత్రయం ప్రభుత్వానికి ఎప్పుడూ వుంటుంది, అందుకోసమే మన ప్రయత్నం, అందుచేతనే మండలం నుంచి గ్రామానికి వచ్చాం. ఇంకా లిబరల్‌గా ఇండివిడ్యువల్‌గా కూడా వెళ్లాలనే ఆలోచన ఉంది, కాలమే పరిష్కరిస్తుంది.

MR. DY. CHAIRMAN: The House is adjourned to meet again on 24th August at 10.00 a.m.

(The House then adjourned at 2.28 p.m. to meet again at 10.00 a.m., on Monday the 24th August, 2009)